# ఆంధ్రసచిత్రవారపత్రిక





31 - 3 - 78
75 పైసలు.


జయకుమారి

# హార్లిక్స్




## ఆరోజుకు ఆరోజు రోగనివారణ శక్తిని పెంచి ఆరోగ్యాన్ని కాపాడే పౌష్టికాహారం.

హార్లిక్స్ నిత్యం సేవించినట్టయితే, మీ కుటుంబానికి రోగాలు రాకుండా తట్టుకునే శక్తి పెరుగుతుంది. వారికి సంపూర్ణమయిన ఆరోగ్యం చేకురుతుంది. ఆరోగ్యం మహాభాగ్యం.

హార్లిక్స్, ప్రపంచం అంతటా డాక్టర్‌లు సిఫార్సు చేసేది ఇది ఒక్కటే. మీకు అత్యధికంగా పుష్టి ఇచ్చేది ఇది ఒక్కటే ఎందుచేతనంటే ఇందులోను సంపన్నమయిన స్వచ్ఛమయిన పదార్థాలు; అపూర్వమయిన హార్లిక్స్ పద్ధతి ప్రకారం సమ్మిళితమితాయి. దీనివల్ల వీటి సహజ సద్గుణాలు నష్టంకావు. అవి సులువుగా జీర్ణం అవుతాయి.

అందువల్లనే సుచిత్ర హార్లిక్స్‌ని తన కుటుంబ జీవితంలో భాగంగా చేసుకుంది.

సుచిత్ర మోస్తరుగానే మీరుకూడా మీకుటుంబానికి ప్రతిరోజు హార్లిక్స్ ఇవ్వండి వారు ఆరోగ్యంగా, బలంగా పెరగడం మీకు కనబడుతుంది.

"హార్లిక్స్ ప్రధానమయిన పుష్టి సాధనం. మీకుటుంబంలోనివారికి వ్యాధులు రాకుండా తట్టుకునే శక్తి పెరిగేందుకూ వారు ఆరోజుకారోజు ఆరోగ్యంగా, చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను సిఫారుసు చేస్తున్నాను"



**హార్లిక్స్ మంచి పుష్టికరమైనది**

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938-1972]
శుక్రవారం : 31-3-'78
పింగళనామ సం. ఫాల్గుణ బ. ఏకాదశి
*సంపుటము 71 : సంచిక 28*
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు 20-80
విడిప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

## విషయానుక్రమణిక

# ఉత్తరాలు

## అట్టమీద బొమ్మ

చిరునవ్వులు చిందిస్తూ! చిలిపికళ్లతో గిలిగింతలు పెడుతూ మందస్మిత వదనారవిందంతో మమ్మల్ని ఎంతగానో ఆనందపరచింది ఈవారం ముఖ చిత్రంగా వెలువడిన కన్నడ మంజుల. ముఖచిత్రం ఇంతమంచిగా ముద్రించి మా కందించి మమ్మల్ని ఆనందింప చేసినందుకు నా హృదయ పూర్వక అభినందనలు ఇకపోతే కొత్త జీవితం సీరియల్ చదువుతుంటే నా మనసు అందులో లీనమైపోతుంది. వూహించని క్రొత్త క్రొత్త మలుపులతో మమ్మల్ని ఎంతో ఆకట్టుకుంటుంది. వాస్తవిక సహజత్వాన్ని నింపుకొని సన్నివేశాలకు అనుకోని ఆలోచనలను రేకెత్తిస్తుంటుంది. చదువుతుంటే ముందు కథ ఎలా మలుపులు తిరుగుతుందో అనే ఆసక్తి కలుగుతుంది. ఇంత మంచి సీరియల్‌ను ఎన్నుకొని ప్రచురిస్తున్నందుకు పాఠకులము ఎంతో ఋణపడి ఉన్నాం. (అంటున్నారు మా ఫ్రెండ్స్) మా ఫ్రెండ్స్ తరపున నా తరపున మీకు కృతజ్ఞతలు అందజేయుచున్నాను. మళ్లీ ఎప్పుడు వారం వస్తుందా అని ఎదురు చూస్తున్నాం

అన్నట్టు — సానదాయి పంతుల జోగరావుగారి కథ చిన్నదయినా మంచి ప్రబోధాత్మకంగా ఉంది. నేటిసమాజానికి కనువిప్పు కలిగించేలాగుంది కథ. (హెడ్ మాస్టర్ లాంటి వారికి) ఈ వారం కథలన్నిటికీ సానదాయి కథ పత్రికకే హైలేట్ అనటం హాస్యాస్పదంకాదు. అని ఉద్దేశ్యం హైదరాబాదు నోట్‌బుక్ ఎంతో విజ్ఞానాత్మకంగా ఉంది మాకు.

మహేశ్వర వీరయ్య (యలమర్రు)

* * *

ది. 10.3.78 వ నాటి ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రంగా కన్నడ మంజుల మమ్మల్నెంతో ఆకర్షించింది. నిజంగా చెప్పాలంటే పత్రికలోని శీర్షికలు, చదివేటప్పుడు గూడ పదేపదే అట్టమీది బొమ్మనే చూడాలనిపిస్తుంది.

కర్నాటి యాదగిరిబాబు. (చర్లపల్లి)

కథలు

ది. 10.3.78 నాటి మీ (మా) పత్రికలో బరువు కథ సమాజానికి చాల దగ్గరగానున్నది.

మంత్రి లక్ష్మయ్య, అయిలా మధుసూధన్, అయిలా ఉమాశంకర్, (పెంబర్తి)


సీరియల్

10.3.78 అట్ట మీదబొమ్మ (కన్నడమంజుల) చాలా బాగున్నది. మరియు రాగమాలిక సీరియల్ చాలా బాగా నడుస్తోంది. శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్ గారికి మా అభినందనలు,

బి. ప్రసాద్‌బాబు, పి. కృప కుమారి (విశాఖ)

(50 వ పేజీ చూడండి)

లోకం పోకడ - ఊమెన్



# స్పందన



**వి. రాజారామమోహనరావు**

**ఇంకా** పూర్తిగా తెల్లారలేదు.

తలుపు చప్పుడికి మొగుడూ పెళ్లాం యిద్దరికీ మెళుకు వొచ్చింది. ముందు లక్ష్మి లేచివెళ్ళి తలుపు తీసింది. రిక్షావాడికి డబ్బులిస్తున్న కాశమ్మగారు కనిపించింది. అప్పటికే ఆవిడ సామాను రిక్షాలోంచి దింపేసి వుండటంవల్ల వెనక్కొచ్చి ... "మీ కాశత్తయ్య వొచ్చింది లేవండి." అని భర్తని తట్టి లేపింది.

కళ్ళు నులుముకుంటూ నెమ్మదిగా లేచాడు రామారావు గుమ్మందాకా వెళ్ళాలని పించేంత మెళుకువ రాలేదు. పక్కమీద అలాగే కూచుండి పోయాడు.

"ఏరా కులాసాయేనా... ఏమే అమ్మాయి బావున్నావా" అంటూ పలకరించింది గుమ్మంలోంచే కాశమ్మగారు.

"ఆ... యిప్పటిదాకా కులాసాయే" అన్నాడు రామారావు.

ఆవిడ గుమ్మంలో పెట్టిన సామాన్ను తీసి లోపలికి చేరేసింది లక్ష్మి. కాశమ్మ గారూ యింకేం మాట్లాడకుండా లక్ష్మి వెనకాలే పెరటి వేపు నడిచింది.

మళ్ళీ నడుం వాల్చాడు రామారావు. తిరిగి నిద్ర పట్టలేదు, కళ్ళు మూసుకు పడుకున్నా, పాలవాడు రావటం, లక్ష్మి పాలు పోయించుకోటం అన్నీ తెలుస్తూనే వున్నాయి. మరికాస్సేపు దొర్లి కళ్ళు తెరిచాడు.

రామారావు అవస్థ చూసి "పోనీ లేచి ముఖం కడుక్కో కూడదూ" అంది లక్ష్మి.

రామారావేం సమాధానం చెప్పలేదు మరో పక్కకి తిరిగి పడుకున్నాడు పిల్లాడు యింకా నిద్రలేవలేదు. ఎంతో ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. చల్లటి పొద్దుటి గాలికి జుట్టు కొద్దిగా కదులుతోంది. నిద్రలోనే ఎందుకో నవ్వుతున్నాడు. ఆ నవ్వుకి ఎడం బుగ్గ కొంచం ఎక్కువగా కదులుతోంది

"పిచ్చి వెధవ" అనుకున్నాడు ఆప్యాయంగా పిల్లాడిమీద చెయ్యేసి

"వాడిమీద చేతులేసి లేపెయ్యకండి, కలతనిద్రలో లేస్తే నన్నిక పని చేసుకో నివ్వడు" అంది లక్ష్మి అటువేపు నుంచి వెడుతూ.

పిల్లాడిమీంచి చెయ్యి తీసేసి మళ్ళీ రెండోవేపుకి తిరిగాడు. అప్పుడే లోపల్నుంచి వచ్చిన కాశమ్మగారు చెంగుతో ముఖం తుడుచుకుంటూ గుమ్మందగ్గర కూలబడింది.

రామారావుకి అంతకు రెండు నిముషాలు ముందున్న ప్రశాంతత అంతా చెదిరి పోయింది. అసహనంగా యింక అక్కడ అలా పడుకోలేక నెమ్మదిగా లేచాడు.

'యీవిణ్ణి చూస్తేనే తనకి యింత చిరాగ్గావుంటే, ఎల్లకాలం యింట్లో వుంచుకోటం ఎలా! అనుకున్నాడు లోపలికెడుతూ.

రామారావు ముఖం కడుక్కుని ముందు గదిలోకి తిరిగి వచ్చేటప్పటికి లక్ష్మి కాఫీ కలిపి ముగ్గురికీ తీసుకొచ్చింది.

"ఈ మధ్య మీ నాన్న మన్నా వుత్తరాలు రాశాడురా..." అంది కాశమ్మగారు కాఫీ తాగుతూ.

పది రోజుల క్రితం రాశాడు అక్కడ మీ అత్తారింట్లో నువ్వు నానా గొడవల్లో వున్నావని, యిక్కడికి వస్తున్నావనీ రాశాడు అది సరే వారం క్రితమే నువ్వు వస్తావని రాశాడు... యింత ఆలస్యమైందే..." అనడిగాడు రామారావు ఆ అడగటం చలా

పెడసరంగా అడిగాడు. ఆవిడ వారం ఆల శ్యంగా వచ్చిందన్న విచారం లేశమన్నా లేదు రామారావులో.

''వారం క్రితమే ప్రయాణమై కూచు న్నాను. వెళ్ళటానికి డబ్బు యివాళ యిస్తాం రేపిస్తాం అని దాటేస్తూ వచ్చారు. అందు కాలశ్యమైంది. ఇప్పటికీనానానాపోరూ పెడితే డబ్బు సర్దారు'' అంది కాశమ్మగారు.

మనిషి ఎప్పుడూ పెద్ద రూపసికాదు కాకపోతే భర్త బతికున్న రోజుల్లో నుదుటి మీద బొట్టుతో, చేతుల్నిండా గాజుల్తో కాస్త నిండుగా కనిపించేది. భర్తపోయిన యీ యేడాదిలో కొంచెం చిక్కింది బుగ్గల మీదికి ఎముకలు పొడుచుకొచ్చాయి. అసలే పీలగా పొట్టిగా వుండే కాశమ్మగారు మరింత కుంచించుకు పోయినట్లు కనిపిం చింది రామారావుకి.

''ఏం వాళ్ళనంత పోరు పెడుతూ వారం రోజులు కూచోకపోతె మెళ్ళో గొలు సుందిగా అమ్మేసో, తాకట్టు పెట్టో రాలేక పోయావా'' అన్నాడు రామారావు.

చేతికున్న యిత్తడి గాజుని గుండ్రంగా తిప్పుతూ కూచున్న కాశమ్మగారు గబు క్కుని తలెత్తి రామారావువేపు చూసింది. వో క్షణం అలాగే చూసి... ''పోనీలేరా... యిప్పుడా గొలుసు గొడవెందుకు. నేనెలాగా రానె వచ్చాగా'' అంది అక్కణ్నించి లేచి లోపలికె ళ్తూ.

ఆల్తింటి ఆఖరి గుర్తుగా ఆవిడ దగ్గర మిగిలింది ఆ గొలుసొక్కటే ఆ సంగతి రామారావుకీ తెలుసు.

''చూశావా యింకా బంగారం మీాదా, డబ్బుమీద కాపీనం చావలేదు'' అన్నాడు ఆవిడ లోపలికి వెళ్ళగానే భార్యతోటి.

''ఊరుకోండి. ఆవిడ యిప్పటికే బాగా దెబ్బతినుంది. మీ యీ మాటలు వింటే మరీ బాధపడుతుంది'' అంది లక్ష్మి. భార్య అలా అని వెళ్ళాక కాస్సేపు గదిలో పచారు చేశాడు రామారావు. చికాకు తగ్గలేదు మరి కాస్సేపటికి తయారయి రోజకన్నా పెంద రాడే ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

* * *

పదిహేను రోజులు గడిచినా రామారావు మనస్థితిలో మార్పేం రాలేదు ఇంట్లో వున్నంతసేపూ యిబ్బందిగానే వుంటోంది. సాయంత్రం ఆఫీసు అయ్యాక యింటికి వెళ్ళా లన్నా వుత్సాహంగా వుండటం లేదు తనది కాని పరిసరాల్లో వుంటున్నట్టు. ఏదో తెలి యని యిరుకులో వుంటున్నట్టు వుంటోంది మేనత్తని చూసినప్పుడల్లా.

తను, భార్యా దగ్గరగా మాట్లాడు కుంటున్నా, ఒకళ్ళవేపు ఒకళ్లు చూసు కుంటున్నా, పిల్లాణ్ణి ముద్దులాడుతున్నా, మేనత్త నిలువు గుడ్లేసుకుని చూస్తున్నట్టే వుంటోంది రామారావుకి!

ఇదివరకూ కాశమ్మగారి మీద పెద్ద ఆపేక్ష లేదు రామారావుకి. అయినా యింత అసహనంగా వుండేది కాదు.

తండ్రి వుత్తరం రాయటం వల్లయితేనే, ఆవిడ భర్త పోవటం వల్లయితేనే తన పంచన వుండటానికి వచ్చిన ఆవిడమీద చిరాకు తగ్గించుకోవాలనుకున్నాడు రామారావు చాలాసార్లు. తీరా యింటికొచ్చే టప్పటికి కాశమ్మగార్ని చూసేటప్పకి మళ్లీ మామూలుగానే తయారవుతోంది రామారావు పరిస్థితి

సరిగ్గా యిలాంటి గడ్డు సమయంలో, తల్లి వస్తోందన్న వార్త కొంచెం రిలీఫ్ నిచ్చింది రామారావుకి బెజవాడ పెళ్ళికి వెళ్ళిన తల్లి ఆ మర్నాడే వస్తోందని పుత్తరం వచ్చిందగ్గర్నుంచీ ఆవిడ రాక కోసం ఎదురు చూస్తూనే గడిపాడు.


తల్లి వున్న నాలుగు రోజులు బాగానే గడిచాయి. వో రోజు ఆఫీసుకి శెలవు కూడా పెట్టాడు. ఇంట్లో దగ్గరుండి పెద్ద దిక్కుగా ఆవిడ అన్నివిషయాలు చూస్తుంటే 'అమ్మా నాన్నా ఆ పల్లెటూరు వదిలి యిక్కడికి వచ్చేస్తే ఎంత బాగుణ్ను' అనుకున్నాడు. ఇదివరకు వొకటి రెండు సార్లు తండ్రితో కూడా ఆదేమాట చెప్పాడు రామారావు అయినా ఆ వూరు ఆ యిల్లు, ఆ పొలం వాటితో అనుబంధం వొంట్లో వోపికున్నంత కాలం తెంపుకు రాలేనని చెప్పేశాడు తండ్రి. తండ్రితోపాటే తల్లీ.

రైలెక్కించటానికి తీసికెడుతూ తల్లితో మళ్లీ అదేమాట అన్నాడు రామారావు.

''ఎలా కుదురుతుందిరా అక్కడ అంత బాదర బందీ పెట్టుకుని వొదిలి రాలేంగా ఎప్పుడు చూడాలనిపిస్తే అప్పుడు వస్తుంటాం, పెద్ద దూరమేం కాదుగా అయినా నా కిప్పుడు యిదివరకటంతటి బెంగలేదు. మీ అత్తయ్య కూడా వుంది యిదివరకటిలా లక్ష్మి ఆ పసిపిల్లాడితో ఒక్కత్తే ఎలా తంటాలు పడుతుందో అన్న బెంగుండదు'' అంది ఆవిడ రామారావుతో.

తల్లికి ఎలా చెప్పాలో అర్థంకాలేదు రామారావుకి. 'అత్తయ్యంటే నాకూ ఇష్టం లేదు. ఆవిడ యింట్లో వుండటం అసలు యిష్టంలేదు' అని చెప్పాలనుకున్నాడు. కానీ అంత కుండ బద్దలు కొట్టినట్టు చెప్పలేక... ''ఆవిడుంటే మాత్రం నువ్వు న్నట్టు వుంటుందేమిటి...'' అన్నాడు

''వుండదులే...అయినా కాశీ పరాయిదేం కాదుగా. ఆవిడంటే నీ కిష్టంలేదని తెలుసు. అయినా ఆవిణ్ణి యీ స్థితిలో దగ్గర పెట్టుకోటం మన ధర్మం కొంచెం చాదస్తం ఎక్కువ. మొండితనమూ ఎక్కువే యిప్పుడేకాదు చిన్నప్పట్నించీ మీ అత్తయ్య



అంతే. వయసు ముదిరేదాకా పెళ్లి కాక పోవటం. జరిగిన పెళ్లీ అయిష్టంగానే జరగటం అన్నీ కలిసి ఆవిణ్ణి అలా తయారు చేశాయి. తనబాధబయటికిచెప్పుకునితేలికపడే మనిషీ కాదు, దాని దురదృష్టం చూడు. కడుపున వో నలుసైనా పడకుండా మొగుడు పోయాడు, మనిషి ఎలాంటిదైనా రక్త సంబంధం. పోదు. నువ్వే కొంచెం వోర్పుగా వుండాలి. ఇప్పుడు నువ్వు అంతగా తట్టుకో లేకపోతే అప్పుడే రాయి. నేనో, మీ నాన్న గారో వచ్చి తీసికెళ్లిపోతాం. అంతేకానీ నువ్వూరికే మనసు పాడు చేసుకోకు'' అంది రామారావు మనసు గ్రహించినట్టు ఆవిడ.

'ఎంతయినా తల్లి మనసు. చెప్పకుండానే గ్రహించేసింది' అనుకున్నాడు రామారావు యింటికి తిరిగివస్తూ.

* * *

రోజులు గడుస్తూనే వున్నాయి ఎంత సర్దుకుపోవాలన్నా యింటి వాతావరణం యిరుగ్గానే వుంది రామారావుకి.

ఎవరితోటి కలివిడిగా మాట్లాడకుండా విలువుగుడ్లేసుకుని చూసే యంత్రంలా వుండే మేనత్తని చూసినప్పుడల్లా యిప్పటి కేనా యీవిడ యీ బుద్ధులు మార్చు కుంటే ఎంత బావుణ్ణు అనుకునేవాడు రామారావు.

ఆవిడమీద అయిష్టంవల్ల ఆవిడ ఏం చేసినా, యింట్లో ఏ పని స్వతంత్రించి చేసినా తప్పుగానే తోచేది రామారావుకి.

తన బలహీనత తెలుసు. మరో నెల గడిచేటప్పటికి వో నిర్ణయానికి వచ్చేశాడు రామారావు. యిలా తనని తను మభ్య పెట్టుకోటం అనవసరం అనుకున్నాడు. అదే విషయం లక్ష్మితో చెప్పాడు. లక్ష్మి ఏం అనలేక "మీ యిష్టం" అంది.

కాశమ్మగార్ని తల్లీ వాళ్ళదగ్గరికి పంపిం చెయ్యాలని నిర్ణయం అయితే చేసుకున్నాడు కానీ ఆ విషయం ఆవిడకి ఎలా చెప్పాలో తెలియక కొంత ఆలశ్యం చేశాడు.

తల్లికి రాస్తే వచ్చి ఏదో వంకన తీసు కెళ్లిపోతుంది. కానీ అలా చెయ్యాలనిపించ లేదు రామారావుకి. తన బలహీనతని ఆవిడ ఎడల తన అయిష్టతని వివరంగా చెప్పి, మేనత్తకి నచ్చచెప్పి మరీ వూరు పంపాలను కున్నాడు.

అదే ఎలా చెయ్యాలో నిర్ణయించుకోలేని

# స్పందన

స్థితిలో ఆఫీసు పని మీద వూరు ప్రయాణం వచ్చింది రామారావుకి. ఆ హడావిడిలో యీ విషయం మరుగున పడింది.

* * *

రెండు రోజుల్లో తిరిగి రావాలనుకున్న రామారావుకి వెళ్లినపని చేసుకుని తిరిగి రావటానికి వారం పట్టింది.

గుమ్మంలోనే బిక్కముఖంతో కనిపిం చింది లక్ష్మి.

"ఏం...ఏమైంది అలా వున్నారు" అన్నాడు కంగారుగా.

రామారావుని చూడగానే కళ్లల్లో నీళ్లు తిరిగాయి లక్ష్మికి. ఏడుపు ఆపుకుంటూ నెమ్మదిగా జరిగిందంతా చెప్పింది.

"మీరెళ్లినరోజు రాత్రే బాబుకి విపరీ తంగా ఎక్కిళ్లొచ్చాయి. కడుపు వుబ్బింది. కన్ను తేలేస్తుంటే హాస్పిటల్ కి తీసి కెళ్లాం... ఆ రాత్రంతా మనసు మనసులో లేదు. బాబు దక్కుతాడనుకోలేదు. పాపం మీ అత్తయ్యే దగ్గరుండి ధైర్యం చెప్పింది. అర్ధరాత్రి వూరంతా వెతికి యింజక్షన్లు తేవటం, హాస్పిటల్ కి తిరగటం... బాబు దక్కాడంటే ఆవిడ పుణ్యమే 'అనుకోవాలి.. మీరు నాకిచ్చిన డబ్బు అయిపోతే డబ్బూ ఆవిడే సర్దింది... యింకా బాబు హాస్పిటల్ లోనే వున్నాడు" అంది లక్ష్మి.

కొడుకు కళ్లముందు మెదిలాడు రామా రావుకి. మనసంతా దిగులుగా తయా రయింది. బాబు యిప్పుడు బాగానే వున్నాడని లక్ష్మి చెప్పినా వెంటనే హాస్పిటల్ కి బైలు దేరాడు. హాస్పిటల్లో కుర్రాణ్ణి కులాసాగా చూసేవరకు మనసు కుదుట పడలేదు రామారావుకి.

మంచం మీద కుర్రాడితోపాటే. పక్కనే స్టూల్ మీద కూచుని కునికిపాట్లు పడు తున్న కాశమ్మగార్ని చూశాడు రామారావు. ఆవిడతోపాటే ఖాళీగా కనిపించిన ఆవిడ మెడనీ చూశాడు.

తిరిగి భార్యతో ఇంటికి వస్తుంటే నమ్మలేనిదేదో జరిగినట్టు... "నిజంగా అత్తయ్య యింత సాయం చేసిందా..." అన్నాడు.

"కళ్లముందు కనిపిస్తున్నా... మీకెందు కంత అపనమ్మకం..." అనడిగింది లక్ష్మి.

లక్ష్మికి ఏం సమాధానం చెప్పలేదు రామారావు.

'సమయానికి ఆవిడ సాయం లేకపోతే లక్ష్మి ఏంచెయ్యాలో తోచక ఎంత కంగారు పడేదో, ఆ కంగారులో బాబుకి సరైన వైద్యం చేయించకపోతే ఎంత ప్రమాదం జరిగుండేదో అనుకున్నాడు రామారావు

పొట్టిగా, పీలగా, వికారంగా తన కళ్ళకి కనపడే మేనత్త గుర్తొచ్చింది. చిన్నతనం నుంచీ తనని మొరటుగా, దూరంగా చూసిందన్న ఆవిడ మీద తన అయిష్టం గుర్తొచ్చింది. మనిషి మంచిదో, చెడ్డదో ఆవిడ చేసిన సాయం తలుచుకునే టప్పటికి గుండె వేగంగా స్పందించింది రామారావుకి.

'మనిషి ప్రవర్తన, హృదయ స్పందన చుట్టూ ఏర్పడ్డ వాతావరణం మీద, పరిస్థితుల మీద ఎంత బలంగా ఆధారపడి వుంటుంది' అనుకున్నాడు.

"ఇప్పుడు కాకపోయినా మరో నెలకో రెండు నెలలకో ఆవిణ్ణి చూస్తే తనకి తిరిగి చికాకు కలగచ్చు అలాగే ఆవిడకి తమని చూస్తే, తన బతుకులో లేని వాటిని ఎదురుగా చూస్తే అసహనంగా వుండచ్చు. అలాఅని దూరమవటమేనా దారి దగ్గరయ్యే ప్రయత్నం చెయ్యాలి" అనుకున్నాడు.

## ధర్మపథం

### వైకుంఠపాళి

ముక్కోటి (వైకుంఠ) ఏకాదశినాడు రాత్రి జాగరణం చేస్తే ఎంతో పుణ్యమని మనవారి నమ్మకం ఆ రాత్రిపూర్తిగా హరినామ సంకీర్తనచేస్తూ కొందరు భజనలు చేస్తారు. కొందరు వైకుంఠపాళీ ఆడతారు. అదీ ఒక జూదం వంటిదే! జూదమాడే వారు రాత్రి పూర్తిగా నిద్రలేకుండా ఉండగలరుగదా! ఇది జూదం వంటిదే అయినా గెలుపు. ఓటములుగాని. ఇచ్ఛిష చ్యుకోవటములుగాని ఉండవు. 'పరమపద సోపాన పటము'లోని గళ్లల్లో గవ్వలను నప్పుతూ మీది శ్రేణిలో ఉన్న— వైకుంఠంలో ఉన్న విష్ణువును చేరుకోవాలి. ఎవరు ముందు చేరుకుంటే— ఎవరి గవ్వ ముందుగా గమ్యస్థానానికి వెళ్లితే వారు ఎక్కువ పుణ్యాత్ములని అభిప్రాయం. వారి వారికి పడిన పందెమును బట్టి కొందరు ఆలస్యంగా చేరుకుంటారు. కొందరు చేరుకోలేక పోతారు.

ప్రతీ గడిలోనూ ఏదో ఒక బొమ్మ వుంటుంది! మరేబొమ్మపైనయినా గవ్వ పడితే బాధలేదుకాని. పాముకోట్లో పడితే దాని తోక చివరికి రావలసినదే! నిచ్చెన ఉంటే మీదికి ఎక్కవలసినదే! వీటిలో ఒక పెద్ద పాము ఉంటుంది. దాన్ని తప్పించుకోవటం చాలా కష్టం. పెద్ద నిచ్చెనను ఎక్కి మీది అంతస్తు ఎక్కినా పెద్ద పాము గండం తప్పదు. దీనిని తప్పించుకుని మీదికి వెళ్ళినా నప్పే పందెములు పడేవరకూ గమ్యస్థానం చేరలేక నడుమ నిలిచిపోవలసిందే!

ఇది జీవితానికి ప్రతీక. మన జీవితం ఈ వైకుంఠపాళి వంటిది. పాములు పాపాలకూ నిచ్చెనలు పుణ్యాలకూ ప్రతీకలు. పాపాలు చేస్తే అధోగతికి రావడం, పుణ్యాలు చేస్తే ఉత్తమగతిని పొందడం జరుగుతూ ఉంటుంది. సంసార సముద్రంలో మునుగుతూ తేలుతూ, ఎన్నో శ్రమలుపడి అవతలి గట్టు చేరుకొన్నా— ఆ సముద్రపు భయం పోతుందిగాని వెంటనే ముక్తి లభించదు. పాప పుణ్యాలు రెండింటికీ దూరంగా ఉన్నా తగిన సాధన వుండాలి. అది ఉన్నప్పుడే గమ్యస్థానాన్ని చేరుకోగలము. సర్వసంగ పరిత్యాగులయి, పాపపుణ్యాలకు అతీతులైన మహా మునులు అడవులలో ఉండి, ఎంతో సాధనచేసిన తర్వాతనే ముక్తిని పొందినట్లు మనకు తెలుస్తున్నది. వైకుంఠ పాళిలో ఇంత అర్థమున్నది. ఈ ఆశయంతోనే బాగా ఆలోచించి 'పరమపద సోపాన పటం' తయారు చెయ్యబడింది.

వైకుంఠపాళి ఆట మనకు ఉత్తమ మార్గాన్ని బోధించేదేకాని తక్కిన జూదాల వలె అధోగతికి తెచ్చేది కాదని గ్రహించవలసి ఉన్నది.

—బులుసు వేంకటరమణయ్య.



# మరో ఆకలి కథ

ఎ. యం. అయోధ్యారెడ్డి

లింగరాజు నడుస్తున్నాడు—

ఒంట్లో చెప్పలేనంత నీరసంగా వుంది.

కాళ్లు పీక్కుపోతున్నాయి. పొద్దంతా అరిగిన చోటే తిరిగాడు.

ఒక గమ్యం లేదు. ఒక ప్రయోజన మంటూ కూడా లేదు. ఐనాసరే! లింగరాజు నడుస్తున్నాడు—

బాగా ఆకలిగా వుంది. కడుపులో ప్రేవులు ఉండ చుట్టుకు పోతున్నాయ్.

అడుక్కు తినలేడు. తన స్థితి ... సంఘంలో పాతుకు పోయిన నాగరికతని ... చదువు రూపంలో ఒంట బట్టించుకున్న అతని మనసూ అందుకు అంగీకరించటం లేదు.

కడుపులో ఆకలి మాత్రం రాక్షసిలాగా అరుస్తోంది. పగ రేగిన క్రూర జంతువు లాగా ప్రాణాణ్ణి చీల్చేస్తోంది. దాని ఆగడాణ్ణి... అణచలేక పోతున్నాడతను.

ఒకవేపు ఆకలి...! మరోవేపు అడుక్కు తినాలంటే ఆత్మాభిమానం...!!

లింగరాజు అలాగే కాళ్ళీడుస్తూ ముందుకి నడుస్తున్నాడు.

అతని కాళ్లకి; ఎప్పుడెప్పుడో కాలేజీలో చదువుకొనే రోజుల్లో, తన ఆడంబరపు జీవితానికి తండ్రిని సమిధగా వాడుకొన్నప్పుడు... కొనుక్కొన్న చెప్పులున్నాయి.

అవి ఎప్పుడో అరిగి పోయాయి. పీది తోళ్ళు మటుకు గతంలో ఎప్పుడో ఒకప్పుడు ఏమూ ఖరీదైనవిగానే చెప్పకోబడినా యన్నట్లు సూచిస్తున్నాయి.

అతని ఎడమ భుజానికి సంచి వొకటి వేళాడుతోంది. సంచి పాతదే... పిరుగులు మాత్రం కొత్తవి.

పాంటూ, షర్టూ వేసుకొన్నాడు.

పాంటు పొట్టి, షర్టూ మరీ పొట్టిగా!

పాంటూ... షర్టు .. రెండూ కూడా. వర్తమాన టైలరింగ్ ఫాషన్స్ యొక్క వేగాణ్ణి అందుకోలేక చాలా వెనబడి పోయినట్లుగా వెలవెల బోతున్నాయ్.

లింగరాజు నిరుద్యోగి అలా అని ఆలపు చెప్పకోవాల్సిన పన్లేదు అరిగిపోయిన చెప్పలు... చిరిగిపోయిన సంచీ... ఇంకా పడలలు విప్పటం .. పెట్టటం అదేపనిగా చెయ్యటంవల్ల అంతిపు టంచొ కొచ్చేసిన అతని డాక్యుమెంట్లూ...!

ఉద్యోగం వేటలో తిరుగుతూ...ఎండలో పడిన శ్రమకి... శరీరం చెమట రూపంలో ఏడిస్తే— వోదారుస్తున్నట్లుగా వొంటికి అంటుకుపోయి జిడ్డోడుతున్న బట్టలూ...

ఇవన్నీ లింగరాజుని నిరుద్యోగిగా చాటుతాయి.

ఆకలి...!కడుపులో ప్రేవుల్ని రంపంతో ముక్కలుగా కోస్తున్నట్టు...!

బాధ...! ఆకలి బాధ. ఎవ్వరోతోనూ చెప్పకోలేనిది...! భోరుమనిఏడవనూ లేనిది.

'ఒక్క అర్థరూపాయుంటే,..! కనీసం టిఫిన్ చేసెయ్యొచ్చు...! ఆశగా అనుకున్నాడు లింగరాజు.

కాని... ఎక్కణ్ణుంచొస్తుంది. అర్థ రూపాయి...? పోనీ... ఎవర్నయినా చేబదులడిగితే...?? దొరుకుతాయా...? ఏమో .!

భగీరథ ప్రయత్నం చేస్తే దొరికేనేమో కాని, లింగరాజుకి కనీసం పరిచయస్తులని

అప్పు అడిగే అర్హత లేదు. మొహమాటంతో తన్నుకు చస్తాడు

ఊరంతా తిరిగి కాళ్ళీడ్చుకొంటూ... రైల్వేస్టేషన్ కొచ్చాడు.

అక్కడ మనుషుల హడావిడి... పరిచయస్థులు ఒకరితో నొకరు అలా నిలబడి నవ్వుతూ తుళ్ళుతూ కబుర్లు చెప్పకొంటుంటే— ప్రపంచంలో తనకితప్ప ఆకలి దప్పులు మరెవ్వరికీ నిర్దేశింప బడలేదేమో నన్పించింది లింగరాజుకి.

కాని పక్కనే మెట్లముందు కూర్చొని అడుక్కొంటున్న ముష్టివాళ్ళను చూస్తుంటే...తన ఊహ తప్పేమో ననుకొన్నాడు.

వాళ్ళంతా వికృతంగా వున్నారు. కొందరి మొహాలు ... మరీ వికృతంగా ...! కర్మ సిద్ధాంతానికి బొదిలెయ్యబడిన వ్యాధుల్తో... నేస్తంచేస్తూ ... అటు విధిచేత ఇటు సంఘం చేతా పరిహసించబడ్డ వ్యక్తులు వాళ్ళు... !

నల్లగా వున్నారు జంతువులకన్నా ... హీనంగా వున్నారు. అంతా చుట్టూ కూర్చొని... అసహ్యానికి నిర్వచనంలా వున్నారు.

కొన్ని దయా హృదయాలనుండి జాలువారిన సానుభూతికి చిహ్నంగా ... వాళ్ళ ముందు చిల్లర...!!

ఆ పదిమంది ముందున్న చిల్లరంతా కలిపినా... ఏ ఒక్కడి కడుపుకి చాలినంత తిండి లభ్యం కాదన్న నిజం... లింగరాజుకు తట్టింది.

అతను నిట్టూర్చి యింకొంచెం ముందుకి పోయాడు. ప్లాట్‌ఫారం చివరికంటా నడిచి పోయి, రైలువొచ్చే దిశగా చూశాడు. అతనికి రైలు ఎటువైపు నుంచొస్తుందో ... చప్పున గ్రహింపుకి రాలేదు. కొందరు ప్రయాణీకులు తలల్ని బాగా వొంచి... ఓ వెపు పట్టాలదిశగా చూట్టాన్నిబట్టి, బండి అటు[illegible]స్తుందని నిర్ధారణ గావించుకొన్నాడు.

ప్లాట్‌ఫారంకు కొంచెం వెనక్కొచ్చి, అందర్నీ చూసాడు. అందరి మొహాల్లోనూ ప్ర[illegible] నెరు[illegible]తుం[illegible] ఉత్సాహముంది [illegible] బోగీలో [illegible] రిజర్వ్ చేసుకొ[illegible] ఎట్‌మెంట్ వుంది.

కాని లింగరాజులో ఇవేవీ లేవు. రైల్లో అతనికి రాబోయే వాళ్ళెవ్వరూ లేరు. ఇన్నేళ్ళుగా శ్రమపడి చదివి సంపాదించుకొన్న సర్టిఫికెట్లు అతన్నెందుకూ పనికిరానివాడిగా చాటి చెప్పటం చూసి ... కాస్తో కూస్తో బంధుత్వమున్న వాళ్ళంతా లింగరాజును చీదరించుకొన్నారు.

ర్యూనాను లింగరాజు దగ్గిర టీ డబ్బులు కూడా లేకుండా పోవటం అతని స్నేహితులనుకొన్న వార్ని దూరం చేసింది.

"పోనీ...రైలెక్కితే...!''అనుకొన్నాడు. ఆ వెనుకనే— "ఎక్కడికి వెళ్ళటం ?'' — అని కూడా అనుకొన్నాడు.

తనకు గమ్యం లేదు. రైలెక్కితే దిగాల్సిన స్టేషనంటూ... తన మనసు డిక్షనరీలో లేదు.

మరి ఎందుకుట... ఎక్కటం... ?

రైలొచ్చి ఆగింది—

అంతే ! ఆగటమే అది చేసిన నేరం లాగుంది. ప్రయాణీకులు ఒక్క ఉదుటున విరుచుకు పడ్డారు దానిమీద.

రైలుకి చీదరగా వుంది ! కంపరంగా

## "కవితా కిరణాలు"

— 'వేమకోటి'

కవిత రాస్తున్నావా ? కవీ !?
శోకచ్ఛాయలు తాకని నిశీధిలో
రచించు ?! అర్థంగా !!
చిన్న గేయమైనా సరే
కరుణాత్మకంగా సృష్టించు
చిలుంపట్టిన ఆకటి చీకటిని
ఛేదించలేక మా సాహసాలు
స్వార్థ ప్రవాహాన్ని అరికట్టలేక
మానవత్వపు ఆనకట్టలు కూలిపోకున్నా్య్ !
నిజాయితీగా జీవించాలనుకొన్న మాకు
నిండు గుండెలు కరువౌతున్నాయ్!
కాంతి కిరణాన్ని కోరుకున్న మాకు
కన్నీటి దీపాలే యెదురౌతున్నయ్
ఓడిపోయిన వీరుపులం కాక
గెలిచిన వీరాధి వీరులం కాక
మధ్యే మార్గంలో స్థాణువై వున్నాం
మా అంతరాంతర నాళాల్లో
నీ కవితా పుంజాల్ని ప్రసరించు
నిద్రాణమైన చైతన్యాన్ని జాగృతం చేయి
మనసారా కవిత రాయి.........

వుంది. ఐనా తప్పదు కనుక ఓర్చుకొంది. అందరూ ఎక్కారు. ఓ పెట్టెలో తనూ ఎక్కాడు లింగరాజు.

ఎక్కేటప్పుడు— "ఎక్కడికి ప్రయాణం..." అనుకొన్నాడు.

"నా ఇష్టం" అని జవాబు చెప్పుకొన్నాడు తనకి తానే.

"టిక్కెట్టుందా ?" అని ప్రశ్న వేసిన అంతరాత్మను— 'అడగటానికి నువ్వెవరు?'' అని చివాట్లేసి ... వెళ్ళి లోపల కూర్చొన్నాడు.

అతనికి హాయిగా వుంది.

వీడు మిక్కిలి సంతోషంగా కూడా వుంది.

'తను ప్రయాణం చేస్తున్నాడు—'

కడుపులో ప్రేవులు ఆకలితో 'గుర్రు' మని రొద పెడుతుంటే— వాటి అరుపుల్ని ఖాతరు చెయ్యొద్దనుకొన్నాడు.

లింగరాజుకి తను కొంచెం ఉత్సాహంగా వుందామనిపించింది. 'అందర్లాగా తనూ ప్రయాణం చేస్తున్నాడు—'

తను కూర్చున్న సీటునీ, కిటికీనీ, కిటికీ లోంచి బయట కన్పించిన దృశ్యాలనీ ఆప్యాయంగా చూశాడు.

లింగరాజు కళ్ళకి బయట కనిపించిన దృశ్యాలలో అవతల లైనుమీద ఆగినగూడ్సు బండొకటి...

అతను కాస్త నిదానించి చూసాడు— బండి చక్రాలనూ... పట్టాలనే అంటి పెట్టుకొనున్న వాటి వైనాన్నీ...!

కొంచెం కష్టపడుంటే... ఇదివరకెవ్వరూ కనుక్కొనుండకపోతె తనురైళ్ళను కనిపెట్టగలిగుండే వాడేమో... అని యోచిస్తున్నాడు.

ఆ వెనకాలే తన యోచనకి తానే నవ్వుకొన్నాడు లింగరాజు! తన వెధవ దియ్యో బుర్రకి తోడు రైళ్ళను కనుక్కొనే పాటి విజ్ఞానమా ??

"ఏం భాయీ! ఎక్కడిదాకా?''— పక్కనే ఎవరో అడిగారు. లింగరాజు నుద్దేశించి

"ఏమో! తెలియదు—'' లింగరాజు పరధ్యానంగా జవాబిచ్చాడు.

"అరె! మీరు దిగేది ఎక్కడని అడుగుతున్నాను భాయీ!!''

లింగరాజు ఇటు తిరిగాడు. పక్కతణ్ణో

# మరో ఆకలికథ

చీదరగా చూసాడు— 'తను ఎక్కడ దిగితే ఈయన కెందుకు?'

ఆ వ్యక్తి తన్ను— "నీకు ఆకలవుతోందా?" అ న డ క్కుం డా— "ఎక్కడ దిగుతారు!?" అని ప్రశ్నించటం కోపం తెప్పించింది లింగరాజుకి.

"నా ఇష్టమున్న చోట దిగుతాను. మీరు అడగాల్సిన పన్లేదు—" అన్నాడు కరుకుగా.

అతను వింతగా చూసాడు. ఆ చూపులో "రైల్లో పిచ్చోళ్లు కూడా ప్రయాణం చేస్తుంటారు సుమా!"

—అన్న భావముంది.

ఆ వ్యక్తి ఇంక అక్కడ కూర్చోకుండా ముందుకు వెళ్లిపోయాడు.

కసిగా... నవ్వుకొన్నాడు లింగరాజు.

రైలు స్పీడుగా దూసుకు పోతోంది— లింగరాజు ప్రయాణం చేస్తున్నాడు.

ఓ పదేళ్ల కుర్రాడు ఉన్నట్టుండి పెట్టెలో కొచ్చాడు. వాడికి కళ్ళు లేవు. కుడి చేతిలో కర్ర ఎడం చేతిలో చిన్న అల్యూమినియం గిన్నె... !

తనకు కళ్ళు లేవన్న లోపం ఆధారంగా అడుక్కొంటె లాభం లేదని వాడెప్పుడు భావించుకొన్నాడో తెలీదు కాని... ఇప్పుడు మాత్రం వాడో పాటందు కొన్నాడు.

'ప్రియతమా! నా మది విన్న పిలిచింది గానమై... వేణు గానమై... !!

వాడి గొంతు బాగా లేదు. పాడటం బాగా లేదు. వాడు బాగా లేడు. వాడి గుడ్డి కళ్లు బాగా లేవు. అడుక్కునే సన్నివేశంలో, ప్రేమ గీతం పాడుతున్నాడు. వాడికేం తెల్సు... ? వాడికి తెలియదు.

ఆ కుర్రాడి పాట అయిపోయింది. మొదటి చరణం పాడేడు. చివరిది పాడేడు. మధ్యలో యింకేదో పాట చరణాలు పాడేడు.

లింగరాజుకి నవ్వొచ్చింది— కడుపులో ఆకలి బాధ! కత్తితో కోస్తున్నట్టుగా! ఏదో ఆసిడ్ తాగేసినట్టుగా!!

అతను నవ్వలేక పోయాడు. గుడ్డి కుర్రాడు మరో పాట అందుకొన్నాడు.

'మై తెరే హుర్ పె ఆయాహూం...కుచ్ కర్ కే జావుంగా... ...!'

వెధవకు హిందీ పాటలు కూడా వచ్చులా

వుంది. కొద్ది కొద్దిగా వాడి అల్యూమినియం పాత్ర, చిల్లర చేర్చుకొంటూంది.

"సార్! రెండు కళ్ళు పోయాయిసార్! ఒక్క ఐదు పైసలిప్పించండి సార్..."

లింగరాజు దగ్గిరగా వొచ్చి... గిన్నెను ముందుకి చాపాడు గుడ్డి కుర్రాడు.

లింగరాజు వాడికేసి చూసాడు. తలతిప్పి చుట్టూ చూసాడు. ఆ కంపార్టుమెంట్లో ఎవ్వరూ లేరు తను తప్ప.

కుర్రాడి గిన్నెలో చిల్లర!

లింగరాజు కడుపులో ఆకలి!

ఆలోచించాడు లింగరాజు' ఆ కుర్రాణ్ణి ఎక్కడో చూసినట్టనిపించింది. కాని ... ఎక్కడో సరిగా గుర్తుకు రాలా...!

లింగరాజులో ఆకలి ప్రేవులు దిక్కులు పిక్కటిల్లేలా ఆర్తనాదం చేస్తున్నాయ్. ఆత్మారాముడు ఏనుగుల మందలా దారుణంగా కమ్మేస్తున్నాడు.

జేబులో చెయి పెట్టాడు లింగరాజు. చాలా రోజులుగా పాంటు జేబులో చిక్కుబడి పోయిన ఐదుపైసల నాణెం తీసాడు బయటకు

నాణెం కుర్రాడి- గిన్నెలో టప్న పడింది. "ఒరేయ్! గిన్నెలో పావలా వేసాను పదిహేను పైసలు తిరిగి తీసుకొంటున్నా... !"

-లింగరాజు చెయ్యి పావలా బిళ్ళతో గిన్నెలోంచి వెనుదిరిగి వొచ్చింది.

"మంచిది సార్! దేముడు మిమ్మల్ని సల్లగా సూత్తాడు--" పది పైసలు వేసిన బాబుకి మనస్ఫూర్తిగా కృతజ్ఞత ఉంద చేస్తున్న దగాపడిన అంధత్వం... !

'నా మది నిన్ను పిలిచింది గానమై...' పాడుకొంటూ వాడు వెళ్ళిపోయాడు.

లింగరాజు బాధపడ్డాడు. తన్ను తాను తిట్టుకొన్నాడు-- కుర్రాణ్ణి వెనక్కి పిలవాలనుకొన్నాడు.

చేతిలొ డబ్బులు కిటికీలోంచి బయట పారేద్దామను కొన్నాడు· కాని ఏదీ చెయ్యలేక పోయాడు.

రైలు ఆగింది--

లింగరాజు బయటకు చూశాడు. ప్లాట్ ఫారంమీద గుడ్డి కుర్రాడు ముందుకి వెళుతూ అడుక్కొంటున్నాడు.

వాడు పాడుతున్నాడు! అది విషాద గీతం!! ఆ గీతం! అవును ఆ గీతమే... ఇదే కుర్రాడు పాడగా విన్నాడు. ఎప్పుడు!? ఎక్కడ??

లింగరాజులో విషాదం. చేతిలోవున్న ఏభై పైసల్ని దీనంగా చూసాడు. అతన్లో ఆకలికి తోడు ... కడుపులో చెప్పలేనంత పశ్చాత్తాపం!!

అకస్మాత్తుగా అతనికి గుర్తుకువచ్చింది.

* * *

రెండేళ్ళ క్రితం--

తను స్టేషన్లో వున్నప్పుడు-- స్నేహితుల్తో కులాసాగా బాతాకానీ వేస్తూ... స్టేషన్లో బుక్స్టాల్ ముందు నిల్చున్నాడు. నవ్వులు, కబుర్లు, కేరింతలమధ్య.

అప్పుడు తనలో ఆకలిలేదు. ఆవేదన లేదు. బ్రతుకుమీద తీపుంది. జీవితంమీద ఆశలున్నాయి --

ఇంటినుంచి నాన్న ఎన్ని ఇబ్బందులు పడ్డైనాసరే...! క్రమం తప్పకుండా మనీయార్డర్ పంపేవాడు.

ఆ రోజుకూడా అంతే జరిగింది. నాన్న మనీయార్డర్ పంపాడు. ఆ డబ్బుకోసం... ఇంట్లో పాలిచ్చే తెల్లావును అమ్మేసినట్టు రాసాడు.

తనకు చెప్పలేనంత బాధ కల్గింది. ఆ డబ్బును చాలా పొదుపుగా వాడాలను కొన్నాడు.

కాని లాభం లేకపోయింది. స్నేహితుల బలవంతానికి తలవొగ్గి... బయటకు నడవక తప్పలేదు.

అదిగో అప్పడే తామంతా నవ్వుతూ, తుళ్ళుతూ స్టేషన్లో నిల్చునుండగా ... ఇదే గుడ్డి కుర్రాడు చేతిలో గిన్నెతో విషాద గీతం పాడతూ నిలబడ్డాడు మా ముందు· వాడి విషాదానికి అంతా నవ్వుకొన్నారు.

నేనూ నవ్వాను. కాని ... నాకప్పుడు జీవితంలో దగాపడి దెబ్బతినడానికి వయసుతో నిమిత్తం లేదన్న సత్యం తెలీదు.

స్నేహితులంతా ఒకర్నొకరు చూపించుకొంటున్నారు తప్పితే--ఎవ్వరూ కానీకూడా వెయ్యటంలేదు వాడికి.

చివరకు అంతా కల్సి తన్ను ముందుకి నెట్టారు. ఆ కుర్రాడు గిన్నెను తనకేసి చూపుతూ-- "సార్! రెండు కళ్ళూ పోయాయి సార్! దిక్కులేనోణ్ణి. ఐదు పైసలిప్పించండి సార్..." అని దీనంగా యాచించేడు.

స్నేహితుల ఉబ్బింపులు...పొగడ్తలు...!! ఎదురుగా కొంచెం దూరంలో ఇదంతా చూస్తూ ... నవ్వుతూ నిల్చున్న వీరచీర అమ్మాయి ...!!


నా దయాగుణం, ధీరగుణం ఘనంగా చాటుకోవాలను కొన్నాను. నా చెయ్యి జేబులో కెళ్ళింది. రెండు రూపాయల నోటు... బయటకు--!

గిన్నెలో చప్పుడు కాకపోవటంతో...వాడు అట్లాగే నిలబడున్నాడు.

"రేయ్! ఇంకెందుకురా ... నిలబడ్డావ్?"-- తను స్టైలిష్గా...

"సార్! ఒక్క ఐదు పైసలిప్పించండి సార్"

"ఈడియట్! మా వాడంటే ఏమిటను కొన్నావ్? ఐదుపైసలు కాదు. రెండ్రూ



# మరో ఆకలికథ

పాయలు వేసాడు. రెండ్రూపాయలు...!"— తన స్నేహితుడు గొంతు హెచ్చించి గట్టిగా

"అట్లాగా బాబూ! రెండ్రూపాయలా" గిన్నెలో చెయిపెట్టి తడిమాడు వాడు. చేతికి నోటు తగిలింది. వాడి గుడ్డి కంటి రెప్పలు సంభ్రమంగా కొట్టుకున్నాయ్.

"సార్! మీరు చాలా మంచివారు సార్. దేవుడు మిమ్మల్ని సల్లగా చూస్తాడు సార్" వాడు ముందుకు వడుస్తూ తిరిగి మళ్లీ అదే విషాద గీతాణ్ణందు కొన్నాడు.

"ఒరేయ్ ఇట్రారారా!" తను వెనక్కి పిల్చాడు వాణ్ణి. "ఆ వెధవ పాట పాడతా వేంట్రా? మంచి పాట పాడవోయ్ సంతోషంగా."

గుడ్డి కుర్రాడిలో ఉత్సాహం పొంగింది.

"రేయ్! మంచి ప్రేమగీతం పాడరా!" తన మిత్రుడొకరు గొంతు హెచ్చించి హుషారుగా పాడుతూ వాడు...!

తామందరూ నవ్వుతూ స్టైలిష్‌గా పోజులు జారవిడుస్తూ! అంతర్గతంగా నాలో అప్పుడే ఏదో తపన.

'గాడ్! రెండ్రూపాయలు! నాటీజోక్ అనవసరంగా ఫ్రెండ్స్ మాటలకి పొంగిపోయి దానం చేసాడు.

పొదుపుగా ఖర్చుచేస్తే రెండ్రూపాయలు వారం రోజుల పాటు వచ్చుండేవి.

తనకి తండ్రి దీనమైన ముఖం కళ్లలో మెదిలింది. తెల్లావు కళ్లలో మెదిలింది. రెండ్రూపాయల నోటు మెదిలింది.

బాధగా ఆరాటంగా ఆ కుర్రాడికి నోటు దానం చేసినందుకి చాలాసేపు మధన పడ్డాడు.

ఇదిగో ఇప్పుడు కూడా అదే మధన అదే తపన!!

అప్పుడు ఫ్రెండ్స్ ఫోర్స్‌కి ఉబ్బిపోయి రెండ్రూపాయలు దానం చేస్తే ఇప్పుడు ఆకలి బాధ భరించలేక ముష్టివాడి సంపాదన కాశించాడు.

కాని సంతృప్తిమటుకు లేదు వాడు... ఆ గుడ్డాడు ఎంతో కష్టంగా సంపాదించిన డబ్బు...!! ఎంత అవినీతి?

ఆ నాడు, అంత డబ్బు దానం చేసానే అనే దుగ్ధ ఈ రోజు అయ్యో ముష్టివాడి డబ్బు దొంగిలించానే అనే బాధ!


ఈ రెండు బాధలూ ఒకేలా అన్పించాయతనికి లింగరాజు ఆలోచనల్ని ఆపుచేస్తూ రైలు ఏదో స్టేషన్‌లో ఆగింది.

## మధ్యనిషేధ ప్రచార చిత్రానికి లక్ష రూపాయలు

తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకం ప్రకారం ప్రతి సంవత్సరం ఉన్నత ప్రమాణాలు గల ఐదు చిత్రాలకు ఒకొక్కదానికి లక్ష రూపాయల బహుమతి లభిస్తుంది.

ఒక సందేశంగాని, విద్యా సంబంధమైన విలువలు, మద్యం వలన కలిగే దుష్ఫలితాలు, కృషికి గౌరవం, అంటరానితనాన్ని రూపుమాపటం, సామాజిక సంస్కరణ, ఆర్థికన్యాయం కులతత్వం మొదలైనవి ప్రధానంగా సందేశాత్మకంగావున్న కొన్ని చిత్రాలని ఎన్నిక చేస్తారు. చిత్రం చిన్నదిగాను, తక్కువ ఖర్చుతోను తమిళనాడులో నిర్మించినదై యుండాలి.

ఈ పథకం ఏప్రిల్ 1,1976 తరువాత నిర్మించిన చిత్రాలకు వర్తిస్తుంది. చిత్రం35 మి మీ లో 4,000 మీటర్లలోపు నిడివిలో వుండాలి.





# డాక్టర్ సలహాలు!

డా॥ కె. వెంకటేశ్వరరావు

**ఎ. ఎల్. ఎఫ్ — ఉల్హాస్‌నగర్**

మాకు ముగ్గురు పిల్లలు. వాళ్లు రోజంతా ఎక్కువగా ఏదో ఒకటి తింటూనే వుంటారు. వాళ్లకు వయస్సుకు మించిన ఆకలేమో అనిపిస్తోంది భోజనం ఫలహారము కాక చిరుతిళ్లు విపరీతంగా తింటారు. డాక్టరుని సంప్రదిస్తే పురుగులమందు యిచ్చారు. అది వేశాక పెద్ద పెద్ద పాములు పడ్డాయి. ఈ పాములు రాకుండా వుండాలంటే ఏమి జాగ్రత్తలు తీసుకోవాలి.

పిల్లలకు క్రమంగా కాక, అదుపులో లేకుండా చిరుతిళ్లు— అడపా దడపా పెడుతూ వుంటే— వారంతట వారే తింటూ వుంటే పురుగులమందు వాడటంవల్ల ఏమాత్రం ప్రయోజనం ఉండదు.

ఈ పాములు రాకుండా ఉండాలంటే కుటుంబంలోని అందరూ ఒకే మారుగా పురుగుల మందు తగిన మోతాదులో తీసుకొని— తర్వాత పిల్లలు, పెద్దలు పరిశుభ్రం అయిన ఆహారాన్ని కాల నియమం ప్రకారం తీసుకొంటే పురుగులు రావటానికి అవకాశం తక్కువ. పాదరక్షలువాడటం వల్ల యింకా జాగ్రత్త తీసుకోవచ్చును. ఒకేసారిగా కడుపు నిండా భోజనం చేయనిస్తే పిల్లలు అడపాదడపా తినటం అనేది ఉండదు.

**ఎస్. పి. ఆర్ — ఒంగోలు**

ఆల్బుమిన్ (యూరిన్ డిసీజు) ఏయే కారణాల వల్ల వస్తుంది. ఏ వయస్సులో వస్తుంది? దీనిని అరికట్టడానికి మందులు వున్నాయా? దీనికి ఉప్పు నిషేధమా ? ఈ వ్యాధి వున్నవారు వ్యాయామం చెయ్యటానికి అనర్హులా?

మూత్రంలో అల్బుమిన్ అనేది ప్రొటీన్లలోని ఒక అంశం. (అల్బుమిన్, గ్లాబ్యులిన్ ఫైబ్రినోజెన్) అనేవి రక్తంలోని మూడు ప్రోటీను అంశాలు ఏర్పడటం ఎన్నో కారణాల వల్ల అయి ఉండవచ్చు మూత్ర పిండాల వ్యాధి, రక్త దోషాలు కొన్ని యితర శారీరక రోగాలు మొదలయిన వాటి వల్ల జరుగుతుంది.

రోగ నిర్ణయం చేసిన తర్వాత గాని ఏ మందులు వాడాల్సింది తెలియజేయటం కుదరదు. ఆహారంలో ఉప్పు ప్రమాణం మాత్రం కొంచెం తగ్గించమని సాధారణంగా సలహా యివ్వటం చేయగలము. ●

# హైదరాబాద్ నోట్ బుక్

**—తిరుమల రామచంద్ర**

### ముఖ్యమంత్రి చెన్నారెడ్డి :

రాష్ట్ర విధాన సభ ఎన్నికలలో అఖండ విజయం సాధించిన ఇందిరాకాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మార్చి 6 వ తేదీన రాజభవన్‌లో నిరాడంబరంగా జరిగిన ఉత్సవంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. విశేషమేమిటంటే గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ ఆయువతో తెలుగులో ప్రమాణస్వీకారం చేయించడం (ఆ మధ్యన గవర్నర్ తెలుగు లకాడమీ సమావేశంలో తెలుగులో ప్రసంగించి, శ్రోతలను సంభ్రమాశ్చర్య చకితులను చేశారు) ఆ నాటి సాయంకాలం ఫతే మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన సన్మాన సభలో డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర సంక్షేమం కోసం అందరూ తమతో సహకరించాలని కోరారు విధాన సభలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా శ్రీ జలగంవెంగళరావు ఎన్నికయారు.

### సర్దార్ గౌతు లచ్చన్న :

ఒక పుష్కరం కింద అని జ్ఞాపకం. అఖిలభారత స్వతంత్ర పార్టీ వార్షిక మహాసభ నెల్లూరిలో జరిగింది. శ్రీ దండేకర్ అధ్యక్షత వహించారు. రాజాజీ ప్రసంగం వినడానికి జనం విరగబడి కాచుకొన్నారు. ప్రసంగం ఆంగ్లంలో . దానిని అనువదించడానికి జంకుతున్నారు అందరూ. మిస్టర్ లచ్చన్నా తెలుగులోకి తర్జుమా చేయాలి అన్నారు రాజాజీ శ్రీ గౌతు లచ్చన్నను చూచి. మీ ప్రసంగాన్ని నేను అనువదించడమా? హూహు అన్నారు లచ్చన్న. మరేం పరవాలేదు. నా భాష సరళం తెలియని పదాలు అందిస్తాను అన్నారు రాజాజీ లచ్చన్న అనువాదానికి పూనుకున్నారు దాదాపు రెండు గంటలు రాజాజీ ప్రసంగం సాగింది. అనువాదం రాజాజీయే ఆశ్చర్యపడేట్టు కొనసాగింది. రాజాజీకి కూడా తెలుగు బాగా వచ్చు తన భావాలకు ఎక్కడన్నా వ్యత్యయం జరుగుతుందేమో నని శ్రద్ధగా వింటున్నారు. ప్రసంగం చివర లచ్చన్నా మీ అనువాదం బాగుంది. అన్నారు. రాజాజీ. అదొక పెద్ద ఖితాబు. పది నిముషాలకు గాని శ్రోతల కరతాళ ధ్వనులు ఆగలేదు. శ్రీకాకుళం జిల్లా బారువా గ్రామంలో శ్రమజీవుల కుటుంబంలో జన్మించిన గౌతు లచ్చన్న అఖిల భారత స్థాయి నాయకుడుకావడం ప్రజాస్వామ్యంలో తప్ప సాధ్యం కాదు ఈ నాయకత్వం ఏదో యుధాలాపంగా, కాశీ మజిలీ కథల్లో తెల్లవారగానే కోట తలుపులు తోసుకుని ఏనుగు పూలదండ వేసినట్లు వచ్చింది కాదు స్వాతంత్ర్య సమరంలో ప్రతి ఘట్టంలోను ఆయన అష్టకష్టాలూ పడ్డారు. దాదాపు పావు శతాబ్దమైనా కారాగారంలో గడిపి వుంటారు. జమీందారీల, కర్షకుల హృదయాలు చూరగొని పుర్లెల శ్యామసుందరరావు నాయకత్వంతో జమీన్ రైతు ఉద్యమంలో పాల్గొన్నారు. పిదప ఆచార్య రంగా అంతేవాసి అయి యావదాంధ్ర రైతు నాయకులయారు. ఇంతలో ద్వితీయ ప్రపంచ సంగ్రామం పెల్లుబికింది. మందసాలో జరిగిన పోలీసు కాల్పులను నిమర్శించినందుకు పట్టుబడవలసిన లచ్చన్న కొన్నేళ్ళు అజ్ఞాతవాసములో వుండి మిత్రుల ద్రోహంతో పట్టుబడి 1945 లో తక్కిన నాయకులతో పాటు ముదలయ్యారు 1948లో జరిగిన ఎన్నికలలోను దాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్‌లో కలిగినవిబేదాలవల్లకాంగ్రెస్‌నువదలి 1963, 1967 ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించి ఎన్నికయ్యారు.

1953 లో ప్రకాశం మంత్రివర్గంలోను — 1954 లో బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గం లోను మంత్రిగా ఉన్నారు. సమర్థుడని ఖ్యాతి పొందారు. ప్రతిపక్ష నాయకుడుగాను, పేరు పొందారు. జై ఆంధ్ర ఉద్యమంలోను అత్యవసర పరిస్థితిలోను నిర్బంధంలో వున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు విడుదలయి లోక్‌సభ ఎన్నికలలో శ్రీకాకుళం నుండి పోటి చేసి ఓడి పోయారు. మొన్నటి విధాన సభ ఎన్నికలలో విజయం సాధించారు. లచ్చన్న సముద్ర తీర వాసి. సముద్రం లాగే ఎన్ని ఆటుపోట్లు వచ్చినా చలించని ధీరుడు మంచి వక్త. రాజాజీ లాగా పిట్ట కథలతో, కట్టు

# హైదరాబాద్ నోట్‌బుక్

కథలతో గంటల తరబడి ప్రసంగించ గలరు శ్రమ జీవుల కొసం బహుజన అనే పత్రికనూ నిర్వహిస్తున్నారు. శ్రీ లచ్చన్న ఇప్పుడు జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుడు. ఈయన ఎన్నిక మార్చి 5 వ తేదీన కేంద్ర జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రబిరాయ్ సమక్షంలో జరిగింది. లచ్చన్నతో పోటి చేసిన శ్రీ అయ్యపురెడ్డికి 23 ఓట్లు, శ్రీమతి లక్ష్మీ కాంతమ్మకు తొమ్మిది ఓట్లు వచ్చాయి. లచ్చన్నకు 41 ఓట్లు వచ్చాయి. విధాన సభ ప్రతిపక్షంలో ఈ సారి హేమాహేమీలు ఉన్నారు గనుక సమావేశాల కార్యక్రమం రసవంతంగా ఉంటుంది. వచ్చే ఆగస్టుకు 69 సంవత్సరాలు నిండుతున్న నవయువకుడు లచ్చన్న చలోక్తులతో మరింతరంజుగా వుంటుంది.

## గవర్నర్ ఉద్బోధ :

మన దేశంలో మహిళలు ముందుకు రావాలంటే పోటి అంతా ఇంతా కాదు వారు చాల శ్రమ పడ వలసి వుంటుంది. ఈ సంగతిని మార్చి 5 వ తేదీన గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ విశ్వవిద్యాలయ మహిళా కళాశాల విద్యార్థినుల సంఘం వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా వున్నప్పుడు వివరించారు మహిళలు జీవితంలో విజయం సాధించడం అంత తేలిక కాదు. దానికి వారు పట్టుదలతో కృషిచేయవలసి వుంటుంది, పది రెట్లు కృషి చేయవలసి వుంటుంది. అని ఆమె అన్నారు. విద్యార్థినులు తమ చదువును సన్మార్గంలో వినియోగించుకోవాలని గవర్నర్ సలహా ఇచ్చారు.

## అటూ — ఇటూ :

తెలుగు రాజకీయ నాయకులకున్నంత సమయస్ఫూర్తి దేశంలో ఆ మాటకు వస్తే ప్రపంచంలోనే ఎవ్వరికి లేదనుకుంటాను. రాజకీయ వాతావరణ విజ్ఞానం వారికి బాగా తెలుసు. కాంగ్రెస్ చప్పబడింది. జనతా బలపడుతున్నది. అన్న అభిప్రాయం బలపడింది దేశంలో. వెంటనే జనతాయే జనతా అంటూ పాలోమని దావిలో వచ్చి పడ్డారు అంతవరకు సేవ చెస్తున్న జనతా వారు నోరు తెరుచుకుని చూస్తూనే వుండి పోయారు. ఎన్నికల తర్వాత మరొక మార్పు వచ్చింది. ఏవో సిద్ధాంతాలు ఏకరువు పెడుతూ ఇటు ఇందిరాకాంగ్రెసులో చేరారు. దీనికి ఏడుగురు ఆంధ్ర కాంగ్రెస్ ఎం. పి. లు అసలు సిసలైన కాంగ్రెస్ అదేనంటూ ఇందిరాకాంగ్రెస్‌లో చేరడాన్ని పేర్కొనవచ్చు. కేంద్రంలో ఎలాగూ వేరే ప్రభుత్వం లేదు. తమ పనులు జరుగవు. రాష్ట్రంలో నన్నా కొన్ని ప్రయోజనాలు పొందుదామని— అనుకున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం వుంది గనుక. చేరిన ఆ ఏడుగురు : ఎస్. బి. పి. పట్టాభిరామారావు, ఎం. సత్యనారాయణరావు, జె. ఎస్. రెడ్డి, ఎం. ఎస్. సంజీవరావు, కె. కృష్ణమూర్తి, బి. రాజగోపాలరావు, రాధాబాయి ఆనందరావు. ప్రజల తీర్పుకు తలఒగ్గడమంటే ఏమనుకున్నారు.

## ఉ ప శ్రు తి :

వారిద్దరి మధ్య పప్పు గడ్డి వేస్తే భగ్గుమనేదే, ఇప్పుడు మరీ ఒకటై పోయారే! ఏమిటబ్బా కిటుకు ? అనడిగారు ఒకరు నన్ను. ఇద్దరు రాజకీయ నాయకులను గురించి. కిటుకూ లేదు బొటుకూలేదు. మనంఇప్పుడు ఏ యుగంలోవున్నాం ప్రజాస్వామ్యం నాలుగు పాదాల నడిచే యుగంలో వున్నాం మరి వారి ధ్యేయం ప్రజ అని, వారి కొసం ఏమైనా చేస్తామని ఎన్నో చెప్పారు. ప్రజలకోసం ... అన్నారు ... కొసమా ? ... మరొకరు.



CHAITRA-G-78 TEL

గోద్రెజ్ నుంచి కొత్తది

మహత్తర శక్తిగలది

# కీ

నీలిరంగు డిటర్జెంట్
ఉతికే పౌడర్—
అమోఘ చర్యతో
కాంతివంతం చేసేది

**ఖచ్చితమైన ఋజువు**
మహత్తరమైన శక్తి గల కొత్త 'కీ' బట్టలను మరింత తెల్లగా, కాంతివంతంగా ఉతుకుతుందని లేబొరేటరీలో చేసిన పరీక్షలు నిరూపించాయి ఎందుకంటే, కీలోని శక్తి లోనికి చొచ్చుకు పోయి బట్టలలోని ఎంతకీ వదలని మురికిని వదిలిస్తుంది గనక దీనిలో మహత్తర చర్యతో కాంతివంతం చేసే ప్రత్యేకమైన పదార్థం ఉందిమరి

**తాజాగా, హాయినిచ్చే పరిమళం**
మీ యింట్లోని బట్టలన్నింటినీ ఉతికేందుకు హాయిగా, పరిమళం చిందించే 'కీ' వాడండి 'కీ' వేణ్ణీళ్ళలో, చన్నీళ్ళలో కూడా యిట్టే కరుగుతుంది—సమృద్ధిగా నురుగునిస్తుంది—ఉప్పు నీళ్ళలో కూడా

**మీ బట్టలకు సురక్షితమైనది—**
**మీ చేతులపై సున్నితమైనది**
సమృద్ధియైన 'కీ' నురుగువల్ల మీ ఉతికే పని మరింత సులభం మీ చేతులపై సున్నితంగా ఉండేది. మీ బట్టలను ఏ మాత్రం దాగుల్లేకుండా శుభ్రంగా, ప్రతి ఉతుకుతో, మరింత తెల్లగా కాంతివంతంగా చేస్తుంది

*50 గ్రా, 200 గ్రా ల కార్టన్లలో, 500 గ్రా, 1 కి.గ్రా. పోలీప్యాక్ లలో దొరుకుతుంది.*




30%
బట్టల్ని మరింత తెల్లగా కాంతివంతంగా చేసే అధికమైన ఉతికే శక్తిగలది

అయినా పేరెన్నికగన్న ఇతర డిటర్జెంట్ల కన్న 30% తక్కువ ఖర్చుతో

గోద్రెజ్
ఉత్పాదన

# రాగమాలిక

శ్రీమతి
మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

*(గత సంచిక తరువాయి)*

**జరిగిన కథ – 13** నిద్రమాత్రలు వేసుకుంటేగానీ నిద్రపట్టని జీవితం మంజులది. సంవత్సరమంతా అంధకారంలో గడిపే మంజుల జీవితంలోకి వెలుగుని తెస్తారు శలవులకి ఇంటికొచ్చే సుధ, మధులు కానీ అందులోనూ అసంతృప్తే కొడుకు వస్తే కూతురో, కూతురువస్తే కొడుకో ఎవరో వొకరు తండ్రిదగ్గర కెళ్లిపోతారు. ఇద్దరూ ఎప్పుడూ కలిసిరారు. చిన్ననాటి స్నేహితుడు రామం కలసి గుర్తుపడ్తాడు మంజులని రామం భార్య రాధ బారసాల చేసుకున్న తర్వాత భార్య సుశీలని తీసుకుని చెల్లెలు మంజుల దగ్గరికి వస్తాడు రాజు. మధు అనారోగ్యం మంజులని మరింతగా కృంగదీస్తుంది రామంతో పెళ్లి కాకముందు తనకోసారి పెళ్లయిందని రాధ నోట విని ఆశ్చర్య పోతుంది మంజుల రాధ సంగతంతా తెలిసే పెళ్లి చేసుకున్నానుగానీ ఆమె కోసారి పెళ్లయిందనే విషయం నన్నామెపట్ల రాక్షసుడిలా ప్రవర్తించేలా చేసేది . అని మంజులతో చెప్తాడు రామం నీ కడుపులో బిడ్డకి తాను తండ్రి కాదన్న రామం మాటలకి మానసికంగా దెబ్బతిన్న రాధ మృత శిశువుని ప్రసవిస్తుంది నువ్వూ, నాన్న కలిస్తే చాలా బావుంటుందమ్మా అంటూ ఉత్తరం రాస్తుంది సుధ మంజులకి అమ్మా నాన్నకీ నీకూ మధ్య అసలేం జరిగింది ? యెందుకు విడిపోయారు అని అడుగుతుంది సెలవులకి యింటికొచ్చిన సుధ. తనతో కలసి బతకటానికి విముఖత చూపిన రాధని మంజుల దగ్గర దింపుతాడు రామం మంజుల సహచర్యం రాధలో మార్పు తీసుకొస్తుంది రాధకు ఆడపిల్ల పుడుతుంది తన భర్త ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె క్షయ వ్యాధితో మరణించిందని తెలిసి కలవరపడుతుంది మంజుల భర్త వుద్యోగానికి రాజీనామా యిచ్చి ఎక్కడికో వెళ్లిపోయాడని తెలిసి బాధపడ్తుంది మంజుల మధు, సుధలని చూడటానికి బయల్దేరిన మంజులకి గతం గుర్తుకొస్తుంది ఇంగ్లండు వెళ్లివచ్చిన భర్త అక్కడ 'ఆనీ' అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని తెలిసి అతని జీవితంలోంచి తప్పుకుంటుంది మంజుల

టిఫిను, భోజనం టైములు సీనియర్స్‌కీ – జూనియర్స్‌కీ వేరుగా వుంటాయి

అన్నీ వివరించి చెప్పింది సుధ ఎంతో ఆసక్తిగ విన్నాను

స్కూలు బిల్డింగ్స్ చూసి, ఆడిటోరియంలోకి దారి తీశాం అది పెద్ద హాలు రెండు రూములు మాత్రం వున్నాయి అవి రెండూ మ్యూజిక్‌కి సంబంధించిన రూములుట అక్కడ వీణలు, మృదంగాలు పెట్టి వున్నాయి తాళం వేసేసి వున్నాయి, రూములు కిటికీల్లోంచి చూశాను

ఆ హాల్లోనే జరుగుతాయిట అన్ని ప్రోగ్రాములూను మ్యూజిక్ కాన్సర్టులు, డ్రామాలు, సినిమాలు, అసెంబ్లీలు అన్నీ అక్కడేట జరిగేది కృష్ణజీ టాక్స్ కూడా అక్కడే జరుగుతాయిట ! అప్పుడు విదేశాల నుంచి కూడా చాలా మంది ఆయన టాక్స్ వినడానికి వస్తారుట !

రాత్రి జరగబోయే ఫిల్మ్ షోకి అన్నీ అరేంజ్ చేసి వున్నాయి కార్పెట్లు పరిచి వున్నాయి ప్రొజెక్టర్ అమర్చి వుంది బల్లలు, కుర్చీలు అన్నీ సర్ది వున్నాయి గోడమీద వేస్తారుట ఫిల్మ్ ఎక్కువగా ఇంగ్లీషువే తెప్పిస్తారుట అప్పుడప్పుడు యితర భాషలవి గూడా వస్తాయిట

ఆడిటోరియం చుట్టూ వున్న తోట ప్రత్యేకంగ చెప్పుకోదగ్గది పాట్స్‌లో రకరకాల క్రోటన్సు మెట్లకి అటూ యిటూ వున్న దారి కిరుపక్కలా హెడ్జ్ కట్‌చేసివుంది, మధ్యలో అటూ యిటూ మెట్ట తామర పూలతో అలరారుతోంది వెనకవైపు చాలారకాల గులాబీ చెట్లు వరసల్లో వున్నాయి. ఎన్నిరంగులో – పెద్దపెద్దవి అరచెయ్యి వెడల్పులో వున్నాయి చిన్నచిన్నవి చాలా చిన్నగా గుత్తులు గుత్తులుగా వున్నాయి అవీ ఇవీ గూడా చాలా రంగుల్లో వున్నాయి నేనెప్పుడూ చూడలేదు అన్నిరంగుల గులాబీల్ని ! నాకసలు వాటిని వదిలి కదలాలని పించలేదు

ఆడిటోరియం నించి రోడ్డుని కలుపుతూ బోగన్‌విలియా చెట్లు వున్నాయి అన్నీ విరగబూసి వున్నాయి వాటిల్లోనూ వివిధ రకాలు ! పసుపురంగు, వైలెట్, తెలుపు, ఎఱుపు, ఊదారంగు చూడడానికి యెంతో బావున్నాయి ఒకే చెట్టుకి రెండు రంగుల పూలు కూడా పూస్తున్నాయి అవి యెట్లా పూస్తాయో మరి ! విచిత్రంగా వుందది !

ఆడిటోరియం పక్కనించి పెద్ద మర్రిచెట్టుకి దారి వుంది ఆ దారిన వెళ్లాం దారి పొడుగునా ఎన్నో యూకలిప్టస్ చెట్లు ఈ గాలి చాలా మంచిదిట ఆరోగ్యానికి ఆ మర్రిచెట్టుని చూడాలని నా మనసు ఉవ్విళ్లూరుతోంది ఎన్నిసార్లో దాని గురించి విన్నాను ఫొటోల్లో చూశాను

దాన్ని సమీపిస్తూనే నా మనసు పులకరించింది ఎంత పెద్ద చెట్టు ! ఆ ఊడలు, ఆ కొమ్మలు, ఆ రెమ్మలు "మానవుడెంత చిన్నవాడు, సువిశాల మహావటవృక్షచ్ఛాయ నిలుచున్నప్పుడు !" అన్న మాట గుర్తొచ్చింది నాకు ఈ చెట్టు ఎన్నేళ్ల నుంచి వున్నదో ? దాని నీడన స్టేజి కట్టారు ఎప్పుడూ డాన్స్‌లూ అవీ యిక్కడే జరుగుతాయిట ! యెంత సహజంగా వుంది ?

"అమ్మా ! ఒకసారి యామినీ కృష్ణమూర్తి గారు యిక్కడ డాన్స్ చేశారు తెలుసా ?

"నువ్వు కూడా యిక్కడ డాన్స్ చూస్తే యెంత సంతోషిస్తావో" అంది సుధ

స్టేజి కెదురుగా చాలా రాతి బెంచీలు వున్నాయి అక్కడ బెంచీమీద కాసేపు కూచున్నాం

"అమ్మా ! అది ఋషికొండ దాని పక్కది బోడికొండ అంటారు వాటిని త్రీ సిస్టర్ అంటారు ఆ రెండూ కాక పక్కనేవున్న కొండతో కలిపి అన్నమాట"

మధు అన్నాడు

చూశానవి

అక్కణ్ణించి వున్న పక్క దారిగుండా 'డైరీ కెళ్లాం. అన్నీ ఆవులే అసలిక్కడ గేదెలేలేవు ఆవుపాలు, ఆవుపెరుగు యెంత మంచివి ? ఎంత పుణ్యం చేసుకుంటే దొరుకుతాయి ? మనవైపు యెంత డబ్బిచ్చినా "పూజలకి, పుట్టలో పాలు పొయ్యడానికికూడా దొరకవు ఆవుపాలు" అదే అన్నాను పిల్లలతోకూడా

ఆవుకి వెనకవైపునించి నమస్కారంచేస్తే చాలా మంచిదిట

చిన్నప్పుడు గొబ్బెమ్మలు పెట్టుకోడానికి ఆవుపేడకోసం మేము పడ్డ అవస్థలు గుర్తుకొచ్చాయి నవ్వుకున్నాను

ఎంతో క్లీనుగా వుంది డైరీకూడా ! ఒక్కొక్క ఆవుని వేరేగా కట్టేశారు వాటి మేతకోసం స్పెషల్‌గా 'గినీగ్రాస్' లాంటివి పెంచుతారట అవి ఎంతో ఆరోగ్యంగా వున్నాయి. అన్ని ఆవుల్నీ ఒక్కసారే చూడడానికి కన్నుల పండువగా వుంది ఎంతసేపు చూసినా తనివి తీరలేదు.

అక్కడనించి వచ్చేస్తూ అనుకున్నాను – 'ఇక్కడి వాళ్లెంత పుణ్యాత్ములు' అని

ఎస్టేటంతా తిప్పి చూపించారు పిల్లలు

మామిడి తోట స్పెషల్‌గా వుంది

కూరగాయల తోట – ఎంతో క్రమంగా ఒక పద్ధతిలో వుంది

జామ, అరటి, నిమ్మ—అన్ని రకాల తోటలూ వున్నాయి గోధుమ – బియ్యం పండిస్తారుట ముఖ్యంగా వేరుశెనగ కూడా పండిస్తారుట !

"అదిగో, అది మన్లబావి—" అన్నాడుమధు, అటు చూశాను

చాలా పెద్ద దిగుడుబావి అది నీళ్ల పాకుడు పట్టి వున్నాయి స్విమ్మింగ్ పూల్ కట్టకముందు ఇక్కడే ఈత కొట్టేవారుట ఇప్పుడు చెట్లకి వాడుతున్నారు ఈ నీళ్ల

"ఇంక వెళ్దామా సుధా! చీకటిపడుతోంది" అన్నాను వాచీ చూసుకుంటూ

"అవునమ్మా వెళ్దాం — సినిమాకెళ్లాలిగా" అన్నారిద్దరూనూ గెస్ట్ హవుస్‌కి వెళ్లకుండా సరాసరి డైనింగ్ హాల్‌కి వెళ్లాం మధు గోల పెట్టాడు తనతో తినమని!

నా కసలు ఆకలి గా లేదు రెండు శాండ్ విచెస్ మాత్రం తిన్నాను మజ్జిగ తాగాను సుధ కూడా భోంచేసే దాకా వుండి — అందరం కలిసి ఆడిటోరియంకి వెళ్లాం

సినిమా ఏమంత బాగా లేదు

నేను చాలా అలసిపోయాను

పిల్లన్ని రాత్రి నాదగ్గిరే వుంచుకోడానికి పర్మిషన్ తీసుకున్నాను

వచ్చి పడుకున్నాక వాళ్లేదో కబుర్లాడు తున్నారు

నాకు కొత్తలోకంలోకి వచ్చినట్లు, జరుగు తున్నదంతా కలలాగా వున్నట్లు అనిపించసాగింది

నిద్రాదేవి వడిలోకి జారిపోయాను

## 24

ఆదివారమే కావడం వలన సుధ—మధుకూడా లేటుగా నిద్రలేచారు

నాకు తొందరగానే మెలకువ వచ్చేసింది వాళ్లు లేచేసరికి నేను రెడీ అయిపోయాను

వాళ్లు లేచి, స్నానం అదీ చేసి వస్తామని హవుసులకి వెళ్లిపోయారు

నేను బ్రేక్‌ఫాస్ట్ రూమ్‌కే తెప్పించుకున్నాను దోసెలు చాలా బావున్నాయి కరకరలాడుతూ వున్నాయి కాఫీ కూడా బాగానే వుంది

నేను టిఫిను తిని కాసేపు పుస్తకం చదువు కుంటూ కూచున్నాను

మధు—సుధ వచ్చారింతలో

బెల్‌బాటమ్—ఫుల్‌హాండ్ షర్టులో మధు చాలా ముద్దుగా వున్నాడు

సుధ మాక్సీ వేసుకుంది దానికి ఏ డ్రస్సు అయినా అందాన్నిస్తుంది అనుకున్నాను

"అమ్మా! మా టీచర్ల ఇళ్లకి వెళ్దామా కాసేపు? తరవాత తొమ్మిదిన్నరకు 'స్విమ్మింగ్ గాలా' వుంది" అంది సుధ

బయల్దేరాం

ముందు హెడ్‌మాస్టరు గారింటికి వెళ్లాం ఎంతో మర్యాదగా మాట్లాడా రాయన ఇల్లు చక్కగా వుంది సుధ, మధుల చదువుల గురించి మాట్లాడాను ఆయన ఎంతో ఎంకరేజింగ్‌గా మాట్లాడారు

హెడ్‌మాస్టరంటే ఎంత పెద్దవాడో అను కున్నాను కానీ చాలా చిన్నాయన ఈయన ఈయన సబ్జెక్టు ఇంగ్లీషు. ఫారిన్ కూడా వెళ్లి వచ్చారుట తెలుగువాళ్లే! ఆయన భార్య కూడా ఎంతో కలుపుగోలుగా వుంది వద్దన్నకొద్దీ కాఫీ ఇచ్చింది ఆవిడ రచయిత్రి కూడాట! వాళ్ల కిద్దరు పిల్లలు ముచ్చటగా వుంది వాళ్లసంసారం. కొంచెంసేపు కూర్చుని లేచాం మేము

ఇంకా ఒకళ్లిద్దరిళ్లకి వెళ్లాం అంతలో స్విమ్మింగ్‌కి టైమయిందని లేచారు పిల్లలు

పిల్లలు వెళ్లి స్విమ్మింగ్ డ్రస్సులు తెచ్చు కున్నారు స్విమ్మింగ్ పూల్‌కి వెళ్లే దారంతా చాలా చింతచెట్లు వున్నాయి

"అమ్మా! టెన్నిస్ కోర్టు ఇదే! అదిగో అది క్రికెట్ ఫీల్డు" అరిచాడు మధు

వాడూ టెన్నిస్, క్రికెట్ నేర్చుకుంటున్నాడు అందుకే అంత ఉత్సాహం వాడికి

"అదిగో అది బాయిస్ హాస్టల్ — ఇది టైలరింగ్ షాప్" చూపించింది సుధ

"ఇది ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సెక్షన్ — మేము బాటిక్ చేసేది ఇక్కడే—" అన్నాడు మధు

"అమ్మా చూశావా — స్కూలు గంట —" అన్నాడు మధు, చెట్టుకి కట్టేవున్న గంటను చూపిస్తూ

అక్కడక్కడ క్లాసు రూములో బెంచీల లాగా — చెట్లకింద కొన్ని రాతి బెంచీలు వేసి వున్నాయి అప్పుడప్పుడూ అవుట్‌సైడ్ క్లాసులు తీసుకుంటారట — అక్కడ

"ఎంత బావుందీ వూరు—" అనుకున్నాను



కానీ — ఎంత తిరుగుతున్నా — ఎంత పిల్లల ఉత్సాహంలో పాలుపంచుకుంటున్నా — ఆయన గురించి దిగులు ముల్లులా కలుక్కు మంటూనే వుంది

ఏ దేవుడన్నా కనికరించి ఆయన్ని నా ముందు నిలప గూడదూ? ఆయన జాడైనా తెలప గూడదూ? నా ఆలోచనకి నేనే నవ్వుకున్నాను

గొల్లున గోల వినిపించింది స్విమ్మింగ్‌పూల్ నించే కాబోలు

పిల్లలు ఉత్సాహంగా పరిగెత్తారు నేనూ తొందరగా నడిచి వాళ్లని చేరుకున్నాను రంగు రంగుల కాగితాలు తోరణాలుగా కట్టారు 'వెల్ కమ్' బోర్డు పెట్టారు

స్కూలంతా అక్కడే వుంది—కళకళ—గలగల!

స్విమ్మింగ్ పూల్ చాలా బావుంది నిండా నీళ్లున్నాయి. ఒకవైపు సిమెంటు బెంచీలున్నాయి కొన్ని కుర్చీలు గూడా వేశారు నాకో కుర్చీ ఖాళీ చేసి ఇచ్చారు. 'వాటర్ పోలో గేమ్' ఆడుతున్నారు సీనియర్ బాయిస్ అందరికీ ఉత్సాహమే ఒకటే చప్పట్లు పక్కనున్న మా అందరిమీదా — నీటి బిందువులు పడుతున్నాయి

గేమ్ అయిపోయినట్లుంది.

'షిప్ రెక్'ట — అందరూ దూకారు నీళ్లల్లోకి — పిల్లలు పెద్దలూ అంతా! మధు, సుధ కూడా దిగారు నీళ్లల్లోకి

అంతా అయ్యేటప్పటికి పదకొండున్నర అయింది స్విమ్మింగ్ పూల్ పక్కనే కొబ్బరి తోట వుంది. అది చూస్తూ నించున్నాను

మధు — సుధ బట్టలు వేసుకుని వచ్చారు "అమ్మా! నువ్వు డైనింగ్ హాల్ దగ్గిరుండు

మేం ఇప్పుడే వస్తాం—'' అంటూ హాస్టల్‌కి పరుగెత్తారు

నేను నడుస్తున్నాను — పరధ్యానంగా

నా వెనకే వస్తున్నారు—లేడీ టీచర్లు వాళ్ళు ఛలోక్తులు విసురుకుంటూ — నవ్వుకుంటూ నడుస్తున్నారు

వాళ్ళని చూస్తుంటే నాక్కూడా సరదా వేసింది నేను **కూడా ఆ జాబ్** వదిలేసి— ఇక్కడ టీచర్‌గా **జాయిన్** అవుతే — అనిపించింది ఈ పరిసర ప్రాంతాలు, ఈ వాతావరణం ప్రకృతి సౌందర్యం — నాలాంటి దాని కెంతో సరిపోతాయి పిల్లలకీ దగ్గరగా వుండచ్చు ఏముంది — ఆ సిటీ లైఫ్‌లో ? రణగొణ ధ్వనీ — చికాకూ ఒకళ్ళని చూసి—ఒకళ్ళకి ఈర్ష్య—అసూయ ! ఇక్కడయితే నా ఒంటరితనం సమస్య తీరుతుంది ఈ చెట్లూ, కొండలూ చూస్తూ నా బాధలన్నీ మర్చిపోవచ్చు ఒకసారి హెడ్‌మాస్టరుగారిని అడిగితేనో ? అనుకున్నాను,

కృష్ణజీ టాక్స్‌ని ప్రతి సంవత్సరం వినచ్చు ఆయన పుస్తకాలన్నీ దాదాపు చదివాను ఎంతటి 'మహా మనీషి' ఆయన !

మాట్లాడుతూ — మాట్లాడుతూనే పరధ్యానంలో పడే నన్ను చూస్తే పిల్లలకి ఎగతాళి !

డైనింగ్ హాల్ బయట వున్న బెంచీ మీద **కూర్చున్నాను** అక్కడ లాన్‌లో పిల్లలు ఆడుతున్నారు మధు—సుధ వచ్చారు బెల్ కావడంతో మధు వెళ్ళి ఫోంచేసి వచ్చాడు

సుధ క్లాసు పిల్లలంతా నా చుట్టూ చేరారు ఏవేవో మాట్లాడుకుంటున్నాం

టీచర్లూ వచ్చారు సీనియర్ బెల్లు కూడా అయింది గలగల్లాడుతూ పిల్లలంతా డైనింగ్ హాల్లోకి జొరబడ్డారు అందరూ లోపలి కెళ్ళాక నేనూ—సుధా కూడా లోపలికి నడిచాం.

ఒక మూలగా వున్న టేబిల్ దగ్గిర కూచున్నాను నేను సుధ కంచంలో అన్నీ వడ్డించి తేవడానికి వెళ్ళింది

నేను పరధ్యానంగా కూచుని వున్నాను అంతలో — ముందరి తలుపు గుండా వస్తున్న హెడ్‌మాస్టర్లు గారిని చూశాను ఆయన్ని ఈ సంగతిఅడగాలి-మరోసారి గుర్తుచేసుకుంటున్నాను

ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను !

హఠాత్తుగా భూమి కుచించుకుపోతోంది ! ఆ వచ్చేది ... హెడ్‌మాస్టరుగారి పక్కన. ఉన్నది... ఎవరు ? .. ?... ..?

ఆయనే ! !

నా గుండె దడ దడ లాడింది !

ఒళ్ళు గజ గజ వణికిపోసాగింది !

ఆపుకోలేనంత ఆనందం కలిగింది

ఆయన — ఆయన బతికే వున్నారు !

అవును ఆయనే !

ముమ్మాటికీలా ఆయనే !

కల కాదు — నిజమే !

భ్రమ కాదు — కానే కాదు !

నా కళ్ళు నన్ను మోసం చేస్తున్నాయా ?

అమితమైన దుఃఖం వచ్చింది

## రా గ వ్రా లి క

మెదడు చైతన్యాన్ని కోల్పోయింది

చెవుల్లో సముద్రపు హోరు !

వళ్ళంతా చెమటలు !

ఒకేసారి ఆశ్చర్యం — ఆనందం — దుఃఖం — ఆవేశం — ఉద్రేకం — కోపం — సంతోషం — ఏమిటో — ఏమిటేమిటో కలిగాయి

నేనెక్కడున్నానో — ఏం చేస్తున్నానో అది ఏ **వూరో** ఏవీ తెలీకుండాపోయాయి.

**అంతలోనే** వాళ్ళు దగ్గిరగా వచ్చేశారు

నన్ను నేను సంబాళించుకోడానికి ప్రయత్నిస్తున్నాను సుధ ప్లేటు టేబిల్‌మీద ఎత్తి పడేసినంత పనిచేసింది

''నాన్నా !'' పెద్దగా కేక పెట్టింది ఒకేసారి ఆ పిలుపుకి నేనూ ఉలిక్కిపడి — చైతన్యంలోకి వచ్చాను

డైనింగ్ హాల్లో అంతా మా వైపే చూస్తున్నారు నాకే సిగ్గు కలిగింది

మధు తండ్రి చెయ్యి పట్టుకునే వున్నాడు

వాడ్ని పట్టుకునే నడుస్తున్నారాయన !



సుధ కేక విని ఆయన— ''తల్లీ సుధా—'' అంటూ దాన్ని దగ్గిరగా తీసుకున్నారు

నన్ను చూసిన ఆయన మొహం వెలిగింది— సంతోషంతో—

నేనింకా మామూలు మనిషిని కాలేదు కుర్చీకి అతుక్కుపోయే వున్నాను.

ఆ కంగారులో నమస్కారం చేసిన హెడ్ మాస్టరుగారికి తిరిగి చేతులు కూడా జోడించలేదు

గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయాను అసలు నామెదడు ఇక్కడ వుంటేగా ?

నేనా స్థితిలో వుండగానే— ఆయన— పిల్లలు ఆ బల్ల చుట్టూతా కూచున్నారు

వడ్డన జరిగిపోతోంది

''తినమ్మా—'' అంది సుధ

''ఆఁ ?'' అన్నాను అర్థంకానట్టు నిజంగానే అర్థంకాలేదు నాకు

నాగొంతులో ఏదో అడ్డుపడ్డట్టుగా వుంది అక్కడేవున్న హెడ్ మాస్టారు— సుధని పక్కకి పిల్చి ఏదో చెప్పారు

అంతే— సుధ ఇంకేమీ మాట్లాడలేదు **మూడు** నిమిషాల్లో భోజనం పూర్తిచేసేసిందది నేను కంచంలో చెయ్యి పెట్టుకుని — వెర్రిదానిలా చూస్తూనే వున్నాను

''అమ్మా ?'' అంది సుధ — నా మొహంలో మొహంపెట్టి

''ఆఁ ?'' అన్నాను **అట్లాగే** చూస్తూ !

''మనం గెస్ట్‌హవుస్‌కి వెళ్దామా ?''

లేచాను నేను

ఇద్దరం బయటికొచ్చాం

గెస్ట్‌హవుస్‌కి ఎట్లా చేరానో నాకే తెలీదు **రూములో** మంచంమీద వాలిపోయాను వెంటనే **ఆపుకోలేనంత** దుఃఖం వచ్చేసింది

**ఆపుకోలేదు** నేను

వెక్కి వెక్కి ఏడిచాను

ఇన్నేళ్ల నా దుఃఖమంతా — నా దిగులంతా — నా మనక్షోభ అంతా—అశ్రుధారలై ప్రవహించింది హృదయభారమంతా తీరి — మనసు తేలికపడేదాకా ఏడుస్తూనేవున్నాను

సుధ నన్నేమీ పలకరించలేదు

అక్కణ్నించి కదల్లేదుకూడా !

నిర్లిప్తంగా నన్ను చూస్తూ వుండిపోయింది

నన్ను ఓదార్చీ ప్రయోజనం లేదని అట్లాగే చూస్తూ వుండిపోయింది

అట్లా ఎంతసేపు గడిచిందో ?

తరవాత లేచి బాత్‌రూములో కెళ్ళి **ముఖం** కడుక్కొని వచ్చాను

అంతసేపూ చూస్తూ కూచున్న సుధ - ''అమ్మా — కాఫీ తెప్పిస్తున్నాను తాగుతావా ?'' అనడిగింది.

నేను తలూపాను అంతలోనే కాఫీ తెచ్చాడా **అబ్బాయి**

కాఫీ కప్పులో పోసి యిచ్చింది

''నువ్వూ తాగు తల్లీ !'' అన్నాను

అంతసేపటికి నేను మాట్లాడినందుకు సుధ ఎంతో సంతోషించింది సంతోషంగా నవ్వింది

**ఆప్యాయంగా** దగ్గిరికి తీసుకున్నాను సుధని ''భయపడింది కాబోలు, పిచ్చిపిల్ల !'' అనుకున్నాను **అంతలోనే** సందేహం వచ్చింది -- వాళ్ళ నాన్న **ఉన్నారా** — వెళ్ళిపోయారా — అని !

నా సందేహాన్ని నివృత్తిచేస్తూ మధు పరిగెత్తుకు వచ్చాడు

''అక్కా — అమ్మ కెట్లావుంది ? నాన్న **అడుగుతున్నారు** !''

నా గుండె జల్లుమంది !

సంతోషం కలిగింది నాకు.

నా క్షేమ సమాచారాలు — ఆయన కనుక్కొంటున్నారన్నమాట !

చెప్పి రావడానికి తండ్రి దగ్గిరికి **తనే** వెళ్ళింది సుధ వెనకే మధు వెళ్ళాడు

కాఫీ తాగాక **పూర్తిగా** స్థిమితం చిక్కింది నాకు కానీ — నీరసంగా వుంది

మళ్ళీ ఆలోచనలు ప్రారంభం **అయ్యాయి** అయితే ఈయన యీ గెస్ట్‌హవుస్‌లోనే వున్నారన్నమాట ! అసలెందుకు వచ్చినట్లు ? పిల్లల్ని చూసి పోదామనా ? ఇన్నాళ్లూ... ? చూడకుండా నే

వున్నారుగా ? ఉండగలిగారుగా ? ఇన్నాళ్లూ అసలెక్కడ వున్నారో ?

ఆయన వచ్చింది పిల్లలకోసమే ! నాకోసం కాదు నాకోసమయితే హైద్రాబాదే వచ్చేవారుగా ? నన్ను విడిచి ఇన్నేళ్లు వున్నా లేని దిగులు, ఆయన ప్రియభార్య చనిపోగానే వచ్చింది

ఆయనకి జీవితంమీదే విరక్తి కలిగింది ! అందుకేగా దేశాంతరాలు — కనబడని తీరాలకి వెళ్లారు ! పిల్లలకోసమైనా యిప్పుడు నాదగ్గిరికి రారూ ? వస్తే ? ?

పిల్లలకోసమైనా మేము ఒకచోట ఉండద్దూ ? నా అంతట నేను ఆయన దగ్గిరికి వెళ్లటమా ? ఆయనే వచ్చి అడిగితే ... ? అప్పుడు ... అప్పుడు ...

అంతలో నా అంతరాత్మ హెచ్చరించింది ఇది సువర్ణావకాశం చేజారిపోతే మళ్లీ రాదు ! వినియోగించుకో ఇన్నాళ్లూ ఏమయ్యారోనని దిగులుపడ్డావే ? కనబడంగానే మళ్లీ వెనకాడతావేం ?

అవును అవును ఇది అవకాశమే ఆవిడకూడా లేదు నేను ఆయనకి ఈ సమయం లోనే దగ్గిర కావాలి

కానీ . కానీ .. నన్ను నిర్లక్ష్యం చేసిన ఆయన దగ్గిరికి నా అంతట నెనె ఎట్లా వెళ్లను ?

భగవంతుడా ! నా అభిమానం దెబ్బతిన కుండా ఆయనే నాకు చేరువ కావాలి ఈసారి కూడా ఆయన నాకు దూరమైతే నేనింక బతకలేను దీనికి ఏదో ఒక దారి చూపు తండ్రీ ! మనసులోనే ప్రార్థించుకున్నాను

* * *

సాయంత్ర మయింది నా ఆలోచనల్లో నేనున్నాను

సుధ వచ్చింది మధ్యాహ్నం వెళ్లిన సుధ మళ్లీ యిప్పుడే రావడం పువ్వులాగా స్వచ్ఛంగా తయారై వచ్చింది

''అమ్మా ! యిప్పుడెట్లా వుంది ?''

నా పక్కన కూచుంది

''నేను బాగానే వున్నాను'' అన్నాను

''కాసేపు చల్లగాలికి అట్లా తిరిగివద్దాం వస్తావా ?''

''సరే'' అని లేచాను

''ఒక్కమాట'' అంది తటపటాయిస్తూ

''ఏం ?''

''ఏం లేదు నీకు కోపంరాదంటే చెప్తా !''

ఆశ్చర్యంగా చూశాను

''నాన్న నాన్న కూడా వస్తానన్నారు.''

''మీరు వెళ్లండి నాకు అలసటగా వుంది''

''ఉహూం ! నువ్వు కూడా వస్తేనే మేం వెళ్లేది !''

నేనేం మాట్లాడలేదు

''ఏమ్మా, మాకు మాత్రం సరదాలుండవా ? అమ్మా నాన్నలతో కలిసి 'వాక్'కి వెళ్లాలనుకోవడం మా తప్పా ?'' నన్ను పరిశీలనగాచూస్తూ అడిగింది

అది తప్పెందుకవుతుంది ? అంత సూటిగా అడిగితే నేనేం జవాబు చెప్పను ?

''తప్పొప్పుల సంగతెందుకు ? నాకు యెక్కడికీ కదలాలనిలేదు నిన్నల్లా తిరిగివచ్చాంగా చాలదూ ?''

''నిన్న వేరు — ఇవ్వాళ నువ్వు రావాల్సిందే'' నేను తగ్గుతున్నట్టు కనిపెట్టిన సుధ పట్టుబట్టింది

అగి పట్టుపట్టిందంటే వదలదు జరిగి తీరాల్సిందే అనుకున్నది ! ఏం చెయ్యను ? మార్గమేది ?

''సరే, పదవే'' విసుగ్గా అన్నాను

హుషారుగా లేచింది సుధ నా సూట్‌కేస్ దగ్గిరికి పరిగెత్తింది చీరలన్నీ తిప్పించి మళ్లించి చూసింది చివరికి ఒక చీర తీసి బయటపెట్టింది వైలెట్ కలర్ పట్టుచీరది

''అమ్మా ! ఇప్పుడు వైలెట్ కలర్ ఫాషన్ తెలుసా ?'' తల తిప్పి నావైపు చూస్తూ అంది

సుధ మనసులో ఏముంది యిప్పుడు ?''

నేను అట్లాగే దాన్ని చూస్తూ నిలబడ్డాను

''తొందరగా రా అమ్మా !'' గునుస్తూ అంది.

అన్యమనస్కంగానే రెడీ అయ్యాను

ఆయనతో వాక్‌కి ఇన్నేళ్లకి ! మనసు చిత్రమైన పరిస్థితిలో వుంది అదోరకమయిన పులకరింత — గగుర్పాటు ! భయం — ఆరాటం ! కుతూహలం — సంకోచం ! నిర్లిప్తత—నిర్వేదం !

గెస్ట్‌హవుస్ బయటికొచ్చాం సుధా, నేనూ ! అల్లంతదూరంలో మధు, వాళ్ల నాన్న నిలబడి వున్నారు

నాకు అడుగులు తడబడ్డాయి. నడక సరిగ్గా కుదరలేదు. తల వంచుకుని అట్లాగే నడుస్తున్నాను వెళ్లి వాళ్లని కలుసుకున్నాం

వణుకుతోంది శరీరం

చూడకూడదనుకుంటూనే కళ్లెత్తి ఆయన వంక చూశాను

నన్నే గుచ్చి గుచ్చి చూస్తున్నారాయన

వెంటనే కళ్ళు దించేశాను నేను

ఆయన కళ్ళల్లో ఈసారి నవ్వు స్పష్టంగా కనిపించింది

నేను సిగ్గుతో ముడుచుకుపోయాను ఎన్నేళ్ల కిందటి అనుభూతి యిది ! ఆయన యెంత చిక్కిపోయారు ! కళ్లు లోతుకుపోయి దీనంగా వున్నాయి ! జుట్టు అక్కడక్కడా తెల్లబడింది ! ఆయన ఆదరణ, ఆప్యాయతలకోసం పరితపిస్తున్నట్లుంది !

ఆయనమీద జాలి ముంచుకొచ్చింది పాపం ! ఒంటరిగా ఇన్నాళ్లూ ఎంత బాధ అనుభవించారో ? ఆ వంటరితనాన్ని పోగొట్టే బాధ్యత నాది కాదూ ? యింకా ఆయన్ని బాధపెట్టడం ధర్మమేనా ?

''అమ్మా ! యిటు'' మధు అన్నాడు

''ఇదేమిట్రా ? ఇటెటు ?'' వాళ్ల నాన్న అన్నారు

''అస్తాచల్‌కి'' అన్నాడు మధు


''అమ్మ చూడలేదుగా ?'' సుధ

కొండమీదికి ఎక్కాం మధ్యలో ఇసుక వుంది. అక్కడే కూచుని పిల్లలంతా ప్రతి సాయంత్రం సూర్యాస్తమయం చూస్తారుట ! ఆచోటు చాలా బావుంది అక్కణ్ణించి కొండలు యెంతో అందంగా కనబడుతున్నాయి సూర్యుడు అస్తమించబోతున్నాడు ఆ దృశ్యాన్ని చూస్తూ నిశ్శబ్దంగా కూచున్నాం అందరం ఎంత సుందర దృశ్యం ! కొండలచాటుకి వెళ్లిపోతున్న సూర్యుడు, తల్లి ఒళ్లోని పసిపాపలాగా వున్నాడు !

నిమిషాలు గడిచాయి

సుధ నెమ్మదిగా అంది — ''ఎన్నాళ్లకి మా కోరిక తీరింది ! మాకివ్వాళ చాలా సంతోషంగా వుంది ! యింతకంటే మాకింకేమీ అక్కరలేదమ్మా ! అమ్మా నాన్నలతో కలిసి గడపాలన్నదే మా కోరిక కనీసం కాసేపన్నా !''

అప్రయత్నంగా మేమిద్దరం ముఖముఖాలు చూసుకున్నాం ఇద్దరం తప్పు చేసినట్లు తలలు వంచుకున్నాం



# ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

కబీర్ — అనంతపురం

సహజ వాతావరణాన్ని కలుషితంచేసే మీ లేడీ రైటర్స్ కాస్త రాయడం తగ్గిస్తే మాలాంటి వాళ్లు కాస్త గాలి పీల్చుకునేది

★ మంచిది కబీర్గూ! వడ్డెర చండీదాసులూ, లత బహుచెరలూ పైడిపాటివారి మగదిక్కులూ జొన్నలగడ్డ లలిత విష్ణుమాయలూ, ఇంకానేకానేక మగాడ రచయితల పచ్చి నవలలు చాలా సహజత్వం వుట్టిపడి స్వచ్ఛమైన పైరుగాలిలా వుంటున్నాయి కాబోలు మీకు!

ఎస్ ఆర్ సి — తల్లాడ

నీ ఆనతి లేకున్నచో విడలేను వూపిరికూడ! అని ఓ అమ్మాయి అన్నట్టు రాశారు మీవారు. మీర్గూ అంతేనా?

★ బాగుంది వరస! అది హీరోయిన్ — హీరోతో అంటున్న మాట — పాట!! నిర్మాతకి లక్షలూ, నటీనటులకి వేలకివేలూ రచయితకి వందలకి వందలూ విలువచేసే మాట పెళ్లాల కెలా వర్తిస్తుందండీ మీ పిచ్చిగాని

బి ఏ ఆర్ కె — ధవిళేశ్వరం

స్త్రీకి సమాన హక్కు లిచ్చారు కదా తల్లి తండ్రులు కుమారునితో సమానంగా కుమార్తెకు కూడా వాటా యివ్వడానికి ఎందుకు వెనుకాడుతారు?

★ తరతరాల అలవాటు ఎంత కర్చైనా పెట్టి ఆడపిల్లకి పెళ్లి చేస్తారేగాని ఆస్థి సమానంగా పంచడానికి — వెనుకాడుతారు — కూతురు తన భాగం పైకి తీసుకుపోతుందని!! అంతేగాని. కోడలు తెస్తుందన్న జ్ఞానం లేదు అయినా ఆస్థి పాస్తులకీ — పిల్లలని — సమానంగా చూడడానికీ సంబంధం ఏమిటి? కాలంతోపాటు దృక్పథం మార్చుకుని పిల్లలంతా ఒకటే ఆడా మగా ఏమిటి కన్నవారికి — అని ఆలోచించడం— మొదలుపెట్టాలి పెద్దలు.

ప్రసాద్ - తొగరం

ఆహో ఏమి ఆ ప్రశ్నావళి ప్రతిభ అందరి చతురత మా మనస్సున కెంత ఆహ్లాదపరచు చున్నది హితుడా వెంటనే పోయి రామలక్ష్మిని సర్వ రాజ లాంఛనాలతో సత్కరింపుము...

★ బాబోయ్! తొగరం నరకంలో వుందా!?

వి ఎన్. ఆర్ — బాపట్ల

స్త్రీబుద్ధి ప్రళయాంతకం అంటారెందుకని?

★ ఓర్చినకొద్దీ ఓర్చి విరుచుకుపడుతుందని కబోలు (ఓర్చుకొంటే మరీ లోకువ చేయడం సన్నాసిగా కట్టేయడం అన్యాయం కదా?!)

ఆనారా — ఖర్గపూరు

వుట్టి జీవించడం, జీవించి చావడంవల్ల ప్రయోజనం ఏమిటి?

★ ప్రపంచంలో వెరైటీకోసం. చూడండి, చావు పుట్టుకలు విషచక్ర భ్రమణాలు అవలా సాగుతూనే వుంటాయి పుట్టడం చావడం ఎంత సహజమో — పుట్టినప్పుడు సంతోషించడం చచ్చినప్పుడు విచారించడంకూడా అంతే—సహజం

వి పి ఆర్ — సికింద్రాబాదు

దురదృష్టం వెన్నంటి చంపుతుంటే?

★ చూడండి, దురదృష్టం కునుకు తీస్తున్నప్పుడు పడీచప్పుడు చేయకుండా నడవాలి తెలివైనవాడు అంతేగాని — దాన్ని నిద్ర లేపి తిట్టుకుంటూ సాగకూడదు

ఆర్ ఎస్ ఎస్ — బళ్లారి

మీరు స్త్రీ జాతిని యెంత ఉన్నతస్థితికి తేవడానికి ప్రయత్నించినా లాభంలేదండి అంతా శ్రమ..

★ చిత్తం మీలాంటి కళ్లున్న కబోదు లున్నంతకాలం — స్త్రీజాతి సాధిస్తున్న ఉన్నతి కనబడదు మీలాంటివాళ్లే — బలుపుని వాపు అనుకుంటారు!

ఎల్ వి ఎస్ — గూడూరు

జైళ్లలో వున్నప్పుడు జనతా ప్రభుత్వంవారు స్వాతంత్ర్యాన్ని గురించి అరిచారు అధికారంలోకి వచ్చాక వారు పాత ప్రభుత్వ విధానాలను అనుస రిస్తున్నారు

★ ఎవరేనా అంతే — అధికారం — విక్రమార్కుని గద్దె లాంటిది ఎక్కేదాకా ఒక బాధ ఎక్కాక ఇంకో బాధ.

---

# రాగమాలిక

"అమ్మా! నేనొక్కమాట అడగుతాను జవాబు చెప్తావా?"

ఆశ్చర్యంగా చూస్తున్నాను దానికేసి ఏమిటి దీని మాటలు? మేము యీ ఈడప్పుడు ఎట్లా వుండేవాళ్లం? ఇదేమిటి వయసుకు మించిన మాటలు మాట్లాడుతోంది?

"మేను కూడా అందరి పిల్లలలాగే పెరిగి వుంటే నేనీ మాటలు మాట్లాడి వుండేదాన్ని కాదేమో? కానీ-- అమ్మా. పరిస్థితులే నాకివన్నీ నేర్పాయి—"

నా ఆలోచనలు కనిపెట్టినట్లుగా అంది సుధ

మానసికంగా ఇంత ఎదిగిన పిల్లకి నేనేం సమాధానం చెప్పగలను? దీంతో అసలేం మాట్లాడ గలను?

"చెప్పమ్మా— నేను అడిగిన దానికి జవాబు చెప్తావా?"

"ఏమిటో— అడుగు—" అన్నాను నేను— దాని మనసులో ఏముందో అదేం అడగబోతోందో చూచాయిగా అర్థమయింది నాకు

"ఇప్పుడు — ఇప్పుడు మనందరం కలిసి — ఒక చోటే ఉండడానికి నీకేమిటి అభ్యంతరం?"

'ఆప్రశ్న మీనాన్నని అడిగావా'— అనబోయాను కానీ— నానోటినించి వేరేమాట వచ్చింది.

"నేను పడ్డ బాధ ఎంతో— చిత్రవధ ఏ పాటిదో తెలిస్తే - ఏమిటి అభ్యంతరమో నీకే తెలుస్తుంది"

"నిజమే నమ్మా— నువ్వు చాలా బాధపడ్డావు కాదనలేదు కానీ— ఇప్పుడయినా కనీసం— ఆబాధ తీరే ప్రయత్నం చేసుకోకూడదా?"

"... ."

"చెప్పమ్మా! యిప్పుడా అవకాశం వచ్చింది కాబట్టి అడుగుతున్నాను మనందరం కలిసివుంటే యెంత బావుంటుందమ్మా! చెప్పమ్మా! మాకోసం. ఎవాకోసమయినా నువ్వు అవునమ్మా!"

నేనట్లాగే చూస్తున్నాను "సెలవులకు వచ్చినప్పుడు మధు ఒకచోట, నేను ఒకచోట వుండడం మాకెంత బాధగా వుండేదో ఎంత బోరుకొట్టేదో నీకేం తెలుసు? అసలట్లా యిద్దరం చెరోచోటుకి వెళ్లడమే ఏదోగా వుండేది మీ యిద్దరిమీదా ఒక్కొక్కప్పుడు చాలా కోపం వచ్చేది నాకు ఇక్కడ మేమిద్దరం యెప్పుడో కలిసేది. ఇంటిదగ్గిర కూడా కలిసి వుండడానికి లేదు నాన్న దగ్గిర వుంటే అమ్మ వుండదు అమ్మ దగ్గిరుంటే నాన్న వుండరు. మాకేమో యిద్దర్గూ కావాలి

నా ఫ్రెండ్స్ అందరూ వాళ్ల అమ్మా నాన్నలతో హాపీగా గడుపుతారు వాళ్లవన్నీ చెప్తుంటే నాకేదో ఈర్ష్యగా, ఏమిటోగా వుండేది ఆ భావం నేను నీకు విడమర్చి చెప్పలేను

మొన్న మధు వాళ్ల క్లాస్‌మేట్ ఒకబ్బాయి పుట్టినరోజు జరిగింది వాళ్ల అమ్మా నాన్న యిద్దరూ వచ్చి యిక్కడే ఈ గెస్ట్‌హవుస్‌లోనే పార్టీ చేశారు. ఎంత బాగా చేశారో! దానికి మధు కూడా వెళ్లాడు ఆ తరవాతరోజే మధు పుట్టినరోజు ఆరోజు వీడు నా దగ్గిరికి వచ్చి — 'అక్కా! నా బర్త్‌డే కూడా అట్లా చేసుకుంటే యెంతో బావుంటుంగి కదే?' అన్నాడు నిజంగా అప్పుడు నాకు ఏడుపు వచ్చింది ఏమ్మా, మాకేం తక్కువయిందని మేము యివన్నీ లేకుండా వుండాలి? ఇట్లా ఎందుకుండాలి? చెప్పమ్మా!

మన కుటుంబం సంగతి ఇక్కడ చాలామందికి తెలుసు వాళ్ళంతా మమ్మల్ని సానుభూతిగా అదోరకంగా చూస్తుంటే భరించడం యెంత బాధో మీకేం తెలుసు?

ఇప్పుడుకూడా చూడు! గెస్ట్‌హవుస్‌లో మీ యిద్దరూ వేరువేరుగా రావడం, వేరు వేరు ర్గూముల్లో వుండడం, అంతా అందరికీ విడ్డూరంగా వుంది అది చూసి నాకెంతో చిన్నతనంగా వుంది

ఇవన్నీ చెప్పి మిమ్మల్ని బాధపెట్టాలని నా ఉద్దేశం కాదు కానీ, మీరు మావైపునుంచి కూడా ఆలోచించండి! మేమిద్దరం '.ఇప్పుడు మిమ్మల్ని అడిగేది యిదొక్కటే మాకోసమయినా మీ యిద్దరూ కలవాలి!

తల్లిదండ్రుల దగ్గిర వాళ్ల ప్రేమ, ఆప్యాయతలో పెరిగిన పిల్లలు మానసికంగా ఆరోగ్యవంతులు అని ఎక్కడో చదివాను నేను"

శిలాప్రతిమలలాగా కూర్చుండిపోయాం మేమిద్దరమూకూడా!

[ ఇంకా వుంది ]

# సినిమా విశేషాలు

***హీరో కృష్ణ చిత్రాలు ఎన్ని?***

1978లో ఒక్క రోజు కూడా "వేస్టు" లేని డైరీ కృష్ణగారిది. వచ్చే సంవత్సరంలో ఆయన తేదీలను యిప్పుడే తీసుకునే ప్రయత్నంలో, కొందరు నిర్మాతలు వున్నారు

ఈ సంవత్సరంలో విడుదలైన కృష్ణగారి చిత్రాలు "ఇంద్రధనుస్సు పట్నవాసం అన్నదమ్ముల సవాల్" ఆర్థికంగా విజయాన్ని చవిచూశాయి రాబోయే "ఏజెంట్ గోపీ ... చెప్పింది చేస్తా .. ముగ్గురు ముగ్గురే ... దొంగల దోపిడీ" చిత్రాలు మాస్‌ను ఆకర్షించే పటుత్వం వున్నవిగా ప్రేక్షకులు వూహిస్తున్నారు

కృష్ణగారికి రాబోయే రోజులు ఉత్సాహజనితంగా, ఆనందభరితంగా వుండగలవని చెప్పడానికి బలీయమైన కారణం వుంది.

"సత్యచిత్ర, త్రిమూర్తి ప్రొడక్షన్స్, మారుతీ కంబైన్స్, సురేంద్ర ఆర్ట్ పిక్చర్స్, విష్ణుప్రియ ఆర్ట్ పిక్చర్స్, శ్రీ చిత్ర"కు కృష్ణ కాల్‌షీట్లు యిచ్చారు

***అక్కనేనిక అయనేనాటి***

శ్రీ నాగేశ్వరరావు ఏం చేసినా, "అద్వితీయం .. అద్భుతం" అంటారు, అందరూ

ఫిబ్రవరి 27న తను తొంభై రోజులలో నిర్మించిన "అన్నపూర్ణా స్టుడియో"ను "నాకలోకం"గా అలంకరించారు


ఆ రోజు, ఆయన ప్రథమ పుత్రుడు చిరంజీవి వెంకట నారాయణ రావుకు, సౌభాగ్యవతి జ్యోత్స్నకు మాంగల్య బలం ఏర్పడిన మంచి రోజు.

శ్రీ అక్కినేని... అన్నపూర్ణా నాగేశ్వరరావుగారు పెండ్లికి విచ్చేసిన వేలమంది ఆత్మీయ బంధుమిత్ర పరివారాన్ని స్వయంగా, పంకరించి యిచ్చిన ఆతిథ్య మర్యాదల్ని ఎవ్వరూ మరువలేరు.

కుమారుడి పెండ్లికి స్వర్గలోకాన్ని సృష్టించారు శ్రీ అక్కినేని అని అందరూ అన్నారు ఆదే "అక్కినేనిగారి స్పెషాలిటీ" అన్నారు మరికొందరు.



"బొమ్మరిల్లు"లో మాధవి



# సినిమా విశేషాలు



'విచిత్ర జీవితం'లో
అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ

**శ్రీధర్ చిత్రంలో కృష్ణ**

"పెళ్లికానుక... మనసే మందిరం" చిత్రాల దర్శకుడు శ్రీధర్‌గారు, జూన్ నుంచి శ్రీ కృష్ణ కథానాయకుడుగా నటిస్తున్న స్కోప్ వర్ణ చిత్రానికి దర్శకుడుగా ఎంపిక అయినట్టు, శ్రీ చిత్ర ప్రచార శాఖాధికారి వెల్లడించారు. శ్రీ కప్పయ్య నిర్మాతగా "వయసు పిలిచింది" వర్ణచిత్రం పూర్తయినట్టు, తెలిసింది.

తెలుగు... తమిళ భాషలలో నిర్మితమైన "వయసు పిలిచింది" వర్ణచిత్రంలో కమలహాసన్, శ్రీప్రియ, జయచిత్ర, నిర్మల ముఖ్య పాత్రలను పోషించారు.

'గమ్మత్తు గూఢచారులు'లో రాజీ



"పెళ్లికానుక" వంటి ఉత్తమశ్రేణి చిత్రంగా "వయసు పిలిచింది" చిత్రం వున్నట్టు వార్త.

**ప్రముఖ సంస్థల్లో జయసుధ**

ఒక గ్లామరు పాత్ర యిచ్చినా, ఒక విషాద వేషం యిచ్చినా, ఒక చిలిపిపిల్ల క్యారెక్టరు అప్పగించినా, సహజంగా రాణించగల ప్రజ్ఞ... ప్రతిభ జయసుధకు గలదు అని ఎన్నో చిత్రాల ద్వారా ఋజువు చేసింది.

"అగ్రనటి" వాణిశ్రీ తరువాత... అన్ని పాత్రలకు పూర్తి న్యాయం చెయ్యగల "కెపాసిటీ" జయసుధకు గలదని ప్రేక్షకులు యిచ్చిన నిర్ణయం సమంజసమే, మరి.

ప్రస్తుతం జయసుధ ప్రముఖ సంస్థలలో ముఖ్య పాత్రధారిణిగా, వైవిధ్యం వున్న పాత్రలను పోషిస్తున్నది.

జగపతి పిక్చర్స్, సురేష్ ప్రొడక్షన్స్, డి. వి. ఎస్. ప్రొడక్షన్స్, కౌముదీ పిక్చర్స్, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్, శ్రీ అన్నపూర్ణా సినీ ఎంటర్ ప్రైజస్, లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్, శ్రీ లలితా మూవీస్ వంటి ప్రాబల్యం వున్న సంస్థలలో జయసుధ జనరంజకమయ్యే పాత్రలను పోషిస్తున్నది. అగ్ర దర్శకుడు శ్రీ దాసరి, స్టార్ డైరెక్టర్ శ్రీ రాఘవేంద్రరావు, హిట్ డైరెక్టర్ శ్రీ తాతినేని రామారావు చిత్రీకరిస్తున్న చిత్రాలలో జయసుధ ప్రాముఖ్యత వున్న పాత్రలను పోషిస్తున్నది.

**ఇతర భాషల్లో**

తెలుగులో బిజీగా వుంటున్న జయసుధ తన దృష్టిని పరభాషా చిత్రాల వైపు మరల్చడానికి విముఖతను ప్రదర్శించింది అనడానికి నిదర్శనం... ఆవిడ నాలుగు తమిళ... కేరళ చిత్రాలను వలదు అనడమే.

తెలుగు చిత్ర రంగంలో బంగారం వంటి భవిష్యత్తు తనకు గలదని ప్రేక్షకులు హామీ యిస్తున్నప్పుడు, జయసుధకు మరో భాషపై దృష్టి ఏల?

**విఖ్యాత దర్శకుల చిత్రాలు**

స్వయం కృషితో దర్శక రాజ్యాన్ని పరిపాలిస్తున్న శ్రీయుతులు దాసరి, విశ్వనాధ్, రాఘవేంద్రరావు, తాతినేని రామారావు, బాపయ్య, మధుసూదనరావు మరియు బాలచందర్‌గార్ల వద్ద పని చెయ్యడం, తన అదృష్టంగా పరిగణిస్తున్న జయసుధకు శ్రీ బాపు చిత్రంలో పని చెయ్యాలన్న కాంక్ష లేకపోలేదు.

శ్రీరామ చిత్ర నిర్మాత శ్రీ బాపు నిర్దేశకత్వంలో తలపెట్టిన నాగేశ్వరరావుగారి చిత్రంలో తనకు నాయిక అవకాశం వచ్చినప్పుడు... జయసుధ ఎంతో ఆనందించింది.

**సముచిత నిర్ణయం**

వైవిధ్యం వున్న పాత్రలను, తనలోని ప్రతిభను బహిర్గతం చెయ్యడానికి అవకాశం వున్న పాత్రలను, అన్ని రకాల పాత్రలను పోషించడానికి జయసుధ నిర్ణయించింది.

'తుఫాన్ మెయిల్'లో నరసింహరాజు, మంజుల



## దాసరి చిత్రీకరణలో శోభన్

అగ్రదర్శకుడు శ్రీ దాసరిని, అగ్రశ్రేణి నాయకుడు శ్రీ శోభన్‌బాబును తమ స్కోప్ వర్ణ చిత్రానికి ఎంపిక చేసినట్టు, శైలజ ఎంటర్‌ప్రైజెస్ నిర్మాత శ్రీ ప్రసాద్ తెలిపారు.

"బలిపీఠం" చిత్ర విజయం తరువాత... శ్రీ దాసరి... శ్రీ శోభన్ కలిసిన "సిరిపురంలో ఓ సిన్నోడు" స్కోప్ వర్ణ చిత్రానికి, ఘనవిజయం కలిగే స్కోపును అగ్ర దర్శకుడు తన కథా సంవిధానం ద్వారా నిరూపించగలరని, యిద్దరి అభిమానులు ఆశిస్తున్నారు.

జూన్ నుంచి షూటింగు ప్రారంభం కాగలదని, యీ చిత్రంలో యిద్దరు అగ్రశ్రేణి నాయికలు వుండగలరని తెలిసింది.

## రాఘవేంద్రరావు చిత్రీకరణలో శ్రీదేవి

"వెరైటీ దర్శకుడు" శ్రీ రాఘవేంద్రరావు చిత్రీకరణలో రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ నిర్మిస్తున్న "పదహారేళ్ళ వయసు" వర్ణ చిత్రంలో శ్రీదేవి అపురూపమైన పాత్రను పోషిస్తున్నది.

తమిళంలో దిగ్విజయయాత్ర సాగిస్తున్న "పదనారు వయదినిలే" యొక్క తెలుగు రూపమే "పదహారేళ్ళ వయసు" చిత్రము.

ఉత్తమనటున్ని ప్రదర్శించే అవకాశం చంద్రమోహన్ను వెతుక్కుంటూ వస్తుందనడానికి నిదర్శనమే "పదహారేళ్ళ వయసు" చిత్రంలోని నాయకుడి పాత్ర.

"పదహారేళ్ళ వయసు" వర్ణ చిత్రానికి ద్రాక్షారామం సమీపాన గల పాతకోట ... కోటిపల్లి ప్రాంతాలను లొకేషన్‌గా ఎంపికచేసి, అక్కడ రెండు వారాల షూటింగు చెయ్యడంతో, సగానికి పైగా పూర్తవుతుందని, నిర్మాతలు అంగర సత్యం, మిద్దె రామారావు, అంగర లక్ష్మణరావు గార్లు తెలిపారు.

శ్రీ బామిశెట్టి శివరంజనరావు సమర్పిస్తున్న "పదహారేళ్ళ వయసు" చిత్రానికి సత్యానంద్, వేటూరి, చక్రవర్తి, డి. వెంకటరత్నం, పి. సత్యనారాయణరెడ్డి, కె. ఎస్. ప్రకాష్, శేఖర్ ప్రధాన సాంకేతిక సారథులు.

పటిష్టమైన కథాబలం గొన్న యీ చిత్రంలో చంద్రమోహన్ ... శ్రీదేవిగార్లతోబాటు మోహన్‌బాబు, నిర్మల ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

"పదహారేళ్ళ వయసు" చిత్రానికి, శ్రీ వేటూరి వ్రాసిన ఓ మంచి గీతాన్ని, జానకి అమృతంగా ఆలాపించింది.

"వయసంతా ముడుపుగట్టి
వసంతాతే ఆడుకుందాం
మామల్ని మాటేసి, బావల్ని వాటేసి
ఆడిద్దాం ఒక ఆట." ఈ పాటను

కథానాయిక శ్రీదేవిపై చిత్రీకరించారు, దర్శక శ్రేష్టుడు శ్రీ రాఘవేంద్రరావు.



'యుగపురుషుడు'లో
ఎన్. టి. రామారావు, కొమిల్లా విర్క్



పదహారవ సంవత్సరంలో ప్రవేశించిన అమ్మాయి ఎన్నెన్ని ఆశలను, ఎంతెంతో భవితవ్యాన్ని ఊహించుకుంటుందో "పదహారేళ్ళ వయసు" చిత్రం చెపుతుంది

'మార్పు'లో రూప





'చెప్పిందిచేస్తా'లో జయచిత్ర

# సినిమా

## అగ్రనటి అంగీకరించిన చిత్రాలు

ఆంధ్ర ప్రేక్షకుల అభిమానాన్ని దశాబ్దం నుంచి చవిచూస్తున్న "మహానటి" వాణిశ్రీని "ఎదురులేని నటి" అని పేర్కొనడానికి తగిన కారణం వుంది. ఆమె నటించిన పాత్రను మరొకరు అంతే ప్రతిభతో పోషించలేరు. ఆమె డైలాగు చెప్పినట్లు మరొకరు చెప్పలేరు. ఆమె ఆర్జించిన విజయాలను మరొకరు సాధించలేరు.

వాణిశ్రీగారికి హీరోలిద్దరికి యెంత ప్రజాబలం వుందో, అంతకు ఏమాత్రం తక్కువ లేదు. "అగ్రనటి" స్థానం అన్యాక్రాంతమయ్యేది అసంభవం.

సురేష్ ప్రొడక్షన్స్ నిర్మించిన "చిలిపి కృష్ణుడు" చిత్రం ఘనవిజయం సాధించడానికి "వాణిశ్రీ" ద్విపాత్రాభినయం ఒక ముఖ్యకారణం.

నవలా నాయికగా, నవరస నాయికగా, అవార్డుల నాయికగా, శృంగార నాయికగా, యిన్నేళ్లు సినిమారాజ్యంలో "నెంబర్ వన్"గా వుండడం... ఒక్క వాణిశ్రీకి మాత్రమే సాధ్యమనిపిస్తుంది.

ప్రస్తుతం ఆమె నటిస్తున్న చిత్రాలు. శ్రీ జైహింద్ సత్యం నిర్మిస్తున్న "శ్రీరామరక్ష" వర్ణ చిత్రం. శ్రీ నాగేశ్వరరావు కథానాయకుడు. శ్రీ తాతినేని రామారావు నిర్దేశకుడు. శ్రీ డాక్టర్ రాజా సమర్పిస్తున్న "సింహబలుడు" స్కోప్ వర్ణ చిత్రం. శ్రీ ఎన్టీ రామారావు నాయకుడు. శ్రీ రాఘవేంద్రరావు దర్శకుడు. (ఈ రెండు చిత్రాలు జూన్‌కల్లా పూర్తవుతాయి.)

మార్చి 23 న దేవీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ వారి "దేవదాసు మళ్లీ పుట్టాడు" వర్ణ చిత్రం విడుదలవుతుంది. ఆ చిత్రంలో ప్రత్యేకత వున్న కొత్తతరహా పాత్రను పోషించినట్లు, అగ్రనటి తెలిపింది. శ్రీ దాసరి దర్శకుడు. శ్రీ అక్కినేని నాయకుడు. శ్రీనివాసులు ... పాండురంగప్పగార్లు నిర్మాతలు.



'దొంగల దోపిడి'లో రాజ్‌బాబు, కృష్ణ, శ్రీప్రియ, కాంచన.



దాసరి నారాయణరావు
దేవీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్
దేవదాసు మళ్ళీ పుట్టాడు
నిర్మాతలు శ్రీనివాసులు, పాండురంగప్ప
సంగీతం యస్ రాజేశ్వరరావు కెమెరా కె యస్ మణి కళ భాస్కరరాజు కూర్పు బాలు
తారకరామ • యస్ యస్ ఎ పి
ద్వారకా ఫిలింస్



'ముగ్గురూ ముగ్గురే'లో
జయమాలిని, సత్యనారాయణ

# సినిమా

### ప్రయోజనంగల రజతోత్సవం

హీరో యిమేజ్‌తో నడుస్తున్న సినిమా రంగంలో ఒక హీరోయిన్ యిరవై అయిదేండ్లు సమర్థవంతంగా రాణించడం ... జమునగారికి మాత్రమే చెల్లింది. ఆమె ఎదుర్కొన్న యిబ్బందులు మరొకరయితే ... అంతే సంగతులు. ఆత్మధైర్యంతో, ప్రేక్షక బలంతో, నటనా ప్రాభవంతో జమున విజయవిహారంచేస్తూ వచ్చింది.

జమునగారి ఇరవై అయిదేండ్ల సేవా సౌభాగ్యాన్ని, హైద్రాబాద్ ఫిలిం సర్కిల్ కార్యకర్తలు మహోన్నతంగా, కన్నులపండువుగా జరపడానికి నిర్ణయించారు.

జమునగారి వితరణశీలానికి నిదర్శనంగా "వృద్ధ కళాకారుల సహాయ నిధి"ని ఆమె తన రజతోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసింది.

ఒక ప్రయోజనంకోసం ఆమె చేస్తున్న కృషిని పరిశ్రమ నిండుమనసుతో ఆశీర్వదించాలి.

### సంగీతవిభావరి

ఏప్రిల్ 17న, జమునగారి రజతోత్సవం జరుగుతుందని, హైద్రాబాద్ ఫిలిం సర్కిల్ నిర్వాహకుడు శ్రీ సుబ్బరామిరెడ్డి తెలియచేశారు. ఆరోజు రాత్రి శ్రీ బాలసుబ్రమణ్యం ... సుశీల... జానకి ... రామకృష్ణ ... ఈశ్వరిగార్లు పాల్గొనే "సంగీతవిభావరి" వుండగలదని శ్రీ రెడ్డి చెప్పారు.

ఈ శుభసందర్భంలో పాల్గొనడానికి వెండితెర నటకులు, నటీమణులు సుముఖంగా వున్నారని తెలిసింది.

అగ్రదర్శకుడు శ్రీ దాసరిని, విఖ్యాత కవి నారాయణరెడ్డిగారిని సత్కరించగలరని తెలిసింది.

జమున సాధించిన విజయాల్ని, ఆమె సాంఘికసేవానిరతిని సముచితంగా గౌరవించడానికి పూనుకున్న హైద్రాబాద్ ఫిలిం సర్కిల్ కార్యకర్తలను అందరు అభినందించగలరు.

**—శ్రీనివాస్ ★**

'మంచిబాబాయ్'లో జయసుధ, శోభన్‌బాబు



# జి. వి. జి. పేజీ

### మేడమ్‌గారి జోక్

ఇటీవల ఢిల్లీలో సినిమాలపై వచ్చే వసూళ్ళు బాగా తగ్గాయని ఎవరో అంటే — దానిపై శ్రీమతి ఇందిరాగాంధీ వేసిన జోకు "జనతా పార్టీవారు ఈ నగరంలో ఒక సర్కస్‌ను నడుపుతూంటే — ఇక, సినిమాలకు ఎవరు పోతారు?" అని .. ఆ సర్కస్ షా కమిషన్ అట!

"రోటి కప్డా ఔర్ మఖాన్" సినిమా చూసి ఒకామె ఇంటి ముఖం పట్టేసరికి ఆమె రోటి (తిండి), కప్డా (గుడ్డ)తోపాటు మఖాన్ (ఇల్లు) కూడా మాయమైపోయిందట దక్షిణ ఢిల్లీ శివార్లలో ఉన్న తన ఇంటిని అత్యవసర పరిస్థితి కాలంలో నేలమట్టం చేసినట్లు శ్రీమతి శారదా బెహన్ అనే ఆ వృద్ధనారి షా(క్) కమిషన్ ముందు మొరపెట్టుకుంది


జస్టిస్ షా పూర్తి పేరు జయంతిలాల్ సోట్టాలాల్ షా ఆయనకు భార్య లేదు సొంత ఇల్లు కూడా లేదట

### విశ్వనాథ్

ఇటీవల మన క్రికెట్ జట్టుకు ఆస్ట్రేలియా జట్టుతో జరిగిన పోటీలో విశ్వనాథ్ అందరికన్నా ఎక్కువ (అడిలైడ్‌లో 89+73 మేన్ ఆఫ్ ది మేచ్‌గా) పరుగులు తీసిన విషయం పాఠకులకు విదితమే "విశ్వనాథ్" పేరున రామాయణ చిత్ర వారు హిందీలో తీసిన చిత్రం సెంచరీ దాటుతుందని అందరి అంచనా శత్రుఘ్నసిన్హా హీరోగా నటించిన చిత్రానికి బొంబాయి పరిసర ప్రాంతాలలో ఒక వారంలో 4 లక్షల వాటా రావడం యిదే ప్రథమం అతనితోపాటు ప్రాణ్, ప్రేమ్‌నాథ్, రీనారాయ్ నటించారు సుభాష్‌ఘాయ్ దర్శకుడు. రాకేష్‌రోషన్ సంగీత దర్శకుడు ఇప్పుడదే చిత్రాన్ని ఎన్ టి ఆర్ తో సినిమాస్కోప్ వర్ణచిత్రంగా రవి చిత్ర పతాకంలో నిర్మించదలిచారు వై వి రావ్ ఎస్ డి లాల్ దర్శకుడు సత్యం సంగీత దర్శకుడు గొల్లపూడి రచయిత

### కలియుగ సీత

బాధ్యతకే జీవితాన్ని అంకితం చేసుకున్న ఓ పోలీసు కూతురు ఈ సీత వయసుతోబాటు కోరికలు పెంచుకుంది నమ్మించి దగా చేసే ఘనులున్న సమాజంలో యిలాంటి అమాయక స్త్రీలు మోసపోవడం ఎంతసేపు? అంతే జరిగింది ఈ సీత జీవితంలో కూడా భరించలేక ప్రాణాలు తీసుకుందామనుకుంది అదీ సాధ్యం కాలేదు అడుగడుగునా అన్యాయాలు ఎదురయ్యాయి అవరోధాలు వచ్చాయి ఆడతనమే—తన అందచందాలే అడ్డునిలిచి ఎదురయ్యాయి అందుకే— దేవుడ్నే అడిగింది "చూడయ్యా, నీవెంతో అందంగా తీర్చిదిద్ది, ప్రాణం పోసిన ఈ బొమ్మ ఈ భూలోకంలో ఎంత హీనంగా బతుకుతుందో— చూడు!" అంటూ వలవల ఏడ్చింది ఎదురు నిలిచింది. సవాలు చేసింది ధైర్యం కూడగట్టుకుంది పతితగా మారింది 'అమ్మా' అన్న పిలుపు కావాలి. తను తల్లి కావాలి అందుకే ఈ తపన అనుమానించి అడవులకు పంపబడిన ఆనాటి సీత— కడుపులో పిల్లల కోసమే ప్రాణాలతో నిలిచింది ఈనాటి ఈ సీత 'అమ్మా' అనే ఆ తియ్యటి పిలుపు కోసమే తన విషాద జీవితానికి వసంతపు తొడుగు కప్పింది అంటూ తమ దర్శకత్వం వహిస్తున్న శ్రీ అపర్ణా మూవీస్ "కలియుగ సీత" చిత్రం గురించి తెలియజేశారు పి సాంబశివరావు కథకుడు కూడా ఆయనే లోగడ "జ్యోతి, ఆమె కథ, అర్ధాంగి" లాంటి చిత్రాల్లో విభిన్న పాత్రలను అసమాన చాతుర్యంతో పోషించి ప్రశంసలందుకున్న జయసుధకు ఈ కలియుగ సీత పాత్ర మరో సవాల్ — అని తెలియజేశారు ఈ చిత్రాన్ని నిర్మించే ఛాయాగ్రాహకుడు వి ఎస్ ఆర్ స్వామి సత్యానంద్ మాటలు, సత్యం సంగీతం, తోట శిల్పం, డి వెంకటరత్నం కూర్పు నిర్వహించారు



'దేవదాసు మళ్ళీపుట్టాడు'లో
నాగేశ్వరరావు, జయప్రద

చంద్రమోహన్, సత్యనారాయణ, సాక్షి రంగారావు, పొట్టి ప్రసాద్, మల్లాది, జయమాలిని యితర పాత్రధారులు సమర్పణ కరాటం కృష్ణమూర్తి

### పాత డైరీ

"ఓ తమాషా చెప్పనా? మీకు ఈ సంవత్సరం డైరీ దొరక్కపోతే — 1967 డైరీ చక్కగా ఉపయోగపడుతుంది ఈ ఏడులాగే 1967 కూడా ఆదివారంతో ఆరంభమై, ఆదివారంతోనే అంతమౌతుంది," అంది శుభ డి వి. ఎస్ వారి "కాలాంతకులు" వర్ణ చిత్రం సెట్‌లో "ఏమిటమ్మాయ్, పాత డైరీలు తరచు తిరిగేస్తూంటావా?" అన్నా శుభ నిట్టూరుస్తూ, "మొదట్నించీ హీరో చెల్లెలుగానో మరదలుగానో గ్లామర్ లేని వేషాలే వేస్తూ వచ్చాను నామీద ఆ ముద్రే పడిపోయింది అలాంటి పాత్రలకే నన్ను బుక్ చేసుకుంటున్నారు అది నా దురదృష్టం మరొకటుంది తమిళ, కన్నడ చిత్రాలకు నేను ఒప్పుకోవడం ఆ భాషా చిత్రాల్లో హీరోయిన్ ఛాన్స్ వస్తే, వేయడం తప్పంటారా? ఇక, "శుభ మద్రాసులో లేదు కన్నడ చిత్రాల్లో టాప్ స్టార్ అయిపోయి, హాయిగా బెంగళూరులోనే ఉంటోందట," అని ఎవరో ప్రచారం సాగించారు దాంతో ఆ మధ్య నాకు తెలుగు చిత్రాలు కాస్త తగ్గాయి డి వి ఎస్ రాజుగారు, డైరెక్టర్ కె విశ్వనాథ్‌ల గారి ధర్మమా అని యింత కాలం తర్వాత మళ్ళీ ఈ తెలుగు చిత్రంలో నటిస్తున్నాను త్వరలోనే నాకే తెలుగు చిత్రంలోనైనా ఎవరైనా హీరోయిన్ పాత్ర యిచ్చి పుణ్యం కట్టుకోకపోరు — అప్పుడు గ్లామరస్ పాత్రలలోనూ నేనెంతగా విజృంభించగలనో చూపకపోను" అంది శుభ ఆత్మవిశ్వాసంతో ప్రస్తుతం ఆమె అలాంటి పాత్రను ఒక మలయాళ చిత్రంలో ధరిస్తోందటకూడానూ తల్లి సూర్యప్రభ పోయాక యిప్పుడు తన కాల్‌షీట్లు, అగ్రిమెంట్ల వ్యవహారాలూ అన్నీ తనే స్వయంగా చూసుకుంటోంది

అలా సెక్రటరీ సాయం లేకుండా వ్యవహారాలన్నీ స్వయంగా చూసుకునే హిందీ నటి నూతన్ ఈమె లోగడ స్విట్జర్లాండ్‌లో సెక్రెటేరియట్ కోర్స్ పాసైంది తనతోపాటు కారులో ఒక పోర్టబుల్ టైప్‌రైటర్‌ను, కాగితాలు, కార్బన్ పేపర్లు వగైరా స్టేషనరీ వస్తువులను కూడా సదా తీసుకెళ్తూంటుందట నిమిషానికి 60 పదాల చొప్పున అగ్రిమెంట్లను తనే స్వయంగా టైప్ చేయగలదట

[34వ పేజీ చూడండి]

సీరియల్

# విముక్తి

ఎమ్. డి. సౌజన్య

## 4

(గత సంచిక తరువాయి)

ఎంతటి మేలిముసుగుతో — శోభనం గదిలోకి వచ్చిన జీనత్‌తో, "జీనత్! మా వదిన ప్రవర్తనకు బాధపడ్డావా!" అన్నాడు షరీఫ్, జీనత్‌ను లాగుతూ, దగ్గరికి తీసుకుంటూ.

"లేదండి! ఆమె నన్నేమంది?"

"ఏమీ అనకపోవటమే తప్పు! ఆమెకు నువ్వంటే యెందుకో కోపం తెలుసా?"

"నేనంటే కోపమా! నేను మీ యింటికొచ్చి యింకా గంట కూడా కాలేదు! నేనేమి చేశాను ఆవిణ్ణి!"

"నువ్వు ఆవిడకి చేసిన అపకారం — నన్ను నువ్వు పెళ్లి చేసుకోడమే!"

"ఏమండీ ... మీరు చెప్పేది!"

"విను! మా అమ్మా నాన్నా లేరని — అన్నయ్యది గంపెడు సంసారమని వాడికొచ్చే మూడువందలు చాలవని — నేను ఈ పదేళ్లుగా ప్రతి నెలా అయిదొందలు పంపాను! నువ్వొచ్చావుగా! ఇక ఆ డబ్బు వాళ్లకు అందదేమోనని — ఆమె భయం!"

"అదా ఆవిడ కోపం! అందుకే మా అమ్మావాళ్లు జార్జెట్ జాకెట్ గుడ్డ పెడితే — ముష్టి మూడురూపాయల రకం పెట్టారు! మేమేమంత గతిలేక లేములెండి!" అందిట — మా అమ్మతో! మా అమ్మ చాల బాధపడింది!

అక్కడికీ నాన్న ఆయన శక్తికి మించి పెళ్లి ఖర్చులు పెట్టాడు! ఈ అప్పులన్నీ యెలా తీరుస్తాడో! గుర్తుచేసుకుంటేనే భయంగా వుంది!" అంటూ ఆవేదన వ్యక్తంచేసింది.

"మీ నాన్నకు బ్రతిమాలి చెప్పాను! అనవసరపు అప్పులుచేసి ఊబిలోకి దిగవద్దని! నన్ను వెలివేసినట్లు ప్రవర్తించిన మనవాళ్లంతా నా ఇంటికి వస్తున్న శుభకార్యం! ఏమయితే అదవుతుంది! కనీసం పేటలో యింటికొకర్నయినా పిలవాల్సిందే!" అంటూ మరీ పట్టుబట్టాడు! పోనీలే... ఆ గొడవలన్నీ యిప్పుడెందుకు! నేను యింకో పదిరోజుల్లో డ్యూటీకి రిపోర్టు చేయాలి! యిలా అన్ఎక్స్‌పెక్టెడ్‌గా వివాహం జరిగిపోయింది కాబట్టి — నేను పరిస్థితి వివరిస్తూ ఉత్తరంలో ఎక్స్‌ప్లనేషను వ్రాసి — నా లీవ్ పిరియడ్ పొడిగించుకుంటాను! చెప్పు—హనీమూన్‌కి—కాశ్మీర్ వెళదామా! మా డిఫెన్స్ సర్వీస్ పైలెట్స్‌కి కొన్ని ప్రత్యేక కన్సెషన్స్ వున్నయ్!" అన్నాడు ఉత్సాహంగా!

జీనత్‌కు కాశ్మీర్ పేరు చెప్పగానే — ఒక్కసారిగా సంతోషంతో మనస్సు ఉప్పొంగింది.

కాని వెంటనే "కొత్త దంపతులు ఓ అయిదువారాలు బైటికే వెళ్లకూడదుటండీ!" అంది, ఎవరో ముసలి ముత్తయిదువు చెప్పిన మాటలు గుర్తొచ్చి.

"ఏమిటీ — అయిదు వారాలో అయిదు నెలలో ఈసారి గట్టిగా తెలుసుకో!" అన్నాడు వ్యంగ్యంగా, ఆటలుపట్టిస్తూ.

"చాల్లెండీ!"

"కాకపోతే ఏమిటి! జీవితాంతం ఎట్లూ-- సమస్యలు కష్టాలు — కన్నీళ్ళు తప్పవు! మనిషికి మధురస్మృతిగా మిగిలేది - యీ పది రోజులే! ఈ పది రోజులూ ఈ చీకటి కొట్లో—యీ జనంమధ్యే మురిగిచావాలా?" అన్నాడు విసుగ్గా.

"ప్లీజ్! కాస్త ఆలోచించండి! ఇదివరకంటే మీరు ఏం చేసినా ఆ తప్పొప్పులు మీవి! ఇప్పుడు — మీరు చేసినా— నేను చేసినా — మనిద్దరిని తిడతారు! అన్నీ నేనే మీ చేత చేయిస్తున్నానంటారు! నా ప్రోత్సాహంతోనే యిలా అన్నీ జరుగుతున్నాయంటారు!

**జరిగిన కథ-2:** షరీఫ్ అన్న రఫీ వదిన ఖాతూన్‌బీబి స్నేహితుడు రవూఫ్ కూతురు జీనత్‌ని వివాహం చేసుకుంటాడు షరీఫ్

"అందుకని — యీ పది రోజులు యిక్కడే మగ్గిపోవాలంటావా? అక్కడ నాకు ఫ్యామిలీ క్వార్టర్సు దొరికి, నువ్వక్కడికొచ్చి మనిద్దరం మళ్లీ హాయిగా గడిపే సరికి—పుణ్యకాలం కాస్తా పూర్తవుతుంది!" అన్నాడు విసుగ్గా షరీఫ్

ఇంతలో గది కిటికీ తలుపు బయట నుంచి ఎవరో మెల్లగా కొట్టినట్టు చప్పుడైంది.

"ఎవరది?" అన్నాడు షరీఫ్ కోపంగా, మిలిటరీ కమాండ్ యిచ్చినట్టు

సమాధానంగా — 'అమ్మాయ్ జీనత్' — అన్న గొంతు వినబడింది

ఆ పిలిచిన వ్యక్తి ఎవరో - ఏదో రహస్యంగా చెప్పటానికి పిలిచినట్లనిపించింది — జీనత్‌కి.

"ఎవరు? అత్తయ్యా — నువ్వేనా!?" అంది — గుర్తుపట్టి!

ఆ వచ్చినావిడ, పాపం ఆమె తను ఆ సమయంలో అలా వచ్చి అంతరాయం కలిగించినందుకు ఆమే సిగ్గుపడుతున్నట్టు ముఖం అటు తిప్పుకొని, తలమీద ముసుగు సవరించుకొంది

"కాస్త మెల్లిగా మాట్లాడుకోండమ్మా! మీ పెద్దతోడికోడలు ఇందాకటినుంచి తలుపుదగ్గరే పొంచివుండి మీ మాటలు ఏం విందో ఏమో! నిప్పు తొక్కిన కోతిలా చిందులేస్తోంది!" అంది, గబగబ అక్కడినుంచి, వెళ్లిపోతూ.

"చూశావా జీనత్! చెప్పాగదూ — మా వదిన ఎంత మంచిదో! కొందరు ఆకారంలో మనుషులు! అంతరంగాల్లో చేష్టల్లో — ఆటవికుల కంటే అన్యాయం! అందుకే మనం హనీమూన్‌కి వెళదామని అంది!" అన్నాడు, కోపంగా.

"నేను మీ యింటికొచ్చి ఇంకా గంట కాలేదు! నేను అప్పుడే మీకు ఏం నూరిపోసి, మీ మనసు విరుస్తానోనని ఆవిడ భయంలాగుంది! ఇక నేను మీతో హనీమూన్‌కి బయలుదేరితే...! కాస్త ఆలోచించండి!" అంది జీనత్ — ఇబ్బందిగా షరీఫ్ మౌనంగా వెళ్లి — పందిరిమంచం మీద అలిగినట్టు అటు తిరిగి పడుకున్నాడు.

"కోపం వచ్చిందా! అయామ్ వెరీసారీ!" అంది జీనత్, బ్రతిమాలుతూ.

మరుక్షణంలోనే "నీమీద కోపమా ? నువ్వేం చేశావ్ జీనత్ !" అన్నాడు షరీఫ్ ఆమెను దగ్గరికి తీసుకుంటూ.

"జీనత్ ! మీ ఇంటికొచ్చాం ! ఆటో దిగు !" అని షరీఫ్ అనటంతో — తన పెళ్లి ఉత్సవాన్ని అంతవరకు నెమరువేసు కుంటున్న జీనత్ ఆటో దిగింది.

ఆటో దిగి ఇంట్లోకి అడుగుపెడు తుండగా "అమ్మా ! అక్కయ్య వచ్చిందే!" అంది నస్రీన్.

ఈమధ్య బావగారి ముందు ఘోషా పాటిస్తూంది, నస్రీన్.

"అమ్మాయ్ మీ బావ షరీఫ్‌కు 'ఘోషా' పట్టింపు లేకపోవటం మంచిదే ! కాని రేపు మీ ఆయన – 'ఎంత అక్క మొగుడైనా నాకు, ఘోషా లేకుండా తిరగటం నచ్చదు!' అంటే చేసేదేముంది" అంటూ, నస్రీన్ చేత 'ఘోషా' కఠినంగా పాటింపజేస్తూంది.

అసలే లోపల పంజరంలాంటి రెండు గదులు ! బైట బారెడు వరండా ! అందులో మళ్లీ ఘోషా !

"ఎంకి పెళ్లి సుబ్బి చావు కన్నట్టుంది" అనుకుంది నస్రీన్.

ఇంతలో తలుపు వారగా — అల్లుడు షరీఫ్ కంటబడకుండా ఫాతిమా నిలబడి— "ఏమిటమ్మా — యింత ఆలస్యమైంది ! ఇందాకటివరకు మీ నాన్నగారు మీకోసం ఎదురుచూసి ఎదురుచూసి — ఆయన నాలుగు మెతుకులు తిని వెళ్లారు ! అన్నం వడ్డిస్తా ! సత్తార్ — బావగారికి కాళ్లు కడుక్కునే నీళ్లివ్వరా !" అంది.

సత్తార్ — బావి దగ్గరి బొక్కెనలో వున్న నీళ్లు తేవటానికి పరిగెత్తాడు.

"ఇప్పుడు భోజనాలు ఏం వద్దమ్మా ! అవన్నీ ముగించే వచ్చాం ! అమ్మా ! ఈ ఫొటో చూశావా ?" అంది తన చేతిలో ఫొటో తల్లికిస్తూ — మాట మార్చుతూ— జీనత్.

ఈలోపు బావి దగ్గర కాళ్లు కడుక్కొచ్చిన షరీఫ్ — రెండో వాకిలిగుండా లోపలి కెళ్లాడు.

"అదేమిటమ్మా ! ఈ రంగుల ఫొటో యెప్పుడు తీయించుకున్నారు ?" అంది తల్లి ఆశ్చర్యంగా.

బావగారు లోపలి కెళ్లారని నస్రీన్ గూడా కుతూహలంగా ఫొటో చూడటానికి వచ్చి తల్లి ప్రక్కనే నిలబడింది.

"ఏమిటమ్మా ! ఎవరి ఫొటో" అంటూ గోడమీద వేసిన బెంచీ మీది కెక్కాడు, సత్తార్ వస్తూనే.

"ఇది ఇప్పుడే తీయించాం ! ఇన్‌స్టాంట్ కలర్ ఫొటో — అంటారు ! ఇది మనం నిలబడివుండగానే తీసి, అప్పటికప్పుడే

[36వ పేజీ చూడండి]



### కిరాయి వక్త

హాస్యనటుడు – విలన్ – కేరెక్టర్ ఆక్టర్ సి ఎస్ దుబే ఇటీవల మహారాష్ట్రలో ఎన్నికల సమయంలో త్రిపాత్రాభినయం నిర్వహించాడు తన వాగ్ధాటితో సభికులను కూర్చున్నచోటికి అలాగే అంటుకుపోయేలా చేయగల ఈ వక్త ఉదయం 'శివసేన' తరఫున, మధ్యాహ్నం కాంగ్రెస్ (ఐ) తరఫున, సాయంత్రం జనతాపార్టీ తరఫున ప్రచార సభల్లో అనర్గళంగా ఉపన్యసించాడట ఫీజు రెండు గంటల ప్రసంగానికి 300 రూపాయలు

### మృగాలులేని దేవర చిత్రం

శాండో చిన్నప్పదేవర్ బొంబాయిలో నిర్మించే తొలి చిత్రం "దో ఔర్ దో పంచ్". "జంతువులు లేకుండా ఆయన తీసే తొలి చిత్రం కూడా యిదేనేమో!" అని ఒకరంటే, "ఈ చిత్రంలో జంతువులు లేవని ఎవరన్నారు? ఒక సింహం, ఒక చిరుతపులి వున్నాయి. అవి — అమితాబ్‌బచ్చన్, శశికపూర్," అని చమత్కరించారట మరొకరు

### బడ్జెట్ భయం

ఫిబ్రవరి 28 ఉదయం ... "ఇప్పుడే యిలా ఆఘోరిస్తున్న ఈ చలనచిత్ర పరిశ్రమకు మున్ముందు ఏ గతి పట్టబోతోందో!" అన్న ఆందోళనతో అరగంటసేపు తన అభిప్రాయాలను వెలిబుచ్చిన ఓ నిర్మాత "మీకు బోర్ కలిగించానా?" అంటూ టేబుల్‌మీదున్న టెలిఫోన్ రిసీవర్



## జి. ఏ. జి. పేజీ

[31వ పేజీ తరువాయి]

అందుకొని, ఒక సెలూన్‌కు డయల్ చేశాడు "సార్! ఈవేళ మంగళవారం మాకంతా వీక్లీ హాలిడే ఈవేళ కత్తి ముట్టకోము," అని అటు చివరినుంచి జవాబు వచ్చిందట "ఈ మంగళవారం కత్తి అవసరం లేకుండానే సాయంత్రానికల్లా మా బుర్ర మున్నగా అయిపోతుందేమో!" అంటూ ఆ నిర్మాత రిసీవర్ పెట్టేశాక నా వంక తిరిగి, "బడ్జెట్ ప్రకటన విడుదలయ్యేది ఈ సాయంత్రానికే కదండీ!" అని బుర్ర గోక్కుంటూ నవ్వేశాడు

క్షురకర్మ గురించి కీ. శే. డాక్టర్ శివరామకృష్ణయ్యగారు చెప్పిన జోక్ ఒకటుంది సెలూన్‌నించి ఓ అసామీ తరచూ ఆయనింటికి వచ్చి గెడ్డంగీసి పోతూండేవాడు ఒకసారి ఆ మనిషి వచ్చేసరికి డాక్టర్‌గారికి ఒంట్లో బాగోలేక మర్నాడు రమ్మన్నారట "ఆదేంటండీ! అందరికీ వైద్యం చేసే మీకు జ్వరం రావడమేమిటి?" అన్నాడట ఆ అసామీ అందుకు డాక్టర్‌గారు "అవునయ్యా, అందరికీ గెడ్డంగీసే నీకెందుకు అలా గెడ్డం మాసిపోయింది?" అని వెంటనే అడిగేశారట

### దెబ్బకు దెయ్యం వదలాలి

"ఝుమ్ ఝుమ్ ఝుమ్మంటూంటే—
గూబ గుయ్‌మంటూంటే
దిమ్మతిరిగిపోవాలి. దెబ్బకు దెయ్యం
వొదలాలి"

ఎన్ టి ఆర్., ఏ. ఎన్. ఆర్ తదితరులపై పై పాటను ఇటీవల అన్నపూర్ణా స్టూడియోలో అధిక వ్యయప్రయాసలకోర్చి వేసిన ఓ భారీ రివాల్వింగ్ ఫుల్‌ఫ్లోర్ సెట్‌లో చిత్రీకరించారు దర్శక నిర్మాత వి బి రాజేంద్రప్రసాద్. అన్నపూర్ణా స్టూడియోస్ అండ్ జగపతి ఆర్ట్ పిక్చర్స్ పతాకంలోతయారయ్యే "రామకృష్ణులు" సినిమా స్కోప్ వర్ణ చిత్రంలో జయప్రద, జయసుధ నాయికలు

### జయప్రద హిందీ చిత్రంలో

"సిరిసిరిమువ్వ" కె విశ్వనాథ్ దర్శకత్వంలోనే హిందీలో "సరగం"గా తయారవుతోంది ఋషికపూర్ హీరో జయప్రద హిందీ ఉచ్చారణ యెలా వుంటుందని సందేహించనక్కర్లేదు — ఆమెది మూగ పాత్ర గనక. ఎన్ ఎన్ సిప్పీ నిర్మించే ఈ చిత్రం షూటింగ్ ఊటీలో ప్రారంభమైంది. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం, కె హెచ్ కపాడియా ఛాయ యితర ఆకర్షణలు

### టెక్స్ట్‌బుక్ తారలు

రాజస్థాన్ ప్రభుత్వం ప్రచురించిన ఐదవ తరగతి వాచకంలో ధర్మేంద్ర, లీనాచందావర్కర్ ఫొటోలతోపాటు వారి జీవిత చరిత్రలు కూడా సంగ్రహంగా ఇవ్వబడ్డాయట బొంబే యూనివర్సిటీ మరో అడుగు ముందుకు వేసింది

'ఏజంట్ గోపి'లో జయప్రద

బి యె ఫైనల్‌ఇయర్ డిగ్రీ ఎగ్జామినేషన్‌లో రాజేష్‌ఖన్నా గురించి ఒక పాఠ్యభాగం వుంది "కమ్యూనికేషన్ స్కిల్ ఇన్ ఇంగ్లీష్" అనే నోబెల్ పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన యీ పుస్తకంలో షేక్స్పియర్, మేక్సిమ్ గోర్కీ, డి హెచ్ లారెన్స్, జయప్రకాష్‌నారాయణ్, ఆచార్య కృపలానీ వగైరా 28 మంది విఖ్యాత రచయితల, రాజకీయ ప్రముఖులపై వ్యాసాలతో పాటు 10వ అధ్యాయంలో "ది ఛారిస్మా ఆఫ్ రాజేష్‌ఖన్నా" అనే వ్యాసం వుంది ప్రొఫెసర్ శ్రీమతి యునిస్ డిసౌజా, ప్రొఫెసర్ గోవింద్ సహానీ సంకలనకర్తలు ఇందులో రాజేష్‌ఖన్నా — దిలీప్‌కుమార్ మధ్య తారతమ్యం గురించి చర్చిస్తూ, చిత్రం చివరన దిలీప్‌కుమార్ మరణిస్తే ప్రేక్షకులు అంతగా చలించరనీ, అదే రాజేష్‌ఖన్నా మరణిస్తే కంటతడి పెట్టేస్తారనీ వుందట వ్యాసం చివరన ప్రశ్నావళిలో కూడా యిదే విషయమై కొన్ని ప్రశ్నలు వున్నాయట

మనం ఫిలిమ్ యుగంలో వుంటున్నప్పుడు కాలేజ్ టెక్స్ట్ బుక్స్‌లో సినిమా తారల గురించి వుంటే తప్పేముందని కొందరి వాదన లేండి చిన్నపిల్లలచేత కూడా ఎమర్జన్సీమీద వ్యాసాలు రాయమనలేదా? సమకాలీన విషయాల గురించి పాఠ్యగ్రంథాలలో పేర్కొనాలని, విద్యావిధానంలో ప్రతిఫలించాలనికదా విద్యావేత్తల వాదన! తమకు బాగా తెలిసినవారి గురించి పుస్తకాలలో వుండడం ఈతరం విద్యార్థులకు, విద్యార్థినులకు యెంత ప్రోత్సాహం కలిగిస్తుంది అని మరికొందరి సమర్థన ఇంకా నయం — రాజేష్ ప్రణయ పరంపరల గురించి, రాఖీ కుటుంబ కలతల గురించి, జోహర్ పెళ్ళిళ్ళ గురించి, కేటీమిర్జా వొంపుల సొంపుల గురించి కూడా పాఠ్యగ్రంథాలలో పేర్కొన్నారుకాదు విద్యావిధానంలో ఇంకా యిలాంటి మార్పులు యింకెన్ని రాబోతున్నాయో!

### ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో విప్లవం

ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న వారికి గురుదత్, సత్యజిత్‌రే, మృణాళ్‌సేన్ ప్రభృతుల కళాత్మక విలువలు గల చిత్రాలను ప్రదర్శించేవారు బొంబాయిలోని క్సేవియర్ ఫిలిమ్ అండ్ టి వి ఇన్‌స్టిట్యూట్ మరో కొత్త పంథా తొక్కింది బాక్సాఫీస్ చిత్రాలు యెలా వుండాలో విద్యార్థులు తెలుసుకోవడానికి మన్‌మోహన్‌దేశాయ్ చిత్రాలు "అమర్ అక్బర్ ఆంథోని, పర్వరిష్" ప్రదర్శింపబడ్డాయి.

### విదేశాలలో గొప్ప హిట్స్

"క్లోజ్ ఎన్‌కౌంటర్ ఆఫ్ ది థెర్డ్ కైండ్" అనే కొలంబియా పిక్చర్స్ సమర్పించే చిత్రం అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 571 థియేటర్లలో ప్రదర్శనవల్ల 4 84 కోట్ల డాలర్లను నిర్మాతలకు ఆర్జించిపెట్టింది "జాస్" చిత్రాన్ని మించి "స్టార్ వార్స్" అనే చిత్రం సంయుక్త రాష్ట్రాలలో నాలుగు మాసాల్లో 170 మిలియన్ డాలర్లు వసూలుచేసి, ఇంకా దిగ్విజయంగా నడుస్తోంది

# కవ్వించు




న్యూట్రిన్
మధుర రసాలు
నిత్యనూతన
సౌరభాలు

కమ్మని రుచి తెచ్చే సమకరణము.

మాల్ట్, ఎక్స్ట్రాక్ట్, తేనె, మీగడ,
పాలు, వెన్న, యాలకులు, పళ్లు
కలయిక, కవ్వించి నోరూరించుటకు,

మీ ఆదరణ, మా కార్యదీక్ష
సహకార ఫలితం — న్యూట్రిన్
భారతీయ ఉత్తమ కన్ఫెక్షనరీ
కంపెనీలలో అగ్రస్థానము పొందినది.

**ఒక్కొక్క మిఠాయియందు**
**ఫలరసపూరితవిందు!**

నూట్రైన్ సంవత్సరముల
nutrine
1952-1977

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ
కంపెనీ లిమిటెడ్,
చిత్తూరు (ఆం.ప్ర)

CAS NC 4 TE 7

# విముక్తి

(33వ పేజీ తరువాయి)

రీల్ నుంచి తీస్తారు మన మామూలు పద్ధతిలోలా— డార్క్ రూమ్‌లో ఎక్స్‌పోజ్ చేయటం— ప్రింటు చెయ్యటం లాంటి తతంగాలు, ఏమీ వుండవు!" అంది జీనత్.

"అయితే ఇది— 'అర్జంట్ ఫొటో అన్న మాట' అన్నాడు. సర్దార్— అక్కయ్య చెప్పినదాన్ని— రెండు ముక్కల్లో సంక్షిప్తీకరిస్తూ! తరువాత జీనత్ ఫొటో కవరులో పెడుతుండగా చూసి—

"అమ్మాయ్! మాటల్లోపడి మరిచే పోయాను! ఇప్పుడే ఓ టెలిగ్రాం వచ్చిందని మీ మరిది రఫీ, నంకర్ చేత— ఓ కవరు పంపాడు! నర్గీస్ చేత చదివిద్దామంటే దానికి ఉర్దూ తప్ప ఏం రాదు! ఇక నేను పరేసరి!" అంటూ. గుర్తుగా వుండటం కోసం కొంగున ముడి వేసుకున్నట్టు కట్టుకున్న కవరు తీసిచ్చింది.

జీనత్ అది భర్తకు అందించగానే అది చదివిన అతను నిట్టూరుస్తూ టెలిగ్రాం కాగితం భార్యకిచ్చాడు,

ఏమిటి— ఇందులో అంత సీరియస్ విషయం— అని అది చదివి నెత్తిన పిడుగు పడ్డట్టు హతాశురాలైంది జినత్! ఆమె కళ్లకు తన చుట్టూ వున్న పరిసరాలన్నీ గిరగిరా తిరిగిపోతున్నట్టనిపించింది! కళ్ళ ముందు చీకట్లు కమ్మేయ్!

ఎలాగో ధైర్యం కూడగట్టుకొని— "ఏమిటండీ యిది? ఇది నిజమా!?" అంది. మాట గొంతుకలోనుంచి ఎంలో శ్రమతో బయటికి రాగా!

'పిలుపు వచ్చింది! ఇక వెళ్ళాలి! తప్పదు! ఎంతో అత్యవసర పరిస్థితుల్లోనో గాని, యిలాంటి టెలిగ్రామ్ ఆర్డర్సు పంపరు!"

"అయితే మీరు ఎప్పుడు వెళ్ళాలి?"

"జీనత్! నా బట్టలవీ — యీ సూట్‌కేస్‌లో సర్దాను! నేను స్టేషనుకెళ్ళి టికెట్ రిజర్వేషను ఏమైనా దొరుకుతుందేమో చూడాలి!" అంటూ బయటుదేరాడు షరీఫ్.

"ఏమండీ! మీరు హైదరాబాద్‌లో ప్లేన్ ఎక్కి వెళతామంటున్నారు! పోనీ నేను మీతో హైదరాబాద్‌దాకా రానా?" అంది జీనత్

"నువ్వు వస్తావా! మరి తిరుగు ప్రయా

ణం ఒంటరిగా హైద్రాబాద్‌నుంచి రాగలవా?"— అడిగాడు ఆశ్చర్యంగా.

"నా అయామ్ మిసెస్ షరీఫ్!" అంది నవ్వుతూ— ఎంతో ధైర్యాన్ని ఆ మాటల్లో ధ్వనించేట్టు కాని ఆ మాటల్లో ఆమె మానసిక ఆవేదన అంతర్లీనంగా ద్యోతకమైంది.

"యస్ డియర్! అలాగే — నన్ను హైద్రాబాదునుంచి సాగనంపి తిరిగివద్దువు గాని! అక్కడ నాకో డియరెస్ట్ ఫ్రెండ్ ఉమర్ వున్నాడు! నేను వెళ్ళాక — వాడు నీతో తోడుగావుండి— నీకు హెల్ప్‌చేస్తాడు! బట్టలవి సర్దుకో!" అన్నాడు, తొందర చేస్తూ.

ఇంతలో జీనత్ తోడికోడలు ఖాతూన్ బీబీ రిక్షాదిగి, సుడిగాలిలా లోపలికొస్తూనే— "ఏమిటమ్మా జీనత్! మా మరిదిని అర్జంటుగా రమ్మనమని టెలిగ్రాం వచ్చిందటగా? నిజమేనా! ఎందుకంట— యిలా అర్జంటుగా రమ్మన్నారు? ఎప్పుడూ లేదే! ఎప్పుడు సెలవలకొచ్చినా — రెండు మూడు నెల్లు కళ్ళముందుండేవాడు! వదినా—వదినా— అని మంచిచెడ్డా అడిగేవాడు! ఇదేమిటి— యిప్పుడిలా అర్ధాంతరంగా వెళ్ళిపోవటం! పోనీ అదేదో సుస్తీగా వుందని—సెలవు పెట్టుకో వచ్చునటగా! అదన్నా చెప్పావా?"— అంది అదొక తప్పు వెతుకుతున్నట్టు! "ఎంతో అత్యవసరమైతేనే గని—యిలా టెలిగ్రాము లిచ్చి పిలవరక్కయ్యా! ఇప్పుడు సెలవు యివ్వరనుకుంటా?" అంది జీనత్.

"అయ్యో రాత! పెళ్ళయి పదిరోజులన్నా కాలేదు! కట్టుకున్న మొగుడు వెళుతుంటే నిమ్మకు నీరెత్తినట్టు అలా చూస్తూ ఊరుకోవటమేనా? ఏ డాక్టరుకి పది రూపాయలు మొహానకొడితే సుస్తీగా వున్నట్టు సర్టిఫికెట్ యివ్వడు? చిన్నపిల్ల—ఆ అమ్మాయికి తెలియకపోతే — కాస్త పెద్దవాళ్ళు మీరన్నా చెప్పొచ్చుగా!" అంది—ఫాతిమానూ, కలిపి దులిపేస్తూ! ఫాతిమా అసలే మెత్తటి మనిషి! జీనత్‌లాగే నోరువెళ్ళబెట్టటం తప్ప—ఏం అనలేక పోయింది.

కాని— జీనత్ చెల్లెలు నషీన్ అందుకుంటూ— "మీరెటూ బావగారి వదినెగారు వచ్చారుగా! ఆ చెప్పేదేమిటో ఆయనకే చెపితే— పెద్దవారు చెప్పారని బావగారు ఆగి పోతారేమో — ప్రయత్నించరాదూ!?" అంది, చురక అంటించినట్టు.

అంత చిన్నపిల్ల — అలాంటి కొంచెం సమాధానం చెబుతుందని వూహించని — ఖాతూన్‌బీబి క్షణంలో తేరుకొని "ఇంకా నా పెద్దరికం ఎవరికి కావాలి! ఏదో పెళ్ళి కాకముందంటే— ఎవరేం చెప్పటానికైనా — వాళ్ళు ఆ మాట వింటారన్నైనా ఆశుంటుంది! ఇప్పుడు మేమెవరికి కావాలి!" అంది జీనత్‌వైపు కొరకొరాచూస్తూ.

జీనత్ భర్తతో కలిసి హైదరాబాదు దాకా వెళ్ళటం— షరీఫ్ వదిన ఖాతూన్ బీబీకి కడుపు మంటగా వుంది.

"ఒంటరిగా ఎలా వొక్కతే తిరిగి వస్తుందో ఏమో! రోజులు అసలే బాగా లేవు!" అంది అక్కడికి— తనెంతో జీనత్ హితైషిలాగా. స్టేషన్‌కు— రవూఫ్— షరీఫ్ అన్న రఫీ వచ్చి బండెక్కించారు.

"అన్నయ్యా! జీనత్‌ని కాస్త జాగ్రత్తగా చూసుకోండి!" అన్నాడు షరీఫ్.

షరీఫన్నయ్య కాస్త భార్యా విధేయుడు, అందరూ భయపడ్డట్టు తనూ భార్య ఖాతూన బీబీ నోటికి జడుస్తాడు. ఇతరులు కాస్త ఎదురు తిరగటానికి సాహసిస్తారు. కాని తనకు భర్తగా ఆ స్వేచ్ఛా లేదని, లోలోపల బాధపడతాడు

"అలాగే తమ్ముడూ! జీనత్ అంటే ఒకటి నువ్వంటే ఒకటేనా!" అన్నాడు రైలు కదలుతుండగా రఫీ.

ఆ ఫస్ట్ క్లాస్ కంపార్టుమెంట్‌లో వాళ్ళు యిద్దరే వున్నారు.

"ఏమిటో యీసారి ట్రయిన్ పెద్దగా రష్ లేదు" అంటుండగా పోర్టర్ వెంటనే "ఇయ్యాల అమావాశ్య బాబూ! అందుకని జనం ఎవల్లూ పెయాణం సెయ్యరు" అన్నాడు అసలు సంగతి చెబుతూ.


భర్తతో ఏమేమిటో చెప్పాలని మనసులో ఆవేదన! కాని ఏమీ చెప్పలేని అసహాయత.

బెజవాడ స్టేషనులో షరీఫ్ వెళ్ళి హిగ్గిన్ బాథమ్స్‌లో 'ది డార్కెస్ట్ డేస్' అన్న యింగ్లీషు పుస్తకం తెచ్చాడు

"జీనత్— ఇది యుద్ధం వలన— ఆ యుద్ధంలో పాల్గొన్నవాళ్ళ కుటుంబాలు పడ్డ నరక యాతనలు వర్ణించే పుస్తకం. ఇది రెండో ప్రపంచయుద్ధం తరువాత వాతావర్ణాన్ని వర్ణించినా ఇది కాలాతీతమైన పుస్తకం ఇది నేను చాలాసార్లు చదివాను. అనేక మందికి నేను స్వయంగా కొని ప్రెజెంట్ చేశాను" అన్నాడు. జీనత్ ఆ పుస్తకం ఎంతో ఆప్యాయంగా తీసుకుంది.

రాత్రి తెల్లవార్లూ భార్యా భర్తలు ఏవో కబుర్లు చెప్పుకుంటూ గడిపారు. షరీఫ్ తెచ్చిన బ్రెడ్ అలాగే వుండిపోయింది.

ఇద్దరికీ కొంచెం తెల్లవారుతుండగా— మగతగా నిద్ర పట్టింది. భాటపేటలో ఎవరో తమలాంటి యువ దంపతులె ఎక్కారు. ఉదయం ఏడు అవుతుండగా వాళ్ళ గ్రాన్సిస్టర్ వార్తల్లో వాళ్ళు విన్న విషయం—




# వి ము క్తి

"పాకిస్తాన్ ఇండియామీద యుద్ధం ప్రకటించింది'' అన్నది!

జీనత్ ఆ వార్త వింటూనే— "ఏమిటండీ— ఏమిటి వార్తల్లో చెప్పింది?''— ఆతురతతో అడిగింది జీనత్

"పాకిస్తాన్ యిండియా మీద యుద్ధం ప్రకటించిందట! శత్రుబలాన్ని ఎదుర్కొనటానికి— భారత ప్రభుత్వం తప్పనిసరిగా యుద్ధరంగంలోకి దిగాల్సివచ్చింది!'' అంది ఆ ట్రాన్సిస్టరు చేతిలో పెట్టుకొని వింటున్నావిడ.

"ఏమిటి యుద్ధమా! అందుకనా, యీాయనకు టెలిగ్రాంయిచ్చి పిలిపించింది.



'అయితే యీాయన యుద్ధానికి వెళ్ళుతున్నాడా? ఇలా టెలిగ్రాఫిక్ ఆర్డర్సిచ్చి పిలవనంపినపుడే యుద్ధానికి పిలుస్తున్నారేమోనని యీాయనకు ముందేతెలుసా? తెలిస్తే మాట మాత్రం చెప్పలేదే! భార్యకీ యిలాటి విషయాలు చెప్పకూడదేమో! ఇనన్నీ ముందే తెలిసిన మనిషి యింత నిబ్బరంగా ఎలా వుండగలుగుతున్నాడు! అందుకేనా— యుద్ధానంతర పరిస్థితిని వివరించే 'ది డార్కెస్ట్ డేస్, (చీకటి రాత్రులు) అన్న పుస్తకం తెచ్చి— చదవమంది! పైలట్‌గా—యుద్ధరంగంలో తనకెంత భయంకర భవిష్యత్ వున్నదో తెలిసే, యీాయన యింత నిమ్మకు నీరెత్తినట్టు అంత అలజడిని మనసులో దాచుకొని— యింత గంభీరంగా ఎలా వుండగలుగుతున్నాడు!!'' అనుకొంది జీనత్.

ఇప్పుడు షరీఫ్‌ని చూస్తుంటే ఆమెకు దుఃఖం ఆగటంలేదు! "యుద్ధరంగంలో ఆయనకేదన్నా అయితే—నా గతేమిటి'' అన్న —ఆలోచన రాగానే ఆమెకంతా శూన్యంగా —భవిష్యత్తు గాఢాంధకార మయంగా—తను ఒంటరిగా— వైధవ్యంతో భగవాన్— ఆలోచించ లేకపోతోంది జీనత్

షరీఫ్ ఎప్పుడు నిద్ర లేచాడో 'జీనత్! నెక్స్ట్ హాల్ట్ సికింద్రాబాద్, బెడ్ అది సర్దేదాం! గెట్ రడీ!'' అన్నాడు మామూలుగానే.

"వార్తలు విన్నారా?'' అడిగింది జీనత్.

"ఏం వార్తలు? ఏమిటంత యింపార్టెంట్ న్యూస్!

"పాకిస్తాన్—యిండియామీద యుద్ధం ప్రకటించింది!''

"అయితే పొట్టేలు కొండను ఢీకొనబోతూంది! ఫలితం—యుద్ధం ముగియకుండానే పసిపిల్లవాడు కూడా చెప్పగలడు!'' అన్నాడు షరీఫ్—అదేదో క్రికెట్ మ్యాచ్ స్కోర్ చెప్పినంత తేలిగ్గా.

జీనత్ దిగ్భ్రమ చెందింది—షరీఫ్ మనస్తత్వానికి "అయితే అన్నీ తెలిసే— అనవసరంగా నన్ను కంగారుపెట్టి ఏడ్పించటం యిష్టంలేకే— యీాయన యీా విషయం దాచారు!'' అనుకుంది, భర్త మనస్తత్వం అర్థం చేసుకుంటూ.

కాని ఆవిడ మనసంతా ఏదో భరించరాని ఆవేదన నిండుకొంటూంది.

సికిందాబాద్ స్టేషనులో దిగుతూనే —"హలో!'' అన్న కంఠం విని— భర్తతో పాటు తలఎత్తి చూసింది. ఎర్రగా ఆరడుగుల ఎత్తుతో— యూరోపియన్‌లా —నల్లకళ్ళజోడు విస్కర్స్—హిప్పీస్టైల్ వైట్ పాంట్— ఫుల్‌హాండ్ వులెన్ స్వెట్టర్—లో — యువకుడు ముందుకొచ్చి చనువుగా షరీఫ్ చేతిలో సూట్‌కేస్ లాక్కున్నాడు.

"ఏమ్రిటా నువ్వు! ఏమిటి యిలా — రంగులు మారుస్తున్నావ్! ఆ బై దిబై — మీట్ మై మిసెస్ - జీనత్!'' అంటూ పరిచయం చేశాడు జీనత్‌ను

జీనత్ తలవంచి 'ఆదాబ్' —అంది — ముస్లిమ్స్ ధోరణిలో.

"ఆదాబ్! ఆదాబ్! భాబీ సాహెబా! ఆదాబ్!'' అంటూ జీనత్ చేతిలో చిన్నబుట్ట లాక్కున్నాడు, ఉమర్.

ఇతనెవరో కాస్త అతి చనువు మనిషిలా వున్నాడు అనుకుంది, జీనత్ — సిగ్గుపడుతూ.

"బయట నా కారు రడీగావుంది! మీరు సరాసరి "మా మేట్రిమోనియల్ హౌస్‌లో దిగండి!'' అన్నాడు కారులో సామాను పెడుతూ.

"నాకు పెళ్ళయ్యిందిరా— ఇంకా మాకు మేట్రిమోనియల్ హౌస్ ఎందుకురా?''— అన్నాడు, షరీఫ్ నవ్వులాటగా.

"నాకు కాలేదుగా! బై దివై ... నీ మేరేజ్‌కి రాలేకపోయాను! తెలుసుగా — ఫారిన్ టూరిస్ట్స్ చాలామంది వచ్చారు! వాళ్ళతోనే సరిపోయింది! సారీ ఫర్ ది యాబ్‌సెన్స్! బట్ కంగ్రాట్స్ అండ్ విష్ యు ఎ హ్యాపీ మేరీడ్ లైఫ్!'' అన్నాడు క్లుప్తంగా.

"యూ- అని నా కొక్కడికే చెబుతావేరా!— ఇక్కడ మీ భాబీ కూడా వుంది! 'టు యూ బోత్' - అను!'' అన్నాడు షరీఫ్ యింకా ఎగతాళి ధోరణిలోనే.

"యూ అంటే— నీవు, మీరు- అన్న రెండు అర్థాలున్నాయిరా షరీఫ్. వాట్

భాబీ- డు యు యగ్రీ?''— అంటూ జీనత్‌వైపు సమాధానంగాచూశాడు. జీనత్ నవ్వి వూరుకుంది.

''ఏరా! ఉమర్! దేశమంతా తిరిగి — దేశ విదేశీయులకు పెళ్ళిళ్ళు చేస్తున్నావ్ — నీవు పెళ్ళి చేసుకోవా?''

''దేశ కళ్యాణార్థం - ప్రస్తుతం నా పెళ్ళి వాయిదా వేశాను! చెప్పా పెట్టకుండా నీలాగే ఎప్పుడో ఛాన్సు తగిలితే— అది నా తప్పుకాదు!'' అన్నాడు.

కారు వచ్చి రెండతస్తుల భవనంముందు ఆగింది.

''డౌన్ ఫ్లోర్‌లో ఆఫీసు! పైన గెస్ట్ రూమ్స్ —అన్నీ ఎయిర్ కండీషన్డ్‌వే — కమాన్!'' అన్నాడు ఉమర్ తను ముందు నడుస్తూ.

ఇంతలో ఇద్దరు నౌకర్లువచ్చి, డిక్కీలో సామానులు పైకి మోసుకెళ్ళారు.

''మీరు స్నానం అవీ కానివ్వండి! నేను యీలోపు బ్రేక్‌ఫాస్ట్ యిక్కడికే తెప్పిస్తాను! గెట్ రెడీ!''— అంటూ, బయటికి వెళ్ళిపోయాడు.

''ఎవరండీ — యీయన— కాస్త వింత మనిషిలా వున్నాడు! కాస్త చనువెక్కువను కుంటాను?'' అంది జీనత్.

''నాకు వీడు చిన్నప్పటినుంచి క్లాస్ మేట్! అయినా నాకు వీడు అర్థంకాలా! కాని నువ్వుమాత్రం వీణ్ణిచూసిన పావు గంటలోనే— వీడిని బాగనే యసెస్ చేశావ్! వీడేం చేస్తుంటాడనేది చెప్పడు! చెప్పింది ఏదీ చేస్తాడనీ అనుకోను. ప్రస్తుతం ఈ మేట్రిమోనియల్ హౌస్ నడుపుతున్నాడు. వీడి ఆఫీసు అదీ చూస్తే కాస్త మంచి యిన్‌కం వున్నట్టే వుంది. లేకపోతే యీ కార్లూ, నౌకర్లూ పైగా హైదరాబాద్ లాంటి యీ కాస్ట్లీ ప్లేస్‌లో'' అన్నాడు షరీఫ్ తనకు తెలిసింది, తను వూహించింది చెబుతూ.

జీనత్ మొదట కాలకృత్యాలు ముగించి వచ్చేసరికి షరీఫ్ ప్రక్క గదిలో ఫోనులో మాట్లాడు తున్నాడు. జీనత్ తలుపు దగ్గరకు వెళ్లింది. మాటలు వినబడు తున్నాయి.

''ఆ...ఆ! ఎయిర్ పోర్ట్‌కి వంటిగంటకే

### గ మ ని క

వ్యక్తులపేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరుపైన లేదా కార్డుపైన ఉదహరిస్తూ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, గాంధీనగరం, విజయవాడ — 520 003 అన్న చిరునామాకి పంపండి. —సం.









# వారఫలం

మహేష్

**31-3-1978 శుక్రవారం మొదలు**
**6-4-1978 గురువారం వరకు**

**మేషం :—** వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభించగలవు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

**వృషభం :—** సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. చికాకులు ఏర్పడతాయి. వారంమధ్యలో నూతన వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారల్లో కార్యభారం పెరుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

**మిధునం :—** ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు. లాభదాయకంగా ఉంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు

**కర్కాటకం :—** రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పోటీవారితో వాదప్రతివాదాలు తగవు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది.

**సింహం :—** వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి మిత్రుల సహాయం లభిస్తుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతిలభిస్తుంది.

**కన్య :—** మీ మంచితనమే మీకు ఇబ్బంది కలిగించగలదు. బంధుమిత్రులను కల్సుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

**తుల :—** వృత్తిలో పోటీవారిపోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి పోటీవారిలో గౌరవం బాగుంటుంది. మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం :—** భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

**ధనుస్సు:—** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు లందగలదు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

**మకరం:—** వ్యతిరేకమైన వార్తలను వింటారు. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతిలభిస్తుంది. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

**కుంభం:—** మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి రావలసిన డబ్బు అందుతుంది వారం మధ్యలో శ్రమ కలుగుతుంది మీ తాలూకు వస్తువులు పోవచ్చును వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**మీనం.—** అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి మీ ప్రయత్నాలు ఫలించగలవు వారం ఆఖరులో వచ్చిన అవకాశాలుకూడా జారిపోవచ్చును. స్త్రీలకు— కుటుంబవ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. బంధువులను కల్సుకొంటారు ✶

## విముక్తి

వస్తాను. అక్కడైనా జాయినింగ్ రిపోర్టు యివ్వొచ్చు. ఇంకెవరెవరు వచ్చారు రణధీర్, కపాడియా, పట్నాయక్ అప్పడే వచ్చి రిపోర్టిచ్చేశారా! టెలిగ్రాఫిక్ మెసేజ్ రాగానే అనుకున్నా— ఏదో వార్ ట్రబుల్ అని! మా మిసెస్‌కి చెబితే కంగారు పడుతుందని నేనే చెప్పలా! ఓకే. ఒన్ ఓ క్లాక్‌కి వచ్చేస్తున్నా థ్యాంక్యూ!'' అంటూ ఫోను పెట్టేసి లేచాడు.

వీపు తిప్పంగానే జీనత్ చేతిలో దువ్వెనతో కురులు దువ్వుకుంటూ నిలబడివుంది.

తన సంభాషణ పూర్తిగా విని వుంటుందని అర్థం చేసుకున్న షరీఫ్— మొదట షాక్ తిన్నట్టు మొహం పెట్టుకున్నాడు.

''జీనత్ నేను ఒకసారి మా ఆర్మీ ఆఫీసుకి వెళ్లి కొన్ని ప్రిలిమినరీస్ పూర్తి చేసుకు వస్తాను'' అంటూ బయటికి వెళ్లిపోయాడు

జీనత్‌కు ఉమర్ పంపిన చపాతీ కూర, బ్రెడ్— ఆమ్లెట్— ఆకలిగావున్నా సయించలేదు.

ఇంకా షరీఫ్ వెళ్లటానికి మూడు, నాలుగు గంటల వ్యవధే వుంది. కాలం గడుస్తున్నకొద్దీ ఆమె మనస్సు పరిపరి విధాల పోతూంది.

''ఆయన కేదన్నా అయితే— నాగతేమిటి? నా భవిష్యత్తేమిటి? అన్న దానికి సమాధానం లేదు! నా అన్న ఆత్మీయుడు— సహృదయుడు— నా కింకా ఎవరున్నారు ? ఎవరి అండన నేను బ్రతకాలి!'' అన్న ప్రశ్నలు ఆమె మస్తిష్కాన్ని వేడెక్కిస్తున్నాయ్!

షరీఫ్ పన్నెండింటికి తిరిగి వచ్చాడు, మనిషిలో ఏ మార్పూ లేదు

యుద్ధ రంగానికి వెళుతున్న పైలట్ వాలకం లేదు, అతనిలో ఎక్కడా! ఏదో పిక్‌నిక్‌కి హుషారుగా బయలుదేరుతున్నంత సంబరంగా వున్నాడు, ఫ్రిగా.

భోజనం అయిందనిపించింది జీనత్, భర్తతో కలిసి రెండు చపాతీలు తిని.

ఉమర్ బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కి వాళ్లను చేర్చాడు.

అప్పటికే అక్కడ చాలామంది తమతమ ఆప్తులకి వీడ్కోలు యివ్వటానికి వచ్చి వున్నారు.

అందులో వృద్ధాప్యంలో వున్న తల్లులున్నారు, గర్భిణిగా వున్న భార్యలున్నారు.

తమ తండ్రులు ఎక్కడికి వెళుతున్నారో తెలియక చాక్‌లెట్లు తింటూ వీడ్కోలు చెబుతున్న పసిపిల్లలున్నారు. కొందరు ఆడవాళ్ళు బిగ్గరగా ఏడుస్తున్నారు. ఎంధువులు మిత్రులు వాళ్ళకి ధైర్యం చెబుతున్నారు.

అలాంటి వాతావరణం చూడటం జీనత్‌కు అదే ప్రథమం. దేశ క్షేమం కోసం ఎందరు తల్లులు తమ బిడ్డల్ని— ఎందరు భార్యలు తమ భర్తల్ని - ఎందరు పసిపిల్లలు తమ తండ్రుల్ని, త్యాగం చేస్తున్నారు—అనుకుంది.

(ఇంకా వుంది)




వెయింగు మిషన్‌లో పది పైసలువేసి బరువు చూసుకున్నాడుబోసు. క్రిందటి నెలకన్నా ఒక పౌను బరువు తగ్గాడు. వెట్నార్రి టికెట్ వెనకాల చూసాడు. 'త్వరలోనే అదృష్టం కాచుకొని వుంది. సిద్ధంగా వుండండి' అని వున్న ఆ వాక్య విన్యాసాన్ని చూసి అతని దిగులు విగిరి పోయింది.

ఫటాఫట్! ధనాధన్ !

—అంటూ అదృష్టం వీపుతట్టి తరుణం ముంచుకొని వచ్చిందన్నమాట:

అదృష్టాన్ని మించిన అందం జీవితంలో మరేమి వుంటుంది? అందుకేగదా ఇన్నాళ్ళ ఈ నిరీక్షణ! ఆనందంలో తేలిపోతూ అలా అలా నడిచి 'టాయిలెట్'లోకివెళ్ళి అద్దంలో మొహం చూసుకున్నాడు, బోసు

ఆ ఆనందం క్షణాలలో ఆవిరయి [illegible] పోయింది.

పీక్కుపోయిన చంపలు. లోతుకుపోయిన కనులు. ఆ కనుల చుట్టూరా గుండ్రంగా [illegible] గీతలు. అప్పుడే మొదలయిన బట్ట తలమీద తెల్లపడుతున్న వెంట్రుకలు. ముప్పయి సంవత్సరాలకే తొంగిచూస్తున్న ముసలితనం !

ఏదెవడు ?

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఈ దిగులు [illegible]

కట్టాలి. లేకపోతే ఇది మనిషిని పీల్చి పిప్పి చేసి అనాకారిగాచేసి పారేస్తుంది అతడ్ని విరుచుకుని ముక్కలు ముక్కలుగా నంజుకుని తింటుంది.

అందుకని సంతోషాన్ని ఆహ్వానించాలి, సంతోషం కావాలంటే అదృష్టం ధనాధన్ మంటు వీపుమీద ఒక తన్ను తన్నాలి. అప్పుడుగాని ఈ దిగులు ఫటాఫట్‌మని ఛిన్నా భిన్నమై ఎగిరిపారి పోతుంది.

అదృష్టం.

అందమయిన కన్నెపిల్ల వంటిది అదృష్టం!

చార్మినార్ వెలిగించి కన్నెరూపంలోని అదృష్టదేవతని గురించే ఆలోచించేడు బోసుబాబు. ఆ ఆలోచనలో తళుక్కున మెరిసింది కమల! ఖమ్మంలో బోసుబాబు ఇంటర్ చదువుకునే రోజుల్లో వాళ్ళ నాన్న ఆఫీసరుగా వుండేవాడు అప్పుడు బోసుబాబు బట్ట నలగనిచ్చేవాడు కాదు. అందమయిన క్రాపుని చెరగనిచ్చేవాడు కాదు. నల్గురు ఆడపిల్లల మధ్య ఒక్కడే మగవాడు, అతను! అందువలన అతను కోరితే కొండమీద కోతి దిగివచ్చేది. మల్లెపూవులాంటి తెల్లటి బట్టలు అతని పసిమివర్ణం ముందు వెలవెలపోయేవి.

సున్నితంగా సుతారంగా వుండే బోసుబాబు అందంగా ఆనందంగా వుండేవాడు. ఆకర్షణీయమయిన అతని అందమయిన విగ్రహాన్ని కన్నెపిల్లలు దొంగచూపులతో ఓరకంటితో దోచుకోవాలనుకునేవారు.

కమల అన్న ఆ వూళ్ళోనె ఒక ఆఫీసులో యూ. డి సీ. గా వుండేవాడు. అతనికి నల్గురు పిల్లలు. పేద సంసారం అందువలన అందమయిన కమల సౌందర్యం నివురు గప్పిన నిప్పులాగ చిరుగుపాతల క్రింద కప్పబడి వుండేది. అన్నట్టు వాళ్ళఇల్లు, బోసుబాబు ఇంటిప్రక్కనే వుండేది.

ఆ కమలని అయస్కాంతంలాగ ఆకర్షించేడు బోసుబాబు. అందువలన ఆమె ఓరకంటితో వాల్చూపులతో అతన్ని చూసేది. అది గమనించి నవ్వుకునే వాడు బోసుబాబు. కమలకి పుస్తకాల పిచ్చి ఎక్కువ. ఆ పుస్తకాలలోని అందమయిన పొడుగయిన, బాగా డబ్బు కలిగిన హీరోలంటే కమలకి ఎంతో ఇష్టం. ఆ హీరోలకి ప్రతినిధిగా కమల కంటికి కనపడేవాడు బోసుబాబు. తెలుగు నవలల్లోని హీరోలలో వున్న అసాధారణమయిన గొప్ప గొప్ప లక్షణాల నన్నిట్నీ అతనిలో వూహించుకునేది కమల.

కమల చురుకయిన పిల్ల. వసంతంలాగ మీది కొచ్చిన వయస్సు అందువలన ఎస్. ఎస్. సీ తోనే ఆమె చదువు మాన్పించి సంబంధాల కోసం వెదుకుతున్నాడు ఆమె అన్న. ఆ బరువు అటువంటిది.

కమల చూపుల్లో అయస్కాంతాలుండేవి. ఆమె ఎర్రని చెక్కిళ్ళలో గులాబీ బాలలు నవ్వుతు కవ్వించేవి శలాక లాగున్న ఆమె కుదమట్టమయిన శరీరం యవ్వనపు పొంగులో కొత్త కొత్త అందాన్ని పోగేసుకుని కవ్విస్తున్నట్టుండేది. ముఖ్యంగా— ఆమె ఎర్రని తడి పెదాలు బోసుబాబు గుండెల్ని పట్టి లాగేవి.

అందువలన కవ్వించే కమల పలకరింపుకి బోసుబాబు బదులు పలికాడు. పలికరింపులు కాలక్రమాన పులకరింపులుగా ఎదలలో మధువుల చిలకరింపులుగా మారి గుండెల్లో గుబగుబల్ని రేపేయి.

ఒకరోజు రాత్రి బోసుబాబు గుండెల మీద పుస్తకం పెట్టుకుని చదువుకుంటున్నాడు. కొత్త సినిమా విడుదలయితే చూడాలని ఇంట్లో అందరూ అది చూడటానికి వెళ్ళేరు. అతని గది తలుపు తీసిన చప్పుడయింది. ఉలికిపడి చూసేడు బోసుబాబు. కమల!

'కమలా! నువ్వా! అన్నాడు బోసు.

'ఆఁ నేనే' అని నవ్వింది కమల. కాని ఆ నవ్వులో దిగులు!

'ఇవేళప్పుడు నువ్వా?!'

'అవును. ఇవేళప్పుడు నేనే ఇంట్లో ఎవరూ లేకపోవటం మన అదృష్టం కాని ఈ అదృష్టం వెనకాలనే భయంకరమయిన దురదృష్టం పొంచివుంది. అందుకే ఇలాగ పరిగెత్తి నీ దగ్గరకి వచ్చాను 'అని ఆ దురదృష్టం గురించి చెప్పింది కమల

కమల అన్న ఒక సంబంధం తెచ్చాడు. రెండో పెళ్లివాడు. బాగా ఆస్తిపాస్తులున్నాయట. మంచి ఆఫీసరు ఉద్యోగం మొదటి సంబంధం భార్య చచ్చిపోయింది గుండె జబ్బుతో. ఆ సంబంధానికి పిల్లలు లేరు. అతను కమలని చూసి ఇష్టపడ్డాడుట. అందువలన వీలయినంత త్వరలో పెళ్ళి చేసి కమల్ని పంపేయాలని ఆమె అన్న త్వరపడుతున్నాడట

బోసుబాబు తాపీగా అంతా విన్నాడు.

'ఇప్పుడేం చేద్దామంటావు?' అని అడిగాడు కమల తెల్లపోయింది వెంటనే సిట్టూర్చింది.

'ఇంకా అర్థం కాలేదా! మనిద్దరం పారిపోయి పెళ్లి చేసుకుందాం.' అంటు తన నిర్ణయాన్ని చెప్పేసింది

బోసుబాబు ఆలోచనల్లో పడ్డాడు.

తనది సుఖవంత మయిన లోటులేని జీవితం. తల్లిదండ్రులు తనంటే ప్రాణాలు ఇస్తారు తను పెద్ద పెద్ద చదువులు చదివి తండ్రిలాగా ఆఫీసరుద్యోగం చెయ్యాలని వాళ్ళ కోరిక అదృష్టం తనకోసం కని పెట్టుకుని వుంది. చేతిలోవున్న బంగారు భవిష్యత్తుని కాదని తెగింపుతో చీకట్లోకి ఉరికితే...!?

'ఏమిటింకా ఆలోచన?' అంది కమల ఆదుర్దాగా.

'నేను ఆలోచించుకోవాలి, కమలా!' అన్నాడు కమల స్వరాన వెనుదిరిగింది. కోపంతో ఆమె మొహం ఎర్రగా అయింది. 'నన్ను అర్థం చేసుకో కమలా! ప్లీజ్'' అన్నాడు

'నాకు అంతా అర్థమయిందిలే' అంది

## వలయం

నీకు హృదయం సమర్పించుకుని
బీదవాణ్ణైపోయాను;
బీదవాణ్ణైపోయి
నీచే తిరస్కరింప బడ్డాను.
నీకు మనసప్పగించేసి,
అలుసైపోయాను;
అలుసయిపోయి
నీ పరిహాసం పాలయ్యాను
నీకు పూజలు చేసి
భక్తుణ్ణనిపించుకున్నాను:
భక్తుణ్ణనిపించుకుని
నీకు లొంగిపోయాను.
నీ దయకోసం ఎదురుచూస్తూ
విసిగి విరాగి నయ్యాను;
విరాగినై విసిగి
మళ్లీ నిన్ను ఆరాధిస్తున్నాను.

— భాస్కర వేణుగోపాల్.

కమల పరుషంగా. 'ప్లీజ్ కమలా!' అన్న అతన్ని విదిలించి— 'నువ్వు పిరికి వాడివి. పిరికివాడు ఎదురయిన అదృష్టాన్నే అందుకోలేడు! అతడు జీవితంలో రాణించలేడు. నీవంటి వాడ్ని కోరుకోవటం నా దౌర్భాగ్యం. ఇప్పటికయినా నిజం గ్రహించగలిగినందుకు నాకు సంతోషంగానే వుంది' అని వెళ్ళిపోయింది కమల.




తను పిరికివాడా!? ఏమో!

ఈరోజుకీ ఆ కమల రూపం అతని మనసులో స్పష్టంగా ముద్ర వేసుకునే వుంది. కమల పెళ్ళికి అతను వెళ్ళలేదు. మొహం చెల్లక, ఆ రోజు ఏదో పని కల్పించుకొని వరంగల్లు వెళ్ళాడు.

ఆ తర్వాత—

మరల కమల కన్పడలేదు.

ఎలాగ వుందో?

ఆ రెండో పెళ్ళి మొగుడితో ఎన్ని అవస్థలు పడుతూ వుందో?! పాపం! పూర్ గరల్! ఆ రోజు తనకోసం ఎంత గిలగిల్లాడింది. తను మూర్ఖంగా ప్రవర్తించాడు. అయినా తననే మనసులో నిల్పుకుని కుమిలిపోతూ చిక్కి శల్యమై— ఆ మొగుడుతో నరక యాతనల్ని పడుతూ— దిగులుతో ఎక్కడో కాలం గడుపుతూ వుండి వుండాలి. పాపం కమల.

ఆ కమల ఇప్పుడు కనపడితే...

ఎంత బాగుండును?

తనని చూసి సంతోషిస్తుంది. ఆనందంతో కళ్ళలో వూరిన కన్నీరు అణచుకోలేకపోతుంది. తను ఆమెని ఓదార్చాలా? ఎలా? ఆ ఓదార్పే మహా అదృష్టంగా భావించి సంబరపడుతుంది. ఎడారిలాంటి ఆ బ్రతుకులో తను తిరిగి కనపడటం— ఆమె గుండెలపై పన్నీరు చిలకరించినట్లవుతుంది. కన్నెవయసులోని మధురమయిన ఆ కలల్ని తిరిగి తిరిగి తలపుకి తెచ్చుకుని ఎంతో ఇదవుతుంది. ఆ మొగుడు— ఆ ఓల్డ్ ఫెలో చూడకుండా తనవంక చూసి చిరునవ్వు నవ్వుతుంది.

ఆ కమల మరల కనపడితే ఎంత బావుండును!

అనుకుంటూనే— ప్లాట్ ఫారం మీద నడిచాడు బోసు. ఏదో రైలు వచ్చి ప్లాట్ ఫాంమీద ఆగింది, జనం గుంపులు గుంపులుగా దిగి వస్తు వున్నారు.

ఇంతలో—

ధనాధన్

అని గుద్దేసాడు బోసు.

ఒక పొడుగాటి శాల్తి పొట్టని గుద్దేసాడు బోసు.

'సారీ!'

'షటప్. కళ్ళు తెరుచుకుని నడువ్' అంటూ గుద్దురిమింది ఆ విగ్రహం నుస్పని కౌర్లిన్ షర్టుని టక్‌చేసి ఖరీదుగా బరువుగా నడుస్తున్నాడు వాడు.

'నువ్వే షటప్ రాస్కెల్. నీ కళ్లేమయ్యాయిరా?' అనుకుని 'సారీ అన్నానుగా. సారీ మై డియర్ సారూ' అని నవ్వాడు. బోసుని ఈగలాగ దులపరించుకుని వెళ్ళిపోయాడు వాడు వాడి చేతిలో ఖరీదయిన బాటిలుంది వీడి కంటే బాగా బలిసిన పెళ్ళాం పంది' తరిమి వుంటుంది వీడ్ని నీళ్లకోసం సిగ్గుశరం లేకుండా వీడు ఆ వాటర్ బాటిలు పుచ్చుకుని పరుగెత్తుతున్నాడు, ఆ నీళ్ళు పట్టుకుని వెళ్ళి ఆ పెళ్ళానికి అందించపోతే— వీడు చలిజ్వరం వచ్చినవాడిలాగ, ఆ పొట్ట కరిగేలాగ పరుగులు పెట్టాలి అదీ వాడి ఏడుపు,

నీ ఏడుపు నువ్వు ఏడ్వరా బ్రదర్ కాదని ఎవరూ అనరు. కాని నావంటి మర్యాద స్తుడిమీద ఆ నోటి దురుసు ఎందుకు? ఆ పొగరు ఏల? తళతళలాడే ఆ బట్టల్ని చూసుకునా? మిసమిసలాడే ఆ శరీరాన్ని చూసుకునా? ఆ బట్ట రేపే చిరిగిపోగల్దురా. ఆ పొట్ట వళ్ళు ఒకనాటికి ముడతలుపడి జారి వ్రేలాడి అసహ్యం గొల్పుతుందిరా, అది గ్రహించి కళ్ళు తెరిచి నడవరా నాయనా!

'ఏమండీ?'

ఒక బాగా పరిచయమయిన గొంతు పిల్చింది. టక్కున ఆగేడు బోసుబాబు.

'మిమ్మల్నే' కఠినంగా వుంది ఆ పిలుపు. దగ్గరకివెళ్ళి నిలబడ్డాడు.

'మీకు బుద్ధి ఏమన్నా వుందీ?'

లేదు.. తనకి బుద్ధి అనేది లేదు. అది వుంటే ఆనాడే ఆ కమలతోనే తను లేచిపోయి వుందును.

'మమ్మల్నిలాగ ఇక్కడ వదిలిపెట్టి ఏవిటీ షికార్లు? చంటిది ఇందాకట్నుంచి గోల గోలగా ఏడుస్తూ వుంది దానికి పాలు కావాలి. బాబిగాడు మంచినీళ్లో అని గోల ఈ గోలల్ని గురించి పట్టించుకొనేది ఏమన్నా వుందా?'

ఆ ఆజ్ఞని శిరసావహించి, మరచెంబు తీసుకొని బాబిగాడ్ని చేత్తోపట్టుకొని రెస్టారెంటు వయిపు నడిచేడు బోసు, బరువుతగ్గి గాలిలో తేలిపోతూ.

అపును అప్పట్నుంచే తను బరువు తగ్గిపోయేడు.

ఆడపిల్లలందర్కి పెళ్లిళ్ళు చేసేసర్కి నాన్న సంపాదించినదంతా కరిగిపోయింది. తను బి. ఏ పాసయేడు. అప్పుడే ఆయన పోయేడు. అదృష్టం వెక్కిరించి పారిపోయింది తను డిగ్రీ చేతపుచ్చుకొని రోడ్ల వెంట పడ్డాడు చెప్పులరిగేలాగ తిరగ్గా ఒక ఆఫీసరుగారి ఆఫీసులో గుమాస్తా వుద్యోగం దొరికింది. ఆ సంవత్సరమే పెళ్ళి అయింది. ప్రమీల తన అర్ధాంగి అయింది. ఒకటి రెండు మూడు నాలుగు—ధన్ ధన్మని నాలుగేళ్ళకే నల్గురు పుట్టుకు వచ్చేరు. వాళ్ళ ఆలనా పాలనా తిండీ తిప్పలూ,

రోగాలూ రొష్టులూ అప్పులూ పీడకలల్తో అలా గలాగ ఏడ్చు తిరిగేయి.

ప్రమీల నల్లగా వుంటుంది. అయినా నోరు పెద్దది. నోటితోనే చెలాయిస్తుంది.

కర్మగాలి ఇలాగ గుమస్తాగాడ్ని కట్టుకున్నందుకు ఇన్ని బాధలు వచ్చిపడ్డాయని బోసు బాబు ఎదటే బల గుద్ది చెప్తుంది.

నిదానం నిదానమె ప్రధానం. ఓర్పు







# బరువులు

ఓర్పు చాలా అవసరం. చాకచక్యం. చాకచక్యంగా సంసారాన్నినడుపుకురావాలి—అనుకుని అలాగే ఎడ్జస్టయిపోయి సాంసారిక జీవనాన్ని నెట్టుకువస్తున్నాడు బోసు.

మంచినీళ్లు తాగేక పేచీ పెట్టేడు బాబిగాడు.

'నాన్నా, నాకు అది కావాలి !

'ఏది కావాల్రా ?'

'ఏదో ఒకటి కావాలి—కొనవూ ?'

'వీపు పేల్తుంది వెధవా ఇంతలేవు నీకే ఏదోఒకటి కావాలని అంత ఇదయితే నాకెంత వుండాలి ?' అని కసురుకున్నాడు నిజంగానే వీపు పేలేస్తుందని బాబిగాడు నోరు మూసాడు

ఛంటి ముండకి పాలు తీసుకున్న మర చెంబుని ప్రమీల కందజేసేడు బోసు.

'నీళ్లండీ. నీళ్ళు కావాలి. త్వరగా పరిగెట్టండి.'

ఎందుకన్నట్టు చూసేడు.

'చెప్పేది మీక్కాదూ? చంటిగి బట్టలు ఖరాబు చేసేసింది. వెళ్ళి నీళ్ళు ట్రండి!'

అలాగేనని పరుగెట్టేడు బోసుబాబు కొళాయిదగ్గర నీళ్ళు పట్టి తెస్తూ వుంటే ఆగిన మెయిసు కంపార్టుమెంటు గుమ్మంలో నిల్చున్న ఆ మనిషిని చూసి వులికిపడ్డాడు బోసు. నీళ్లచెంబుని తెచ్చి ప్రమీల మొహాన కొట్టి ఆమె చెప్పేదేదీ వినిపించుకోకుండానే గిబగిబా పరుగెత్తి పోయేడు.

అవును.

ఆ మనిషి కమలే !

కమల వయ్యారంగా నిల్చుని కబుర్లు చెప్తోంది. ఆ కబుర్లు వింటూ ఇందాకటి రాస్కెల్— ఆ పొట్టివాడు వూకొడుతున్నాడు. కమల ఖరీదయిన చీర కట్టుకుని వుంది. దానికి మేచయిన జాకెట్టు తొడుక్కుని వుంది. చేతుల్ని ధగధగ మెరిసే రాళ్ల గాజులు, మెడనిండా ఎన్నో నగలు.

కమల నవ్వుతోంది.

ఆ పొట్టివాడు జోకు పేల్చినట్టున్నాడు

ఎదురుగా నిలబడిన బోసు బాబుని వాళ్ళిద్దరూ పోల్చలేదు. అంతలోనే 'ఎక్స్యూజ్మి జస్టె మినిట్' అని ఎంతో నొచ్చుకుని ఆ పొట్టివెధవ సిగరెట్ల దుకాణం పక్కకు వెళ్ళేడు. అతన్లాగే బాగా పుష్టిగున్న పర్సు

తీసి సిగరెట్టు పెట్టె కొంటున్నాడు. కమల నవ్వు మొహంతో అటే చూస్తూ వుంది

'కమలా!' అంటూ పిలిచేడు బోసుబాబు

కమల తల త్రిప్పి అతనికేసి చూసింది కాసేపు చూసాక అతన్ని గుర్తించింది

'ఎవరూ? నువ్వేనా? బోసూ?'

'ఆఁ. నేనే కమలా. నేనే.'

'ఏవిటోయ్! అలాగయిపోయేవు! ఏం చేస్తున్నావ్? ఎక్కడ వుంటున్నావ్?'

బోసుబాబు తన సొదంతా చెప్పేడు. అంతా నిర్లిప్తంగా వింది.

'కమలా! ఎట్లా వున్నావు?' అడిగేడు

'నాకేం? బాగానే వున్నానే?' నిర్లక్ష్యంగా సుతారంగా నవ్వింది.

'నాకు ఎప్పుడూ నువ్వే జ్ఞాపకంవస్తూ వుంటావు కమలా? నేను ఇంకా నిన్ను మర్చిపోలేదు. ఆనాటి మన సంగతులు ఇంకా నా మనస్సులో చెరిగిపోకుండా అలాగే వున్నాయి'

అతనే అలాగలాగ చెప్పుకుపోయాడు కమల అంతా వింటున్నట్టు నటించింది ఆమె దృష్టి అంతా ఆ పొట్టివాడి వయిపే వుంది. వాడు సిగరెట్ పెట్టె కొన్నాక ఒక డజను పోతుల్లాంటి చక్కెర కేళీలూ నాలుగు పగిలి విచ్చిన ఎర్రని దానిమ్మపళ్ళూ తీసుకుని మోసుకుని వస్తున్నాడు. వచ్చాడు 'ఎక్స్‌ప్రెస్సెక్కి. ఇవి స్టాండ్‌మీద పెట్టి వస్తాను' అని ఆ ఫస్ట్‌క్లాసు పెట్టెలో దూరబడ్డాడు.

కమల దృష్టి అంతా వాడిమీదే!

కొంప మునిగినట్లు గార్డు విజిలేసి పచ్చ జెండా వూపేడు.

బోసుబాబు మనసు పెరపెర లాడింది కమలా కమలా అంటూ ఆక్రోశించింది.

'కమలా! పిల్లలా?'

'ఆఁ. ఒక బాబు. వాడు హైదరాబాదులో పబ్లిక్ స్కూల్లో చదువుతున్నాడు'

'ఎక్కడ కాపురం వుంటం?'

'వైజాగు ఆయన అక్కడ రీజనల్ మేనేజరు బంగ్లా కంపెనీదే కారు కూడా ఇస్తారు మంచి సాలరీ. బంగ్లా ఏ. సి చేయించారు...'

'కమలా! నీకు ఆనందంగానే వుందా?'

కమల ఆశ్చర్యంగా— ఇదేం ప్రశ్న అన్నట్లు చూసింది. ఆ చూపుకి దోమలాగా చీమలాగా పీ య్యాడు బోసు. గుండె బరువుగా అయింది నోరు ఆర్చుక పోయింది.

డీజిలింజను కూత వేసింది.

'ఇన్నాళ్ల తర్వాత మరలా నిన్ను కలుసుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా వుంది కమలా. నీకూ అలాగే వుండి వుండాలి ..' ఆ మాట వినీ వినిపించుకోనట్లు ప్లాట్‌ఫాం పై చూసోంది కమల.

నేను పురుగునా? ఈగనా? దోమనా? అన్నట్లు ఇలా ప్రశ్నిస్తోందిఈ కమల: ఇది అంతా తనమీద కోపమా? బాధా? అనుకుని నవ్వు తెచ్చుకోబోయేడు బోసు.

ట్రెయిన్ బరువుగా కదిలింది

బరువుగా నిట్టూర్చేడు బోసు ఆఖరి ప్రశ్న. పెదాలమీద ఇందాకట్నించీ నిల్చివున్న ప్రశ్న. అడిగేసాడు.

'కమలా! నీకు ఎప్పుడయినా నేను జ్ఞాపకం వస్తూ వుంటానా? నన్ను తల్చుకుని నీకు బాధగా వుంటుందా?' అన్నాడు

చురుగ్గా చూసి గిర్రున లోపలికి వెళ్ళిపోయింది కమల. ట్రెయిన్ వేగంగా ప్లాట్‌ఫాం దాటి పోయింది.

హతాశుడై నిలబడిపోయేడు బోసుబాబు

గుండెలు బరువుగా మూగగా రోదించేయి. ప్లాట్ ఫాం ఖాళీ అయింది.

ప్రమీల ఎగిరి పడింది 'ఇదిగో మిమ్మల్నే మీకు బుద్ధి వుందా? ఇవతల నేను పిల్లల్తో సతమత మవుతూ వుంటే ఆ రయిలు దగ్గర కెళ్ళి ఆ కబుర్లేంటి? ఎవర్తి అది?'

'ఆ పొట్టి వెధవ అంత నేను బరువు తూగలేక పోయాను'

'బరువా?! ఏవిటది?'

'ఆఁ బరువే'

'నేను అడిగిందేమిటి? మీరు చెప్పేదేమిటి?'

బోసుబాబు తల వంచుకున్నాడు.

'ఎవరు ఆమె? మీ ఆఫీసరుగారి భార్యా'


'మా ఆఫీసరుగారి ఆఫీసరుగారి ఆఫీసరుగారి భార్య.'

బుగ్గన వేలేసుకుంది ప్రమీల వేసుకుని ఆలోచనలో పడింది. అప్పటికే బోసుబాబు ఆలోచనలో పడిపోయాడు. అతని శరీరం తేలికై అతి తేలికై గడ్డిపరకలాగ అయి గాలిలో తేలినట్లయింది. అవును గడ్డిపరకకి బరువేమిటి?!

హఠాత్తుగా జేబులోంచి చమట కంపు కంపు కొడుతు వున్న కరీ పులి తీసి మొహం తుడుచుకుంటున్నట్లుగా కళ్లలో వుబికిన నీటిని తుడుచుకున్నాడు బోసుబాబు

పీక్కుపోయిన చెంపలు, లోతుకుపోయిన కనులు, ఆ కళ్లచుట్టూ నల్లని గీతలు, బట్టతలమీది నెరుస్తున్న వెంట్రుకలు— ముప్పయ్యేళ్ళకే అలాగయిపోయిన బోసుగాడు నలభై దగ్గర పడుతున్నా యాపిలు పండులా నున్నగా పొట్టవేసుకు తిరుగుతున్న ఆ కమల మొగుడిముందు బరువు తూగలేక పోయాడు.

అందుకే ఫూలయ్యాడు- అన్నది గ్రహింపయేకనే బాధపడి కళ్లు తుడ్చుకోవలసినవాడయాడు బోసు!



## భుట్టో హిందువా ?!

పాకిస్తాన్ ప్రధాని (ఒకనాటి) జుల్ఫీకర్ ఆలీ భుట్టో హైందవుడని భారతీయుడని ఆయన పేరు ఘాసీరామ్ అనీ ఆయన పాకిస్తాన్‌కు గాని ముస్లిమ్‌కుగాని చెందినవాడు కానేకాదని యీనాడు పాకిస్తాన్ పత్రికలు రాస్తున్నాయట. భారతదేశానికి చెందిన దామోదర్‌గుప్త అనే ఆయన భుట్టో మా అల్లుడేనని కూడా అన్నారట. భుట్టో పాకిస్థాన్ను సర్వనాశనం చేశారని అన్ని పత్రికలూ యీనాడంటున్నాయట. నీరు పల్లమెరుగు నిజము దేవుడెరుగు గానీ పాలిటిక్స్ ఏమెరుగు??

## కథకి ముద్దు వెన్నెముక !

చట్టం ఎన్ పక్కం (చట్టం నా వైపు) అనే తమిళ చిత్రంలో ఫ్రెంచ్ నటి కాథరిన్ నటుడు కమలహాసన్ నటిస్తున్నారట. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా చూపించగానే యీ సినిమా నిర్మాత విజృంభించి దర్శకుని సహాయంతో ఇంగ్లీషు సినిమాల పద్ధతిలో వో ముద్దు సీను జామ్మని ప్రవేశ పెట్టేశారట. అదేమంటే కథకి యీ ముద్దు వెన్నెముక అన్నాడట. అయ్యో కథకే కాదు. జీవితానికే ముద్దు ఆయువుపట్టు. వెన్నెముక నంటిది. ఆ మాట కొస్తే . .

## టిక్కెట్టులేని బస్సు ప్రయాణీకులను పట్టుకున్న ఆదాయపు పన్నుశాఖ

నాభ—సమాన అనే వూరుల మధ్య మార్గంలో రోడ్డు కాపలా వేసిన పంజాబు ప్రభుత్వపు ఆదాయపన్నుల శాఖ అధికారులు వో బస్సునాపి తనిఖీ చేస్తే ఆ బస్సులో ప్రయాణం చేస్తున్న 71 మంది ప్యాసింజర్లకూ టిక్కట్టు [illegible]లేవట. అదేమని విచారిస్తే డబ్బుచ్చుకుండక్టరు టిక్కట్లివ్వ లేదన్నారట. ప్రయాణీకులు.

## రైల్లోనుంచి మాయమైన వేరుశనగమానె!

భారతప్రభుత్వపు డిఫెన్సు శాఖ అధికార పూర్వకంగా ఢిల్లీలో డెబ్బయ్యారున్నర లక్షల కిమ్మత్తు చేసే ఆంధ్రలిరవై య్యేడు టన్నుల వేరుశనగ నూని రైలు వేగన్లు కెత్తితే ఆ నూనె మొత్తం ఎక్కడో మధ్య మార్గంలో అదృశ్యమయి పోయిందట. దింపుకోవాల్సిన స్టేషనులో వేగను తలుపుల్తీసి చూస్తే లోపల ఖాళీట.

## పోస్టల్ భగవంతుడు

ఎడ్రస్సులు సరిగా రాయని వుత్తరాలను పరిశీలించే శాఖ ఢిల్లీ ఆఫసులో వో వుత్తరం భగవంతునికి రాసినట్టుందట. భగవంతుని చిరునామా సరిలేక, బట్వాడా కుదరకుండు పల్ల రాసిన వారికే తిరిగి పంపెయ్యాలని కవరు చింపిచూస్తే, లోపల ఒకదీనగాథతో బాటు డెబ్బయి అయిదు రూపాయలు నాకు పంపు దేముడా అని వుందట. డిపార్టుమెంటువారు జాలితో కరిగి, పోస్లె పాపమని చందాలు పోగుచేసి వో అరవై రూపాయలా అడ్రస్సుకు పంపితే, అది జేరిన వారంలో దేముడికే మరో కవరొచ్చిందట. చింపిచూస్తే భగవంతుడా నువ్వు పంపిన డెబ్బయ్యయిదులో పదిహేను రూపాయలూ నొక్కు పంపిన నా చిరునామా కవరూ కూడా పోస్టలువారు కాజేశారు అని రాసుందట.

## ప్రధానికి రాష్ట్రపతి సేవ !

ఇజ్రేలు ప్రధానమంత్రి బెగిన్ ఈజిప్టు చూడ వచ్చినప్పుడు ఈజిప్ట్ రాష్ట్రపతి అన్వర్‌సాదత్ తానే ఆయనకు కారు డ్రయివరుగా పని చేశారట. అనగా వూరిలో ఆ ఇజ్రేలు ప్రధాన మంత్రి తిరిగినపుడు కారు సాదత్ డ్రయివు చేశారట. వెరీ హంబుల్.

## కుక్కని అదుపులో పెట్టుకోనందుకు రు. 100 జరిమానా

అంబాలాలో ఒహాయన తను తన కూతురు బజారు కెళుతుండగా రోడ్డు పక్క నున్న వో టీషాపు యజమాని కుక్క అరుస్తూ తనను వెంబడించిదని కేసు పెట్టేసరికి ఫస్ట్‌క్లాసు జుడిషియల్ మేజిస్ట్రేటు కేసు విచారించి కుక్కనదుపులో పెట్టుకోనందుకు ఆ టీ షాపు యజమాని సుఖ్ లాల్‌కు నూర్రూపాయలు అపరాధం విధించారట పాపం సుఖ్‌లాల్ చాలా దుఃఖించి వుండుంటాడు.

## దయ్యంకాదు ! భూతంకాదు !


పరమానంద పూర్ అనే గ్రామానికి చెందిన వో హరిజనుడు తన భార్య చనిపోయిందని వూరందరికి ప్రకటించి, యథాశక్తి ఏడ్చి, ఆ శవాన్నిదహనం చేయు శక్తి తనకు లేదని మరో ప్రకటన చేసి, ఆ మేరకు మళ్లీ ఏడ్చాడట. పోన్లె పాపమనో నలుగురు శవాన్ని సాయం పట్టి వల్లకాడుకు చేర్చి చితిపేరుస్తుండగా ఆ హరిజనుని భార్య చివాలున లేచి యేక్యామె అని గద్దించిందట. ఆశ్చర్యంలో పడి, కాస్త తెందరాలే లేచిన వాడామె భూతమూ దయ్యమూ కాదని రూఢి చేసుకుని విషయం చెప్పింటోన్లే దిగవిడిచారట. ఆమె పిడిరాయిలా వుందట.

## మందీ మార్బలం 350

అమెరికా ప్రెసిడెంటుభారతదేశం సందర్శించినపుడాయనతో వచ్చిన మొత్తం జనమూడొందల యాభై మందట.

## విదేశీ అధినేతలపై దురాగతం

సిడ్నీలో కామన్‌వెల్త్ మహాసభలకు వచ్చిన ప్రపంచ దేశ అధికార నాయకుల నివాస భవనం ప్రాంతంలో 12 వ తేదీన వో బాంబు ప్రేలిందట. ఆ భవనానికి ఎదురుగా వున్న చెత్త తీసుకు వెళ్లే లారీలో ఆ బాంబు ప్రేలిందట. అది సామాన్యమయిన బాంబుకాదని, భయంకరమైన బాంబని నిపుణులన్నారట. బాంబు ప్రేలుడు ఫలితంగా నలుగురు చనిపోవడం భవనం ముందుభాగం కూలి పోవడం జరిగిందట. చనిపోయిన వారిలో ప్రపంచ దేశ ప్రతినిధు లెవ్వరూ లేరట. బాంబు ప్రేలిన సందర్భంలో ఒక ఇనుపరేకు ముక్క ఎగిరి వెళ్లి కొంచెం దూరంలో వున్న పోలీసుకు తగిలి, ఆయన్ను రెండు ఖండాలుగా చేసిందట. ఈ భవనంలో ఇంకా ఏమైనా బాంబులు పెట్టారేమోనని పోలీసులు గాలిస్తున్నారట.




Nestlé
నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే
NESCAFE
instant coffee
నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన కాఫీతో

## సీరియల్

సీరియల్ రాగమాలిక చాల బాగుంది. ప్రచురించిన మీకు రచయిత్రి శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలగార్కి నా ధన్యవాదాలు.

దుగ్గిరాల నాగమాణిక్యాంబ, (బెండమూర్లంక)





# ఉత్తరాలు

(5వ పేజీ తరువాయి)

మీ(మా) 10.3.78 వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖచిత్రం ఎప్పటిలాగా ఉంది. (కొత్త జీవితం పెద్ద కథ) చాలా ఆసక్తికరంగా ఉన్నది. సీరియల్ రాగమాలిక చాలా బాగుంది.

కె. వి. ఎస్. ఎస్. సి. ఎచ్. సీతారామారావు (కొత్తపల్లి)

## హైదరాబాద్ నోట్‌బుక్

10—3—78 పత్రికలో హైదరాబాద్ నోట్‌బుక్‌లోని విశేషాలు పాఠకులను ఆలోచింప చేసేవిగా ఉన్నవి. విప్లవకారుడు పల్లె గేయాలు మనస్సుని కట్టుకున్నాయి. ఈవారం మాయాజాలం మతికట్టు శీర్షిక ఎంతో ఆశక్తిదాయకంగా ఉంది.

ఇక పోతే కథలలో బరువు, సానరాయి కథలు మలచిన తీరు సైలిమా హృదయాలను కదలించింది సురేఖాసుకుమార్ కథ వాస్తవానికి దూరంగా ఉంది

బులుసు వారి ధర్మపథం, రామలక్ష్మిగారి ప్రశ్నావళి పత్రికకే హైలైట్.

నడిపల్లి భాగ్యలక్ష్మి (విశాఖపట్నం)

## మాయాజాలం మతికట్టు

మాయాజాలం మతికట్టు అంటే నాకెంతో అభిమానం కాని ఈవారం పత్రికలో అంటే 10—3—78 వార పత్రికలో మీశీర్షికతో మెంటల్ టెలెపథీ చదివాక నాకో సందేహం వచ్చింది. దాన్లో మీరు ఏదైనా మూడంకెల సంఖ్య తలుచుకొని సమస్య ప్రారంభించమన్నారు. అక్కడ నాకో సందేహం వచ్చింది. ఉదాహరణకి (1) నేను ఏ 222— 111 లేక 999 అంటే మూడు ఒకేరకం అంకెలు తలుచుకొన్నాననుకొనండి అప్పుడు ఆఖర్లో వచ్చే ఆన్సరు అన్నీ సున్నలే, (2) లేకపోతే నేను ఏ 161 లేక 191 తలుచుకొన్నాననుకొండి డీన్లో చివరల్లో వుండే అంకెలు ఒకేరకంవి అప్పుడు కూడ జవాబు సున్నలే వస్తాయి.

ఈ సమస్యలెదురైతే చిక్కుల్లో పడతాము కదా

వై. కె. రాఘవన్ (తిరుపతి)

## కథలు

కన్నడ మంజుల ముఖచిత్రంతో ది 10—3—78నాటిఆంధ్రసచిత్రవారపత్రికలో కూటికి గతిలేని నిర్భాగ్యుల నిక్రుష్ట జీవితాన్ని వివరించే మంథా వెంకట రమణారావుగారి బరువు కథ బాగుంది పంతుల జోగారావుగారి సానరాయి కథలో ఉపాధ్యాయునికి, అతని వృత్తికి యిచ్చిన నిర్వచనం బాగుంది కాటూరిగారి కార్టూన్‌లు మరింత బాగున్నాయి సినిమా విశేషాలకు ఇచ్చినంత ప్రాధాన్యత కథల విషయంలో గూడా కనబరిస్తే బాగుంటుంది. సినిమా స్టిల్సుచక్కగా ప్రింటుచేయుటకు మీరు తీసుకుంటున్న శ్రద్ధ ప్రశంశనీయము. పత్రికను చక్కగా ముస్తాబు చెయ్యటంలో ఆంధ్రపత్రికకు అగ్రతాంబూలం ఇవ్వవచ్చు అనుటలో అతిశయోక్తి లేదు.

క్రిష్ణంసెట్టి నాగరత్నం మాణిక్యారావు (పరుచూరు.)

# అవీ...ఇవీ...అన్నీ

ఇటీవల నాగార్జునసాగర్ కెనాల్సు రిక్రియేషన్ క్లబ్ (టేకులపల్లి) ఆధ్వర్యమున శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు అభినందన సభ జరిగింది. శ్రీ పాలడుగు వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ బి. ఎస్. గుప్త ప్రారంభ ఉపన్యాసం చేశారు. శ్రీ రావెళ్ల వెంకటరామారావు తదితరులు రచయితను అభినందిస్తూ ప్రసంగించారు.

క్లబ్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణసింగ్ సన్మానితుని దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం రంగస్థల నటుడు శ్రీ వి. వెంకట్రామారావు ఉద్యోగ విజయాలనుంచి పద్యాలు గానం చేశారు.

(ఒ.వి.)


## 8 వ అఖిలభారత చిత్రకళా పోటీలు

నవరంగ్ చిత్రకళానికేతన్, వెల్లటూరు ఏప్రిల్ 1978 మేలో 8వ అఖిలభారత బాలల చిత్రకళా ప్రదర్శన. 5వ ఔత్సాహిక చిత్రకళాప్రదర్శనలను నిర్వహిస్తారు. 17 సంవత్సరాలలోపు బాలబాలికలు ఏ రాష్ట్రం నుంచైనా ఈ బాలల చిత్రకళా ప్రదర్శనలో పాల్గొనవచ్చు. ఈ సంవత్సరం ప్రత్యేక అంశంగా గాంధి జీవితచరిత్ర చిత్రణ ఏర్పాటుచేశారు. ఔత్సాహిక చిత్రకళాప్రదర్శనలో 18 సం.లు దాటిన వారు పాల్గొనవచ్చు. ఉత్తమ చిత్రాలకు స్వర్ణపతకములు, బహుమతులు, అనేక ప్రత్యేక బహుమతులు ఉంటాయని కార్యదర్శి శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మగారు తెలియచేస్తున్నారు పూర్తి వివరాలకు కార్యదర్శిపేర నవరంగ్ చిత్రకళానికేతన్, వెల్లటూరు, వయా తెనాలి, గుంటూరు జిల్లా అను చిరునామాకు వ్రాయాలి.

## పోలార్‌స్టార్స్ విజయం

విక్రమ బాలానంద సంఘం, (కురబల కోట, చిత్తూరు జిల్లా) వారు ఫిబ్రవరి నెల 10 నుండి 13 వరకు నిర్వహించిన అఖిలభారత బాల్ బ్యాడ్మింటన్ లీగు పోటిలో పోలార్ స్టార్స్, విజయవాడ వారు ప్రథమ స్థానం పొందారు. ఈ టీముకు ప్రథమ బహుమతిగా రు. 500 లు శ్రీ సుంకు బలరామ్ (మదనపల్లి) గారిచే డొనేట్ చేయబడిన రోలింగ్ ట్రాఫీని యిచ్చారు.


**Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3 Editor: S. Radhakrishna**


SALOFEN
SALOFEN